ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

5-1-2024 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 336, పేజీలు : 12 వెల : 6.50


## కోర్టులోనే జడ్జిపై దాడిచేసిన నిందితుడు

9లో

## బెయిలుపై వచ్చిన మోడల్ దారుణ హత్య




CBC 22201/13/0097/2324

మోదీ ప్రభుత్వ గ్యారెంటీ

ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అపూర్వమైన ఉత్తేజం

మరింత సమాచారం కోసం స్కాన్ చేయండి

ముద్ర యోజన ద్వారా 44 కోట్లకుపైగా లబ్ధిదారులకు 26 లక్షల కోట్ల రూపాయల పూచీకత్తురహిత రుణాలు

మన సంకల్పం వికసిత భారత్




### రాష్ట్రంలో బిసి నాయకత్వాన్ని

# తయారు చేసింది టిడిపియే

### వైఎస్సార్సీ ప్రభుత్వంలో లబ్ధిపొందింది జగన్ కంపెనీలే

### 'జయహో బిసి' వర్క్‌షాప్‌లో చంద్రబాబు



గురువారం జయహో బిసి కార్యక్రమంలో మాట్లాడుతున్న చంద్రబాబు

**అమరావతి, జనవరి 4, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ బిసి నాయకత్వాన్ని తయారుచేసిన ఫ్యాక్టరీ అని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు అన్నారు.. టిడిపి యూనివర్సిటీ ఎమ్మెల్యేలు, ఎంపీలుగా దీర్ఘకాలిక నాయకత్వాన్ని టిడిపి తయారు చేసిందన్నారు.. వెనుకబడిన వర్గాలను పైకి తీసుకురావటమే తన లక్ష్యమని చంద్రబాబు తెలిపారు. ఉన్నతస్థాయిలో ఉండే ప్రతి వందమందిలో యాభై మంది బిసిలే ఉండేలా చేసే బాధ్యత నాది .. అని అన్నారు.. గురువారం టిడిపి జాతీయ కార్యాలయంలో నిర్వహించిన 'జయహో బిసి' కార్యక్రమంలో చంద్రబాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా చంద్రబాబు మాట్లాడారు.. పన్నులరూపంలో జగన్ బలహీన వర్గాల రక్తం తాగుతున్నారన్నారు.. జిఎస్టీనీ మించి అప్పులు చేస్తున్నారని అన్నారు. రూ.13 లక్షల కోట్ల అప్పులు చేశారన్నారు.. ఈ అప్పులు జగన్ తీరుస్తారా? అని ప్రశిననంచారు.. ఈ అప్పులన్నీ మనమే కట్టాలని, జనాభాలో50 శాతం బలహీనవర్గాలే ఉన్నాయన్నారు.. కాబట్టి రూ.6.5 లక్షల కోట్లు బీసీలే కట్టాలన్నారు. బిసిలకు న్యాయం చేయకపోవటమే కాకుండా చేసిన అప్పులో 50శాతం బిసిల నెత్తిన పెట్టార న్నారు.. నాకు మంచి గుర్తింపు వచ్చింది≫10



### పూర్వ ప్రాథమిక పాఠశాలలు, అంగన్‌వాడీలు సహా అన్ని విద్యాసంస్థల్లో మెరుగైన చర్యలు తీసుకోవాలి

### ప్రత్యేక యాప్ ద్వారా ఉపాధ్యాయులకు పునశ్చరణ: సిఎం జగన్

# విద్యార్థులకు బడులలో మంచి చదువు, ఆరోగ్యం

**విజయవాడ,జనవరి4,ప్రభాతవార్తప్రతినిధి:** పూర్వప్రాథమిక పాఠశాలలు, అంగన్‌వాడీలతో సహా అన్ని స్థాయిల విద్యాసంస్థల్లో విద్యార్థుల ఆరోగ్యం పట్ల పూర్తి దృష్టి పెట్టాలనిఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశించారు. విద్యార్థులకు ప్రమాణాలతోకూడిన విద్యతో పాటుగా నాణ్యమైన ఆహారాన్ని, ఆరోగ్యాన్ని అందించాలన్నది ప్రభుత్వం లక్ష్యమన్నారు. పేదరికం చదువుకు అడ్డంకి కాకూడదనే లక్ష్యంతోనే విద్యారంగంలో అనేక విప్లవాత్మక సంస్కరణలు తీసుకుని వచ్చామని స్పష్టం చేసారు. ప్రభుత్వం తీసుకుని వస్తున్న ప్రతి సంస్కరణలోను ఉపాధ్యాయుల భాగస్వామ్యం తప్పని సరిగా ఉండాలన్నారు. ఆర్థిక కారణాల వల్లనే ఉన్నత విద్యను అందుకోలేక పోయా ననే మాట ఏ విద్యార్థి నోట రాకూడదన్నారు. విద్యాశాఖపై సిఎం జగన్ అధికారులనుంచి అప్డేట్ సమాచారాన్ని తీసుకుంటున్నారు. విద్యాశాఖ ఉన్నత యాంత్రాంగంతో సిఎం జగన్‌మాట్లాడుతూ ఇంగ్లీషు మాధ్యమం అమలులోకి వచ్చిన నేపథ్యంలో ప్రత్యేక యాప్ ద్వారా ఉపాధ్యాయులకు పునశ్చరణకు అవకాశం కల్పించామన్నారు. ఈ విధానం మంచి ఫలితాలను సాధించడం జరిగిందన్నారు. తద్వారా ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తున్నామన్నారు. బోధనాంశాలకు సంబంధించి ఉపాధ్యాయ విద్యార్థులు శిక్షణలో నూతనంశాలు ఉండాలన్నారు.

ఈ సంస్థలకు అవసరమైన ప్రాథమిక వసతులను అందుబాటులోకి తీసుకుని రావాలన్నారు. టీచర్లకు జరుగుతున్న శిక్షణ తదితరంశాలపై తనకు వచ్చే సమావేశంలో నివేదికలు అందించాలన్నారు. విద్యాసంస్కరణలు, మౌలికంగా చేపడుతున్న మార్పులకు సంబంధించి ఉపాధ్యాయుల సూచనలు, సలహాలు అవసరమన్నారు. వారు ఇచ్చే ప్రతి సలహా, సూచనలు, మార్గదర్శకాలను కీలకంగా తీసుకోవాలన్నారు. విద్యార్థులతో నిత్యం ఇంటారాక్ట్ అయ్యేది ఉపాధ్యాయులన్నారు. వారికి అన్ని అంశాలపై అవగాహన ఉంటుందన్నారు, వారిని సమన్వయ పర్చుకుంటునే నూతన విద్యా విధానం అమలులో ముందుకు వెళ్లాలన్నారు. స్కూళ్లలో సదుపాయాలపై ≫2

## రాజమహేంద్రవరంలో నేటినుంచి అంతర్జాతీయ తెలుగు మహాసభలు

2లో

## బద్వేలులో జంట హత్యల కలకలం

### పట్టపగలు ఇరువురి దారుణ హత్య

3లో


జనం చెంతకే సంక్షేమం.. అర్హతే ప్రామాణికం...



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి
శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి

అర్హులై ఉండి ఏ కారణం చేతనైనా లబ్ధి పొందని వారికి మరో అవకాశం ఇస్తూ..

.. ఇలా ప్రతి యేడూ.. ఏటా రెండు పర్యాయాలు.. జనవరి నుండి జూన్ వరకు అందించిన సంక్షేమ పథకాలకు సంబంధించి ఏ కారణం చేతనైనా మిగిలిపోయిన వారికి జూన్/జూలైలో.. జూలై నుండి డిసెంబర్ వరకు అందించిన పథకాలకు సంబంధించి మిగిలిపోయిన వారికి డిసెంబర్/జనవరిలో లబ్ధి అందిస్తూ..

ఆగష్టు, 2023 నుండి డిసెంబర్, 2023 వరకు అమలైన వివిధ సంక్షేమ పథకాలకు సంబంధించి ఏ కారణం చేతనైనా లబ్ధి అందని 68,990 మంది అర్హులకు రూ. 97.76 కోట్లను నేడు బటన్ నొక్కి వారి ఖాతాల్లో నేరుగా జమ చేయనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల లబ్ధి అందించాలన్న తపనతో.. పథకం లబ్ధి అందించిన తర్వాత పొరపాటున ఏ కారణం చేతనైనా మిస్ అయిన వారికి మరో అవకాశం కూడా ఇస్తున్న జగనన్న ప్రభుత్వం.. ఇలా డిసెంబర్, 2021 (బైయాన్యువల్ పథకం ప్రారంభించిన తేదీ) నుండి ఇప్పటి వరకూ 5 పర్యాయాల్లో అందించిన మొత్తం లబ్ధి రూ. 1,744.76 కోట్లు..

దరఖాస్తు చేసుకోవడం ఎలా ?

- ఆ 6 నెలల కాలానికి సంబంధించి అందించిన సంక్షేమ పథకాలకు అర్హత ఉండి ఆయా పథకాల లబ్ధి మిస్ అయిన వారికి మరో అవకాశం..
- పథకాల లబ్ధి అందించిన నెలలోపు గ్రామ/వార్డు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలి..అవసరమైతే వాలంటీర్ సేవలు వాడుకోవచ్చు లేదా 1902 కి ఫోన్ చేస్తే వారు తగు సూచనలు ఇస్తారు..
- అవసరమైన పత్రాలతో సచివాలయాల్లో అప్లై చేసిన తర్వాత వెరిఫికేషన్ చేసి ఆరు నెలలకోసారి ఆ ఆరు నెలల్లో అమలు చేసిన సంక్షేమ పథకాల లబ్ధి అర్హులకు అందజేత.. ఇలా ఏటా రెండు పర్యాయాలు..!

లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత

- సోషల్ ఆడిట్ కోసం గ్రామ/వార్డు సచివాలయాల్లో లబ్ధిదారుల జాబితాల ప్రదర్శన..
- లంచాలకు, కుల, మత, వర్గ, పార్టీల వివక్షకు తావులేకుండా పారదర్శకంగా పథకాల అమలు..
- నూటికి నూరు శాతం సంతృప్త స్థాయిలో అర్హులందరికీ పథకాల లబ్ధి..

ఆగష్టు 2023 నుండి డిసెంబర్ 2023 వరకు అమలైన సంక్షేమ పథకాలకు సంబంధించి అర్హులై ఉండి ఏ కారణం చేతనైనా పొరపాటున ఆయా పథకాల లబ్ధి అందుకోలేకపోయిన వారికి జగనన్న ప్రభుత్వం నేడు అందిస్తున్న లబ్ధి వివరాలు..

| పథకం పేరు | ఇప్పటికే లబ్ధి పొందిన వారు | పొరపాటున ఏకారణంచేతనైనా మిగిలిపోయిన లబ్ధిదారుల సంఖ్య | అలా మిగిలిపోయిన వారికి నేడు అందిస్తున్న లబ్ధి (రూ. లలో) |
|---|---|---|---|
| ఈబీసీ నేస్తం | 4,39,068 | 4,180 | 6,27,00,000 |
| జగనన్న అమ్మ ఒడి | 42,61,965 | 40,616 | 53,06,68,670 |
| వైఎస్సార్ నేతన్న నేస్తం | 80,686 | 352 | 84,48,000 |
| వైఎస్సార్ కాపు నేస్తం | 3,57,844 | 1,884 | 2,82,60,000 |
| వైఎస్సార్ వాహన మిత్ర | 2,75,931 | 3,030 | 3,03,00,000 |
| జగనన్న చేదోడు | 3,25,020 | 15,016 | 15,01,60,000 |
| వైఎస్సార్ కళ్యాణమస్తు, షాదీ తోఫా | 29,934 | 1,912 | 14,70,95,000 |
| వైఎస్సార్ మత్స్యకార భరోసా | 1,23,519 | 2,000 | 2,00,00,000 |
| మొత్తం : | | 68,990 | 97,76,31,670 |

వీటితోపాటు క్రొత్తగా (ఆగష్టు 2023 - డిసెంబర్ 2023 వరకు) అర్హులైన.. 1,17,161 మందికి పెన్షన్లు, 6,314 మందికి ఆరోగ్యశ్రీ కార్డులు, 1,11,321 మందికి రైస్ కార్డులు, 34,623 మందికి ఇళ్ల పట్టాలను కూడా నేడు అందిస్తున్న జగనన్న ప్రభుత్వం..





జగనన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 55 నెలల్లోనే వివిధ సంక్షేమ పథకాల ద్వారా లంచాలకు, వివక్షకు తావు లేకుండా ఇప్పటికే లబ్ధిదారులకు నేరుగా (DBTరూపంలో) అందించిన ఆర్థిక సాయం రూ. 2,46,551 కోట్లు..

డా॥ ఆదిమూలపు సురేష్, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామాత్యులు

శ్రీ. బూడి ముత్యాల నాయుడు, ఉప ముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖామాత్యులు

గమనిక: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి " అర్హులై ఉండి లబ్ధి పొందని వారికి అందిస్తున్న లబ్ధి" ని 5 జనవరి, 2024 ఉదయం 11 గంటలకు సీఎం క్యాంపు కార్యాలయంలో బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా జమ చేస్తారు. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానెళ్లలో లైవ్ లో వీక్షించవచ్చు.

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



గురువారం హైదరాబాద్‌లో తెలంగాణ మాజీ సిఎం కెసిఆర్‌ను పరామర్శిస్తున్న సిఎం జగన్

# హైదరాబాద్‌లో కెసిఆర్‌ను పరామర్శించిన సిఎం జగన్

## లోటస్‌పాండ్‌లో తల్లి విజయమ్మతోనూ కాసేపు మాటామంతీ

**విజయవాడ,జనవరి4,ప్రభాతవార్త ప్రతినిధి:** బిఆర్ఎస్ వ్యవస్థాపకులు,తెలంగాణా మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావును ఏపి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి గురువారం పరామర్శించారు.గత నెలలో కెసిఆర్ ప్రమాద వశాత్తు బాత్‌రూమ్‌లో జారిపడటంతో ఎడమ తుంటి తీవ్రగాయమైంది.ఆయనకు వైద్యులు శస్త్రచికిత్స చేసారు.ఆస్పత్రి నుంచి డిశ్చార్జి అయిన తరువాత బంజార హిల్స్‌లోని నందినగర్‌లోని తన ఇంటిలో విశ్రాంతి తీసుకుంటున్నారు.ఈ రోజు ఆయనను పరామర్శించేందుకు విజయవాడ విమానాశ్రయం నుంచి సిఎం జగన్ హైదరాబాద్‌కు ప్రత్యేక విమానంలో బయలు దేరారు. ఉదయం 111.30గంటల ప్రాంతంలో ఆయన బేగంపేట విమానాశ్రయం నుంచి కెసిఆర్ నివాస గృహానికి చేరుకున్నారు.అక్కడ మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి,మాజీ మంత్రి ప్రశాంతరెడ్డి స్వాగతం పలికారు. కెటిఆర్ జగన్ ఆలింగనం చేసు కుని, తీవ్ర భావోద్వేగానికి గురైనట్లు సమాచారం. అనంతరం సిఎం జగన్ కేసీఆర్‌ను పరామర్శిం చారు. ఆయన ఆరోగ్యపరిస్థితిని అడిగి తెలుసుకు న్నారు. ఇరువురి నడుమ వ్యక్తిగత అంశాలు మాత్రమే ఎక్కువ చోటు చేసుకున్నట్లు సమాచారం. కెసిఆర్ త్వరగా కొలుకొని క్రియాశీలకం కావాలని సిఎం జగన్ ఆయనతో వ్యాఖ్యానించారు.ఎన్నికల సమయంలో వైఎస్ జగన్ అతితాని అడుగులు వేయాలని, ప్రజల అండ మీకు దండిగాఉంది కాబట్టి మళ్లీ మీరే సిఎం అవుతారని సిఎం జగన్‌తో కెసిఆర్ వ్యాఖ్యా నించినట్లు సమాచారం. సిఎం అనుసరించి ఆయన వ్యక్తిగత వ్యవహారాల ఇన్‌చార్జ్ ఎంఎల్‌సి తలశిల రఘురామ్, ప్రభుత్వవిప్ చెవిరెడ్డి భాస్కర రెడ్డి, పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి ఉన్నారు. సిఎం జగన్ అనూహ్యంగా లోటస్‌పాండ్‌లో తన నివాస గృహా నికి వెళ్లారు. అక్కడ తల్లి విజయమ్మను కలుసుకు న్నారు.తల్లితో ఆయన పలు అంశాలు మాట్లాడారు. కుమారుని యోగక్షేమాలను విజయమ్మ సిఎం జగన్‌ను అడిగి తెలుసుకున్నారు. ఆయనను ముద్దా డిన విజయమ్మ, కుమారునికొలించుకని భావోద్వే గానిగురయ్యారు. అనంతరంవిజయమ్మ తన కుమా రుడు రాజకీయాల్లో ఉన్నత శిఖరాలకు చేరుకో వాలని ప్రత్యేకంగా ప్రార్థన చేసారంటు న్నారు.తల్లి విజయమ్మ చేతుల మీదుగానే ఆయన లోటస్‌పాండ్ లోని ఇంట్లోనే లంచ్‌చేసి, అక్కడ సుమారు 40 నిమిషాలు అక్కడగడిపారు. విజయ వాడ బయలు దేరారు.దాదాపు రెండేళ్లుగా ఆయన లోటస్‌పాస్ ఇంటికి రాలేదు.లోటస్ పాండ్‌నుంచి ఆయన బేగంపేటవిమానాశ్రయానికి చేరుకున్నారు.అక్కడ నుంచి విజయవాడ విమానాశ్రయానికి చేరుకుని, తాడేపల్లిలోని నివాసగృహానికి చేరుకున్నారు.

## రాజమహేంద్రవరంలో నేటినుంచి

# అంతర్జాతీయ తెలుగు మహాసభలు



మహాసభల ప్రాంగణంలో ఏర్పాట్లు పరిశీలిస్తున్న గజల్ శ్రీనివాస్, చైతన్య రాజు తదితరులు

### తెలుగుదనం ఉట్టిపడేలా ఏర్పాట్లు పూర్తి

### సర్వాంగ సుందరంగాతీర్చిదిద్దిన 'గైట్' విద్యార్థులు

### ఏర్పాట్లు పరిశీలించిన గజల్ శ్రీనివాస్, చైతన్యరాజు

### పలువురు ప్రముఖులకు నేడు పూర్ణకుంభ పురస్కారాల ప్రదానం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 4. (ప్రభాతవార్త):** ఆంధ్ర సారస్వత పరిషత్, చైతన్య విద్యా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో రాజమహేంద్రవరంలోని గైట్ ఇంజనీరింగ్ కళాశాలలో నేటి నుంచి 2వ అంతర్జాతీయ తెలుగు మహాసభలు అంగరంగ వైభవంగా నిర్వహించేం దుకు ఏర్పాట్లు పూర్తిచేశారు. రాజరాజ నరేంద్రుల పట్టాభిషేక సహస్రాబ్ది నీరాజనంగా జనవరి 5 నుంచి 7వ తేదీ వరకూ తెలుగు మహా సభలు నిర్వహిస్తున్నట్లు ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్య క్షులు గజల్ శ్రీనివాస్ తెలిపారు. గైట్ ప్రాంగణంలో తెలుగు మహాసభల నిర్వహణ ఏర్పాట్లను మాజీ ఎమ్మెల్సీ చైతన్య విద్యా సంస్థల అధినేత చైతన్యరాజు, గజల్ శ్రీనివాస్ పరిశీ లించారు. దేశంలోనూ, రాష్ట్రంలోనూ వివిధ ప్రాంతాల నుంచి తరలివస్తున్న అతిథులకు తగిన ఏర్పాట్లను నిర్వాహకులు చేశారు. నేటి ఉదయం విశాఖ శారదాపీఠం ఉత్తరాధికారి స్వరూపానం దేంద్ర మహాస్వామి దివ్య ఆశీస్సులతో తెలుగు మహాసభల అంకురార్పణ కార్యక్రమం ప్రారంభ మవుతుంది. గోదావరి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీ రింగ్ టెక్నాలజీ (గైట్) ప్రాంగణమంతా తెలుగు దనం ఉట్టిపడేలా గైట్ కళాశాల విద్యార్థులు సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. దీంతో గైట్ ప్రాంగణంలో తెలుగు వైభవం సంతరించుకుంది. మహాసభల ప్రారంభోత్సవ సభా వేదికకు రాజరాజ నరేంద్ర వేదికగా నామకరణం చేశారు. తొలిరోజు ముఖ్య అతిథిగా కేంద్ర పర్యాటక శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి హాజరవుతున్నారు. సభకు చైతన్యరాజు అధ్యక్షత వహిస్తారు. సభను గజల్ శ్రీనివాస్ నిర్వహిస్తారు. ఉదయం జరిగే ప్రారంభో త్సవ సభకు జిల్లాలోని మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపిలు ఇతర ముఖ్య నాయకులు హాజరవుతారు. సాయంత్రం 5గంటలకు ప్రారంభమయ్యే పూర్ణ కుంభ పురస్కారాల సభకు ముఖ్య అతిథిగా కేంద్ర పర్యావరణ వాతావరణ మంత్రి అశ్విని కుమార్ చౌబే హాజరవుతారు. విశిష్ట అతిథులుగా హైకోర్టు న్యాయమూర్తి బి. కృష్ణమోహన్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పురందేశ్వరి, తానా అధ్యక్షులు నిరం జన్ శృంగవరపు, బిజెపి జాతీయ నాయకులు సునీల్ దేవదర్, సోము వీర్రాజు హాజరవుతారు. కీర్తిశేషులైన తెలుగు వెలుగుల కుటుంబ సభ్యులు, వారి వారసులకు సంబంధించి 30 మందికి పూర్ణకుంభ పురస్కారాల ప్రదానం కార్యక్రమం నిర్వహిస్తారు. ప్రపంచ తెలుగు మహాసభల ప్రారంభోత్సవం సందర్భంగా గజల్ శ్రీనివాస్ మాట్లాడుతూ నేటి ఉదయం వేమన పద్యాలతో పదివేల మంది విద్యార్థులతో దశ సహస్ర గళా ర్చన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. 72 పాఠశాలల విద్యార్థులతో నేటి రోజు సాంస్కృతిక కార్యక్రమాలు తెలుగుదనం ఉట్టిపడేలా నిర్వహిస్తున్నామని చెప్పారు. రేపు ఒక్క రోజే తెలుగు సాహిత్య ప్రముఖులు, తెలుగు భాషాభిమానులైన 16వేల మంది ప్రతినిధులు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని గజల్ శ్రీనివాస్ తెలిపారు. నెల్లూరులోని తడ నుంచి శ్రీకాకుళంలోని ఇచ్ఛాపురం వరకు అన్నమయ్య జిల్లా నుంచి రాయలసీమ జిల్లాలు, తెలంగాణ నుంచి ఖమ్మం కొత్తగూడెం సిరిసిల్ల మహబూబాబాద్, హైదరాబాద్, హనుమకొండ జిల్లాల నుంచి పెద్ద ఎత్తున ఈ మహాసభలకు తెలుగు భాషాభిమానులు, సాహిత్యవేత్తలు, కవులు, వివిధ రంగాల కళాకారులు తరలివచ్చి నారని తెలిపారు. రేపటి కార్యక్రమాన్ని స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి, విశాఖ శారదాపీఠం పీఠాధిపతి మంగళ శాసనాలతో ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందని ఈ కార్యక్రమా నికి చైతన్యరాజు అధ్యక్షత వహిస్తున్నారని, విశిష్ట అతిథులుగా శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు, మంత్రులు బొత్స సత్యనారాయణ, రోజా సెల్వమణి, కొట్టు సత్యనారాయణ, తానేటి వనిత, ఎంపి మార్గాని భరత్, ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, బిజెపినేత వారణాసి రామ్ మాధవ్, పూనూరు గౌతమ్‌రెడ్డి, నన్నయ వీసీ పద్మరాజు ఇంకా ఎందరో ప్రముఖ నాయకులు, అధికారులు శాసనసభ్యులు, శాసనసమండలి సభ్యులు హాజరవుతున్నారని తెలిపారు. సాయంకాలం జరిగే పూర్ణకుంభ పురస్కారాల సభ జరుగుతుందని తెలిపారు. కీర్తిశేషులైన తెలుగు వెలుగుల కుటుంబ సభ్యులు, మైలవరం సంస్థాన ధీశులు, చింతపల్లి సంస్థానాధీశులు, మహా మహోపాధ్యాయ విశ్వనాథ్ గోపాలకృష్ణ, కళాక రఘునాథరావు, జిత్ మోహన్‌మిత్ర, ఎండ్లూరి శివారెడ్డి, రసరాజు, తనికెళ్ల భరణి, కూచిభట్ల ఆనంద ఇలా ఎందరో తెలుగు భాషకి వెలుగులు అందించినటువంటి ఎంతోమంది ఈ పూర్ణ కుంభ పురస్కారాలు అందుకుంటున్నారని తెలిపారు. ప్రజలంతా ఈ తెలుగు మహాసభలకు హాజరై జయప్రదం చేయాలని గజల్ శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సలహా మండలి సభ్యులు టిటిఎస్ సోయిబాబా, సంచాలకులు కేసు రాజు రాంప్రసాద్, రిసెప్షన్ కమిటీ సభ్యులు పురుషోత్తం , గైట్ కాలేజీ రిజిస్ట్రేషన్

# త్యాగాలు చేసిన నాయకులను వదులుకోను: సిఎం జగన్

**విజయవాడ,జనవరి4,ప్రభాతవార్త ప్రతినిధి:** రాజకీయం తాను,తన కుటుంబం అటుపోట్లను ఎదుర్కొన్న తనతోనే ఉన్న ఓ ఒక్క నేతను తాను వదులుకునేది లేదని సిఎం వైఎస్‌జగన్ స్పష్టం చేసారు.కేవలం జగన్ సిఎం కావాలని, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయాలు నేరవేరాలని మీరు ఎన్నో త్యాగాలు చేసారు,అవి నేను మరవలేనని సిఎం జగన్ వ్యాఖ్యానించారు. నేను పార్టీలో విజయానికై అభ్యర్దుల విజయాన్ని కాంక్షించి మార్పులు చేస్తున్నా గుర్తించండన్నారు. విజయవాడ పశ్చిమ,సెంట్రల్ ఎంఎల్ఏలు మల్లాది విష్ణు,మల్లాది విష్ణు, తూర్పు నియోజక వర్గ ఇన్‌చార్జ్ దేవినేని అవినాష్ ఆయనను కలుసుకున్నారు.

సిఎం జగన్ పార్టీ ప్రయోజనాల కోసం తీసుకునే నిర్ణయాన్ని తాము గౌరవిస్తామ న్నారు. జగన్ నాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటు న్నారన్నారు. ఆయన మాటలు,నిర్ణయాలు శిరో ధార్యం అని స్పష్టీకించారు.సిఎం జగన్ వారితో మాట్లాడుతూ విష్ణు అన్న నాన్నగారి దగ్గర నుంచి తనకు తన కుటుంబానికి సన్నిహితుడన్నారు. ఆయన సెంట్రల్ సీటు ఆపానంటే,ఆయన సమ ర్థుడు కాదని అర్థం కాదన్నారు.అన్నకు మంచి బాధ్యత అప్పగిస్తున్నాని వ్యాఖ్యానించినట్లు సమాచారం. ఈ పర్యాయం మైనార్టీలకు ప్రాతి నిధ్యం ఇవ్వాలనే ఆకాంక్షతోనే పశ్చిమ నియోజక వర్గాన్ని మైనార్టీకి కేటాయిం చినట్లు వివరించారు.

సెంట్రల్ వెల్లంపల్లికి ఇచ్చానన్నారు.పార్టీని ఈ పర్యాయం తూర్పులో ఘన విజయం సాధించే దిశలో వ్యూహాత్మక వ్యవహరించాలని అవినాష్‌ను ఆదేశించారు.

పార్టీ తీసుకునే నిర్ణయాల వల్ల ఎవ్వరికి అన్యాయం జరుగదు.మన మంచి పోజిషన్‌లో ఉన్నారు, ప్రజలను మనలను విశ్వసిస్తున్నారు. మనం ప్రజల ను నమ్ముతున్నారు.మనం మనం కోసమే పని చేస్తామన్నారు. జగనన్న నేతగా నిలబడ టానికి సహకరించిన ఎవ్వరిని మరిచిపోలేదన్నారు.



గురువారం న్యూఢిల్లీలో శ్రీమతి సోనియాగాంధీని కలుసుకున్న వైఎస్ షర్మిల

# మంచి చదువు, ఆరోగ్యం

≫ ఏమైనా సమస్యలు, ఇబ్బందులు ఉంటే వెంటనే కాల్ చేసే విధంగా ఒక నెంబరు పెట్టాలన్నారు. ప్రతి స్కూళ్ళో అందరికి కనిపించే విధంగా ఈ నెంబరును ప్రదర్శించాలని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశించారు. ప్రతి పాఠశాలల్లోను అందరికి కన్పించే విధంగా నెంబరును పెట్టాలన్నారు.ఈ కాల్‌సెంటరును అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు.తద్వారా వచ్చిన ఫీడ్ బ్యాక్‌ను పరిగణనలోకి తీసుకోవాలన్నారు.అందుకు అనుగుణంగ తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఇంగ్లీషు బోధనపై ప్రత్యేక శ్రద్ధ తీసుకునే విధంగా ఉపాధ్యాయులకు మార్గదర్శనం చేయాలన్నారు.ఇంగ్లీషు ఉచ్ఛారణ,భాష, వ్యాకరణాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు.దీని కోసం పాఠ్య ప్రణాళికపై దృష్టి పెట్టాలన్నారు.పిల్లలకు ఇది వరకే డిక్షనరీలు ఇచ్చామని, వాటిని వినియోగించుకోవాలన్నారు. ఉపాధ్యాయులు ప్రతి రోజు విద్యార్థులతో మూడు ఇంగ్లీషు పదాలపై అర్ధవంతంగా అవగాహన కల్పించాలన్నారు.ఈ పదాల ఉచ్ఛరణతో పాటుగా విద్యార్ధులకు ఏయే సందర్భంలో వీటిని ఉపయోగించాలో, ఉపయోగించకూడదో తెలపాలన్నారు. నూతన విద్యావిధానానికి అనుగుణంగా స్కూళ్ల మ్యాపింగ్ చేయాలన్నారు.మన రాష్ట్రంలో 1092 పాఠశాలలకు సీబీఎస్ఈ అఫిలియేషన్ ఇవ్వడం ఒక చరిత్రాత్మకంశంగా సిఎం జగన్మోహనరెడ్డి పేర్కోన్నారు. టీచర్లుకు శిక్షణ ఇస్తున్న డైట్ సంస్థల సమర్థత పెంచాలన్నారు..గోరుముద్ద(మధ్యాహ్న భోజనం) పథకంపై జిల్లా కలెక్టర్లు, విద్యాశాఖాధికారులు నిత్యపర్యవేక్షణ కలిగి ఉండాలన్నారు.అవసరమైతే వారు ఆయా పాఠశాలలకు ఆకస్మికంగా వెళ్లి విద్యార్ధుల మధ్య కూర్చుని భోజనం చేయాలన్నారు,.విద్యార్ధులకు మంచి సదుపాయాలు.నాణ్యమైన విద్య అందించాలన్నదే ప్రభుత్వం ఉద్దేశమన్నారు.పాఠశాలల్లో నాణ్యమైన విద్యాబోధన,మంచి మధ్యాహ్న భోజనం,మౌలిక వసతుల కల్పనతో పాటు ప్రతి అంశంపై ఉపాధ్యాయుల,ప్రధానోపాధ్యాయుల,విద్యాకమిటీల పర్యవేక్షణ ఉండాలన్నారు.మనింట్లో మరుగుదొడ్డు ఎలా మంచిగా ఉండాలనుకుంటామో పాఠశాలల్లో టాయిలెట్స్ సరిగ్గా ఉండాలన్నారు.ఆ దిశలో పర్యవేక్షణ చేస్తూ విద్యార్దులకు అవగాహన కల్పించాలన్నారు,స్వచ్ఛ,పరిశుభ్రతపై విద్యార్దికి అవగాహన అవసరమన్నారు. గోరుముద్ద( మధ్యాహ్న భోజనం) కార్యక్రమంపై ఉపాధ్యాయులు,కమిటీలు పూర్తి శ్రద్ధ పెట్టాలన్నారు.విద్యార్దులకు నాణ్యమైన భోజనం లభిస్తోంది లేనిది గమనించాలన్నారు.ఈ విషయంలో మంచి ఫీడ్ బ్యాక్ ఉండాలన్నారు.విద్యార్దులు,వారి తల్లులు భోజనం నాణ్యతపై ఇచ్చే సూచనలను,ఫిర్యాదులను కచ్చితంగా పరిగణనలోకి తీసుకోవాలన్నారు.లెర్న్ టు లెర్న్ కాన్సెప్ట్‌ను పాఠ్యప్రణాళికలో చేరాలనా న్నారు.ఇంటర్నెట్,ఎలక్ట్రానిక్ పరికరాల ద్వారా విద్యార్దులు నేర్చుకోవాలన్నారు,వారు మరల ఇతరులకు నేర్పించాలన్నారు.

# దేశంలో కరోనా తాజా కేసులు -760

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, జనవరి4:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొన సాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 760 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా ఇద్దరు మరణించారు. దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,15, 843కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,78,047మంది కోలుకోగా 4,423 మంది ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 05-01-2024, శుక్రవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మార్గశిర మాసం, దక్షిణాయనం
హేమంత ఋతువు, బహుళపక్షం
నవమి రా.11.47, చిత్త రా.7.49
వ.రా.1.47-3.29,దు.ఉ.8.59-9.43
(2) మ.12.42-1.26, ఉత్తరాషాఢ కార్తె
శుభసమయం లేదు
రాహుకాలం-ఉ.10.30-12.00 వరకు

## వార్తాఫలం

**మేషం:** ఏ పని తలపెట్టినా ఆటంకాలు ఎదురై చికాకు కలిగిస్తాయి. రుణవత్తిడులు తీరుతాయి.

**వృషభం:** దీర్ఘకాలిక సమస్యల నుండి బయటపడతారు. సోదరుల నుండి ధనలాభం పొందుతారు.

**మిథునం:** కాంట్రాక్టులు శ్రమానంతరం దక్కుతాయి. ఆరోగ్య సమస్యలు చికాకుపరుస్తాయి

**కర్కాటకం:** మిత్రులతో అకారణంగా విభేదాలు ఏర్పడవచ్చు. రుణబాధలు పెరుగుతాయి. దైవదర్శనం.

**సింహం:** వైద్య, పారిశ్రామిక రంగాలలోని వారికి పరీక్షా కాలంగా వుంటుంది.

**కన్య :** చిన్ననాటి మిత్రులను కలిసి కష్టసుఖాలను పంచుకుంటారు. సోదరుల నుండి ఆస్తిలాభం పొందుతారు.

**తుల:** సన్నిహితుల నుండి వచ్చిన సమాచారం వల్ల ఆనందం కలుగుతుంది. వస్తులాభం.

**వృశ్చికం:** కొత్త కార్యక్రమాలను చేపట్టి సకాలంలో పూర్తిచేస్తారు. అనుకోని అతిథులను కలుస్తారు.

**ధనుస్సు:** వాహనాలు, స్థలాల కొనుగోలు ప్రయత్నాలు నిదానంగా సాగుతాయి. ధనలాభం

**మకరం:** రుణ బాధలు కొంతవరకు తీరుతాయి. సోదరులను కలిసి కష్టసుఖాలను పంచుకుంటారు.

**కుంభం:** మిత్రులతో ఏర్పడిన విభేదాలు పరిష్కరించుకుంటారు. మీ మాటకు విలువ పెరుగుతుంది.

**మీనం:** అంతర్గత శత్రువులు అధికమవుతారు. దీర్ఘకాలిక సమస్యలు తీరి ఊరట చెందుంతారు

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:04/01/24

DAY - SINGAM SERIES Dr No:220
1st Prize Rs.100000/- 576761
2nd Prize Rs.7000/- 14547
3rd Prize Rs.3500/-
02150 06754 16295 19120 31982
36077 55182 76878 82734 88453
4th Prize Rs.200/-
1596 1789 1973 3686 4488 6035 7143
8008 8098 9958
5th Prize Rs.100/-
1204 1686 2183 2464 3274 4238 5774
5789 6217 7083
6th Prize Rs.50/-
0067 1474 3329 4546 5768 7086 8907
0389 1535 3378 4697 5897 7148 9110
0500 1608 3546 4706 5965 7432 9143
0511 1859 3652 4729 6005 7497 9326
0644 1866 3660 4735 6209 7620 9376
0820 1891 3721 4742 6325 7852 9425
0823 1936 3778 4804 6397 7935 9475
0891 2051 3974 4958 6407 8180 9482
1008 2074 3989 4968 6420 8304 9610
1150 2255 4105 5010 6475 8326 9980
1180 2298 4227 5057 6513 8342
1277 2593 4248 5088 6608 8504
1318 2607 4354 5323 6789 8601
1356 2705 4513 5474 6869 8618
1456 3110 4515 5746 6977 8842

DAY - KUIL SERIES Dr No:220
1st Prize Rs.100000/- 259868
2nd Prize Rs.7000/- 34705
3rd Prize Rs.3500/-
01862 03496 03773 35671 39571
40389 62403 67342 78195 95267
4th Prize Rs.200/-
1279 1281 2423 3508 5344 5534 6367
6601 6731 9769
5th Prize Rs.100/-
1567 2286 2932 3126 3854 4049 4606
4777 7550 9130
6th Prize Rs.50/-
0079 2053 3471 4846 6863 8052 9234
0134 2109 3540 4848 6994 8097 9244
0262 2140 3587 5287 7097 8101 9403
0532 2147 3597 5341 7107 8174 9505
0536 2265 3717 5588 7112 8203 9613
0918 2407 3752 5598 7151 8332 9652
1311 2464 4009 5869 7181 8429 9680
1343 2498 4120 6008 7317 8748 9759
1514 3030 4172 6122 7515 8791 9770
1534 3115 4223 6211 7777 8814 9789
1686 3154 4370 6224 7867 8825
1708 3232 4488 6284 7876 8868
1879 3290 4533 6464 7917 8887
1980 3328 4628 6716 7960 8916
2050 3394 4837 6808 7981 9103

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:04/01/24

DAY - THANGAM SERIES Dr No:220
1st Prize Rs.100000/- 949135
2nd Prize Rs.7000/- 49770
3rd Prize Rs.3500/-
04009 25070 32016 36018 48461
55078 57703 92574 99515 99597
4th Prize Rs.200/-
0559 2938 3876 3878 5063 5211 6317
7766 8025 9891
5th Prize Rs.100/-
0250 0262 1618 1781 2230 4355 5832
6061 8349 8725
6th Prize Rs.50/-
0016 1284 3400 4604 5621 6842 8582
0046 1492 3448 4623 5648 6885 8688
0165 1566 3465 4693 5708 6893 8698
0184 1697 3710 4810 5845 6922 9011
0199 1707 3824 4934 5991 6953 9530
0247 1709 3932 4968 6026 7150 9551
0273 1865 3942 5025 6068 7177 9560
0390 2122 4001 5053 6231 7229 9618
0701 2254 4085 5056 6389 7448 9893
0731 2407 4091 5249 6457 7636 9936
0747 2590 4144 5284 6503 7812
0765 2615 4255 5309 6557 7831
0781 2741 4330 5319 6572 7951
0930 3153 4440 5375 6745 8174
1035 3267 4484 5613 6834 8206

DAY - VAIRAM SERIES Dr No:79
1st Prize Rs.50000/- 417503
2nd Prize Rs.7000/- 74324
3rd Prize Rs.3500/-
09881 12792 36585 47628 52771
54593 76060 90949 94811 99152
4th Prize Rs.200/-
0407 1100 1437 3031 4209 4513 6277
7844 8114 9414
5th Prize Rs.100/-
0286 1922 2058 2175 3145 4884 5095
5490 8142 9307
6th Prize Rs.50/-
0049 1727 3097 4648 5602 6678 8974
0065 1858 3114 4778 5623 6721 8990
0128 1881 3320 4826 5915 6724 9043
0209 1885 3501 4918 5947 6824 9088
0338 1961 3645 4931 5984 7031 9139
0497 1977 3731 5031 6017 7046 9601
0559 2204 3732 5049 6045 7456 9645
0578 2213 3736 5097 6059 7498 9823
0645 2361 3835 5241 6190 7504 9852
0953 2446 3908 5261 6217 7567 9917
1167 2464 3980 5309 6415 7671
1188 2470 4013 5419 6456 8085
1652 2745 4181 5468 6560 8324
1661 2870 4254 5527 6588 8397
1668 2956 4360 5572 6621 8901

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:04/01/24

DAY - KUMARAN SERIES Dr No:220
1st Prize Rs.50000/- 645501
2nd Prize Rs.7000/- 32846
3rd Prize Rs.3500/-
14181 21321 24193 25254 52130
57479 70967 77518 88515 93447
4th Prize Rs.200/-
1779 2364 2841 3179 4012 4366 5999
7234 8511 8763
5th Prize Rs.100/-
0606 0792 2414 3523 4242 5936 7309
7340 9583 9634
6th Prize Rs.50/-
0060 1473 2954 4320 5934 7239 9178
0092 1535 3043 4359 5963 7246 9204
0093 1632 3077 4867 6022 7502 9370
0118 1703 3204 4882 6163 7521 9403
0174 1723 3261 5039 6204 7709 9596
0175 1904 3412 5115 6313 7725 9623
0225 1906 3471 5250 6355 8096 9645
0289 2099 3604 5279 6452 8136 9698
0394 2258 3974 5290 6526 8218 9720
0404 2491 4111 5445 6560 8436 9938
0620 2548 4116 5476 6621 8607
0689 2666 4156 5528 6639 8769
0952 2674 4175 5625 6744 8975
0978 2694 4251 5697 7083 9014
0996 2792 4259 5804 7205 9056

DAY - VISHNU SERIES Dr No:220
1st Prize Rs.50000/- 172737
2nd Prize Rs.7000/- 43983
3rd Prize Rs.3500/-
32802 39758 45750 56252 57110
68529 76901 78615 97674 98199
4th Prize Rs.200/-
0493 1549 2531 2705 2835 5884 6159
6504 7032 7097
5th Prize Rs.100/-
0559 2571 2591 2597 3218 4283 6393
6773 8033 9664
6th Prize Rs.50/-
0147 1446 2854 4065 5402 6673 8594
0155 1465 2888 4103 5498 7163 8640
0247 1471 3129 4291 5512 7308 8951
0305 1550 3325 4314 5572 7646 9254
0509 1641 3351 4469 5771 7689 9365
0613 1706 3574 4474 5783 7790 9399
0632 1796 3584 4606 5789 7800 9435
0671 1922 3616 4643 5791 7804 9486
0933 1993 3693 4733 5883 8074 9684
1090 2012 3855 4781 6048 8254 9879
1156 2051 3857 4854 6088 8273
1195 2295 3872 5050 6207 8306
1293 2547 3911 5240 6477 8319
1297 2610 3970 5268 6616 8424
1347 2820 4046 5303 6631 8439

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:04/01/24

DAY - ROSA SERIES Dr No:220
1st Prize Rs.100000/- 398383
2nd Prize Rs.7000/- 86781
3rd Prize Rs.3500/-
11637 25863 33093 46979 47374
61600 65154 73728 87684 98408
4th Prize Rs.200/-
0255 1966 3584 4147 4533 4710 5548
5806 7792 7948
5th Prize Rs.100/-
1700 3508 4366 4432 5814 5842 6092
6398 7477 9828
6th Prize Rs.50/-
0153 1837 3265 4631 6570 7577 9374
0197 2018 3391 4663 6702 7698 9395
0262 2035 3456 4801 6756 7882 9416
0413 2142 3548 5073 6805 8040 9457
0693 2263 3702 5105 6877 8077 9550
0808 2505 3822 5129 6913 8326 9592
0871 2541 3971 5300 6962 8385 9767
0990 2552 4182 5374 6999 8473 9813
1062 2613 4198 5542 7019 8619 9966
1241 2616 4270 5683 7039 8835 9993
1294 2717 4355 6097 7267 8927
1416 2910 4364 6123 7278 9205
1439 2927 4404 6442 7322 9289
1520 2951 4527 6503 7326 9290
1649 3085 4578 6538 7348 9317

DAY - DEAR SERIES Dr No:220
1st Prize Rs.100000/- 189952
2nd Prize Rs.7000/- 57412
3rd Prize Rs.3500/-
29323 29885 30741 32338 35061
39479 70679 78237 82105 96802
4th Prize Rs.200/-
0585 1425 2342 4032 4685 5201 5672
7594 8321 9735
5th Prize Rs.100/-
0621 2169 4242 4276 5015 5459 5510
5955 8426 9926
6th Prize Rs.50/-
0106 1552 3278 4835 5666 7093 8978
0229 1690 3327 4848 5682 7861 9108
0234 1841 3363 4959 5721 7926 9197
0276 2036 3498 5038 5815 7944 9251
0397 2091 3665 5043 5870 7994 9306
0601 2172 3722 5068 6073 8238 9451
0772 2297 3847 5134 6081 8267 9468
0831 2392 3860 5306 6393 8329 9472
0853 2598 3871 5317 6489 8401 9568
0974 2685 3875 5350 6646 8536 9971
1048 2757 4039 5381 6716 8763
1068 3114 4097 5396 6717 8795
1132 3133 4613 5397 6744 8841
1195 3147 4790 5403 6890 8870
1507 3216 4828 5411 7091 8943

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:04/01/24

DAY - NALLANERAM SERIES Dr No:220
1st Prize Rs.50000/- 745205
2nd Prize Rs.7000/- 63890
3rd Prize Rs.3500/-
04957 07118 17408 24666 34275
51581 55774 64543 65138 82680
4th Prize Rs.200/-
0489 0826 1913 3160 3287 3505 4432
5894 7337 9094
5th Prize Rs.100/-
1184 1912 2365 3019 4278 5231 5776
7192 7844 9975
6th Prize Rs.50/-
0121 1945 3474 5583 6814 8184 9404
0141 2013 3495 5647 6854 8215 9435
0254 2091 3588 5682 6895 8268 9499
0327 2107 3608 6034 6990 8333 9578
0334 2247 3695 6176 7244 8341 9608
0703 2265 3926 6208 7271 8350 9613
0858 2382 3948 6263 7445 8634 9614
0874 2432 4031 6326 7500 8700 9659
1017 2530 4681 6333 7506 8750 9832
1058 2579 4802 6523 7525 8803 9920
1161 2652 4922 6545 7591 8864
1323 2988 4971 6629 7735 9008
1324 3000 5160 6650 7931 9250
1439 3146 5184 6761 8053 9340
1534 3157 5434 6786 8059 9379

DAY - MANI SERIES Dr No:79
1st Prize Rs.50000/- 863272
2nd Prize Rs.7000/- 69230
3rd Prize Rs.3500/-
00738 30019 34252 38788 41818
46092 58209 59702 71201 82015
4th Prize Rs.200/-
0061 1522 2280 2524 4097 5015 5533
7135 8428 9213
5th Prize Rs.100/-
0908 1704 3347 3417 5624 6591 7865
7958 8082 8925
6th Prize Rs.50/-
0011 1480 2624 3939 5467 7503 8619
0124 1631 2681 4161 5643 7611 8875
0218 1707 2762 4171 5734 7617 8930
0255 1718 2858 4250 5744 7697 9125
0449 1804 2949 4348 5854 7699 9221
0525 1845 3032 4455 6030 7918 9273
0570 1947 3213 4500 6173 8061 9292
0755 2254 3265 4507 6635 8123 9751
0847 2283 3411 4570 6860 8172 9933
1052 2328 3482 4595 6868 8174 9987
1128 2392 3595 4607 6951 8275
1227 2453 3694 5137 6984 8303
1281 2489 3708 5312 7129 8375
1371 2553 3833 5321 7138 8390
1392 2607 3937 5422 7373 8519

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:04/01/24

SWARNALAXMI SERIES Dr No:220
1st Prize Rs.50000/- 564316
2nd Prize Rs.7000/- 86202
3rd Prize Rs.3500/-
18547 29252 31385 42623 53756
64935 75461 75749 86796 97481
4th Prize Rs.200/-
2149 2639 2870 3453 5559 6076 6317
6516 7078 9517
5th Prize Rs.100/-
2115 2792 2803 3447 3586 4642 4750
7512 8160 8452
6th Prize Rs.50/-
0141 1535 2721 3700 4921 6765 8694
0144 1591 2760 3776 4924 6866 8770
0172 1636 3034 3790 4965 7073 8788
0393 1689 3064 3925 5064 7200 9236
0558 1773 3186 4018 5153 7398 9379
0571 1856 3235 4037 5487 7483 9420
0647 1861 3282 4125 5752 7621 9558
0667 2058 3412 4281 5780 7761 9723
0759 2172 3417 4294 5999 7768 9732
0888 2266 3443 4327 6199 7977 9944
0960 2293 3450 4369 6229 8077
1100 2299 3457 4598 6542 8359
1168 2547 3470 4635 6579 8428
1191 2638 3491 4755 6650 8577
1208 2711 3517 4775 6693 8652

DAY - LION SERIES Dr No:79
1st Prize Rs.50000/- 728305
2nd Prize Rs.7000/- 85168
3rd Prize Rs.3500/-
17795 28703 39593 41824 52906
63362 74567 85720 96308 96857
4th Prize Rs.200/-
1095 1470 5681 6021 6994 7188 7230
7411 8948 9376
5th Prize Rs.100/-
0091 0142 0717 1214 1538 5653 6014
6090 6258 8233
6th Prize Rs.50/-
0010 2025 3973 5598 7049 8022 9102
0251 2277 3998 5727 7069 8054 9179
0472 2309 4352 5821 7088 8138 9194
0543 2653 4408 5948 7202 8139 9410
0818 3026 4705 5968 7271 8284 9565
0883 3121 4808 6046 7315 8499 9692
1009 3131 4868 6103 7467 8557 9701
1129 3216 4932 6152 7527 8562 9783
1205 3246 4947 6447 7551 8578 9791
1261 3566 5080 6457 7561 8671 9809
1370 3623 5224 6614 7621 8777
1412 3704 5235 6656 7776 8866
1491 3784 5495 6681 7956 8932
1562 3812 5588 6801 7964 9058
1581 3939 5596 7048 7983 9096

# హార్బర్ నిర్మాణ వేగాన్ని పెంచాలి

## - మత్స్యకారుల సమస్యలపై పూర్తిస్థాయి అధ్యయనం
## - కేంద్ర మత్స్యశాఖ మంత్రి పురుషోత్తమ్ రూపాల
## - రాష్ట్ర మత్స్యశాఖ మంత్రి అప్పలరాజు



ప్రధానమంత్రి మత్స్యయోజన పథకంలో మంజూరైన వాహనాన్ని లబ్ధిదారునికి అందచేస్తున్న దృశ్యం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 4, (ప్రభాతవార్త):** కాకినాడ జిల్లా ఉప్పాడ, అమీనాబాద్ తీర ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న మేజర్ హార్బర్ నిర్మాణ పనులను వేగవంతం చేయవల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని కేంద్ర మత్స్య, పశుసంవర్ధక శాఖ మంత్రి పర్షోత్తమ్ రూపాల అన్నారు. పిఠాపురం నియోజకవర్గం కొత్తపల్లి మండలంలోని అమీనాబాదు తీర ప్రాంతంలో గురువారం మత్స్య, పశు సంవర్ధక, పాడి పరిశ్రమ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సాగర పరిక్రమ ఫేజ్ 10 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నిర్మాణంలో ఉన్న హార్బర్‌ను పరిశీలించారు. మత్స్యకారులకు కిసాన్ క్రెడిట్ కార్డులను పంపిణీ చేశారు. ప్రధానమంత్రి మత్స్య యోజన పథకంలో మంజూరైన వాహనాన్ని లబ్ధిదారునికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధికి కట్టుబడి ఉంది. మత్స్యకారుల స్థితిగతులను అధ్యయనం చేయడానికి సాగర పరిక్రమ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందన్నారు. స్థానిక మత్స్యకార ప్రజా ప్రతినిధులు, అధికారులు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను భారత ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తానన్నారు. తీర ప్రాంతం మత్స్యకార గృహాల రక్షణకు తక్షణ చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. సాధ్యమైనంత తొందరగా బీచ్ రోడ్డు పటిష్టత, మత్స్యకార గృహాల రక్షణ చర్యలు తీసుకోకపోతే ఇంకా నష్టపోయే అవకాశం ఉందన్నారు. హార్బర్ నిర్మాణ పనులు మరింత వేగంగా జరిగేలా భారత ప్రభుత్వానికి నివేదిస్తానని తెలియజేశారు. మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత స్థానిక సంస్థలలోనే కాకుండా పార్లమెంట్లో కూడా 50శాతం మహిళా రిజర్వేషన్ అమలు చేశారన్నారు. హార్బర్, కిసాన్ క్రెడిట్, మత్స్యకారుల సమస్యలను భారత ప్రభుత్వానికి వివరించి చర్యలు చేపట్టే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్ర మత్స్యశాఖ మంత్రి సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ మత్స్యకారుల సమస్యలు, అభిప్రాయాలు, వారి జీవన విధానం, జీవన ప్రమాణాలు మెరుగుపరచటానికి, మార్పులు చేయుటకు అధ్యయనం చేసి వాటిని పరిష్కరించే విధంగా కృషిచేయాలని కేంద్రమంత్రిని కోరారు. సంబంధిత మంత్రిత్వశాఖ ఎన్విరాన్మెంట్ అండ్ సైన్స్ శాఖతో డీపీఆర్ తయారు చేయించి 7 కిలోమీటర్ల జియో ట్యూబ్ నిర్మాణానికి సుమారు రూ.152 కోట్లు మంజూరు అయ్యేలాగా కృషి చేయాలని కోరారు. ఎంపీ వంగా గీత విశ్వనాథ్ మాట్లాడుతూ ఉప్పాడ- కాకినాడ బీచ్ రోడ్డు, ఉప్పాడ, కోనపాపేట మత్స్యకార గృహాల రక్షణకు చర్యలు తీసుకోకపోతే కనుమరుగయ్యే ప్రమాదం ఉందని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో అమీనాబాద్ సర్పంచ్ నక్క మణికంఠ బాబు, కేంద్ర మత్స్యశాఖ సహాయ మంత్రి ఎల్ మురుగన్, కేంద్ర మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ నీతు కుమారి, రాష్ట్ర మత్స్య శాఖ జాయింట్ డైరెక్టర్ వివి రావు ఉన్నారు.



# రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం చేపడుతుంది

## - షర్మిల పార్టీలోకి రావడం శుభపరిణామం

**తిరుపతి,జనవరి 4ప్రభాతవార్తప్రతినిధి:** కర్నాటక రాష్ట్రం తరువాత తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీ అధికారంచేపట్టినట్లే 2024 ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపడుతుందని పిసిసి ప్రధాన కార్యదర్శి గౌడపేర చిట్టిబాబు జోస్యం చెప్పారు. రాష్ట్రంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన తండ్రి ఆశయాలకు విరుద్ధంగా ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్నారని విమర్శించారు.

తండ్రికి తగ్గ తనయుడిగా గాకుండా స్వలాభం కోసం రాష్ట్రాన్ని అధోగతి పాల్జేశారని దుయ్యబట్టారు. వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీలోకి రావడం శుభపరిణామమని పేర్కొంటూ గురువారం ఉదయం తిరుపతి అలిపిరి పాదాలమండపం వద్ద రాష్ట్ర పిసిసి ప్రధాన కార్యదర్శి గౌడపేర చిట్టిబాబు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం తిరుపతి జిల్లా ఛైర్మన్ శివశంకర్,కాంగ్రెస్ నాయకులు వై.సుబ్రమణ్యం, సోమశేఖర్,సత్యమూర్తి, ధనంజయ్ కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ఏపిలో షర్మిల కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేదిశగా అడుగులేస్తారని, ఆమె రాక దోహదం చేస్తుందని అన్నారు. ఎస్సీ,ఎస్టీ,మైనార్టీలకు, బడుగుబలహీనవర్గాలకు కాంగ్రెస్ పార్టీ ఒక్కటే న్యాయం చేస్తుందని చిట్టిబాబు అన్నారు.

# బద్వేలులో జంట హత్యల కలకలం

## పట్టపగలు ఇరువురి దారుణహత్య

**బద్వేలు, జనవరి4 (ప్రభాతవార్త ):** కడప జిల్లా బద్వేలులో జంట హత్యలు కలకలం రేపాయి. పట్టపగలు నడిరోడ్డు మీద ఇరువురి దారుణహత్య పట్టణ ప్రజలను కలిచివేసింది. చిన్నపాటి గొడవ చిలికిచిలికి గాలివానలా మారి హత్యకు దారితీసే పరిస్తితి ఏర్పడింది. బద్వేలు పట్టణంలోని సుమిత్రానగర్‌కు చెందిన లకిడి విజయభాస్కర్ , వారి కుమారులు ప్రమోద్, తనుష్‌లు గాంధీనగర్‌కు చెందిన ప్రశాంత్ , సాయికుమార్ ల మధ్య డిసెంబర్ 31వ తేదిన చిన్న పాటి గొడవ చోటు చేసుకుంది. తర్వాత గొడవ ఘర్షణకు దారితీసింది. గురువారం మార్కెట్‌యార్డు వద్ద లకిడి విజయభాస్కర్ కుమారుడైన ప్రమోద్, తనుష్‌లను ప్రశాంత , సాయికుమార్‌లు కొట్టనట్లు సమాచారం. దీంతో మనస్తాపానికి గురైన ఇరువురు తండ్రి లకిడి విజయభాస్కర్‌కు సమాచాంర తెలపడంతో మధ్యాహ్న సమయంలో ప్రశాంత్, సాయికుమార్లఉ ఎరుకల వీధి ఎదురుగా ఉన్న టీ బంక్ వద్ద ఉండగా లకిడి విజయభాస్కర్ వారి కుమారులతో ఆటోలో అక్కడికి చేరుకుని గొడవ పడ్డారు. ముందుగానే పథకం ప్రకారం గొడవ జరుగుతుందని భావించిన ప్రశాంత్, సాయికుమార్ అనే అన్నదమ్ములు పిడిబాకును దగ్గర ఉంచుకుని మత్తులో ఉన్నట్లు సమాచారం. లకిడి విజయభాస్కర్ వారి కుమారులు ప్రశాంత్, సాయికుమార్ లమధ్య కొద్దిసేపు ఘర్షణ వాతావరణం నెలకొంది. ఈ ఘర్షణలో మొదటగా ప్రశాంత్‌పై లకిడి విజయ్ దాడిచే చేయగా వారు దగ్గరున్న కత్తిని తీసి పొడిచే ప్రయత్నం చేస్తుండగా పక్కనే ఉన్న బండరాయితో ప్రశాంత్‌ను గట్టిగా కొట్టాడ. కుప్పకూలిన ప్రశాంత్‌పై లకిడి విజయభాస్కర్, కుమార్‌లు దాడి చేసినట్లు సమాచారం. ఇంతలోనే పక్కనే ఉన్న సాయికుమార్ వారి ముగ్గురిని కత్తితో పొడిచే ప్రయత్నం చేస్తుండగా గొడవలో కత్తి కింద పడడంతో తండ్రి లకిడి విజయభాస్కర్‌కు గాయాలు కావడంతో అదిచూసిన కుమారులు ఆవేశానికిలోనై కత్తితో సాయికుమార్‌పై దాడిచేశారు. ఈ దాడిలో ప్రశాంత్ అక్కడికక్కడే కుప్పకూలిపోగా సాయికుమార్ రక్తగాయాల మధ్య కొట్టుమిట్టాడుతున్నాడు. ఈ విషయాన్ని గొడవ జరుగుతున్న సమయంలోనే పోలీసులకు సమాచారం అందడంతో సంఘటనా స్థలానికి అర్బన్ సీఐ యుగంధర్ చేరుకున్నారు. వెంటనే రక్తగాయాల మధ్య ఉన్న సాయికుమార్‌ను అంబులెన్స్ ద్వారా ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేశారు. ప్రశాంత్ మాత్రం అప్పటికే మృతి చెందినట్లు సమాచారం. సాయికుమార్ కూడా ఆసుపత్రికి వెళ్లేలోపే మృతి చెందారు. ఇంత గొడవ జరుగుతున్న సమయంలో ప్రశాంత్ తండ్రి గొడవను ఆపే ప్రయత్నం చేసినట్లు సమాచారం. విషయం తెలుసుకున్న డిఎస్పీ వంశీధర్ గౌడ్ వెంటనే ఆసుపత్రికి చేరుకుని సంఘటనపై ఆరాతీశారు. అప్పటికే మృతిచెందిన ప్రశాంత్, సాయికుమార్‌లను పరిశీలించి చికిత్స పొందుతున్న లకిడి విజయ్‌ను వారి కుమారులు ప్రమోద్, తనుష్ లను చికిత్స అనంతరం పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు తెలిసింది.

# తిరుమల సమాచారం

## నేటితో ముగియనున్న అధ్యయనోత్సవాలు
## 14నుండి వెంకన్నకు సుప్రభాతసేవ పునరుద్ధరణ



**తిరుమల,జనవరి 4ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్ర ధనుర్మాసంలో తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో డిసెంబర్ 12వతేదీ నుండి మొదలైన అధ్యయనోత్సవాలు నేటితో ముగియనున్నాయి. వైకుంఠ ఏకాదశికి 11రోజులు ముందు నుండి శ్రీవారి సన్నిధిలో అధ్యయనోత్సవం నిర్వహించడం పరిపాటి. తొలి 11రోజులు పగల్‌పత్తుఅని, మరో 11రోజులు రాపత్తుఅని ,22వరోజు కణ్ణినిన్ శిరుత్తాంబు, 23వరోజు రామానుజనూత్రాండిగా పిలుస్తారు. 25వరోజు గురువారంతో ముగిశాయి.

కాగా జనవరి 14వతేదీ నుండి తిరిగి ఆలయంలో స్వామివారికి సుప్రభాతసేవ పునరుద్ధరణ జరుగుతుంది.

## వెంకన్న ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి

### తెలంగాణ ఎమ్మెల్యే గోపీనాథ్



**తిరుమల,జనవరి 4ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి కరుణాకటాక్షాలతో తెలుగుప్రజలు సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు తెలంగాణా ఎమ్మెల్యే గోపీనాథ్ తెలిపారు. గురువారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో ఆయన కుటుంబంతో కలసి తిరుమలేశుని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## అందరికీ శుభాలు కలగాలి

### -కర్ణాటక దేవాదాయ కమిషనర్ రోహిణిసింధు



**తిరుమల,జనవరి 4ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలు, కర్నాటక ప్రజలందరికీ శుభాలు కలగాలని వేడుకున్నట్లు కర్నాటక దేవాదాయశాఖ కమిషనర్ రోహిణిసింధు తెలిపారు. గురువారం ఉదయం ఆమె తిరుమలకు వచ్చి విఐపి బ్రేక్ దర్శనంలో ఇష్టదైవమ్ వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు,నూతన సంవత్సరం క్యాలండర్,డైరీలు అందజేశారు.

# శివనామస్మరణతో హోరెత్తిన శోభాయాత్ర

## సంక్రాంతి తరువాత అఖండ పారాయణం



### ఆలయ చైర్మన్ అంజూరుతారక శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి,జనవరి 4 ప్రభాతవార్త:**తిరుపతి కళాక్షేత్రం సారథ్యంలో గురువారం శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలోని జీవనది స్వర్ణముఃః తీరాన తిరుపతి, చిత్తూరు,నెల్లూరు జిల్లాలకు చెందిన వేలాది మంది కళాకారులు శివయ్య పాదాలచెంతకు అఖండ శోభాయాత్రను నిర్వహించారు. దక్షిణకైలాసం, సద్యోముక్తి దివ్యక్షేత్రంగా విరాలజిల్లుతున్న శ్రీకాళహస్తి శివనామస్మరణతో దద్దరిల్లింది. పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన శ్రీకాళహస్తిలో అఖండ శివనామస్మరణ పారాయణం చేయటానికి అవకాశం కల్పించాలని జానపద వృత్తి కళాకారుల సంఘం, అన్నమయ్య కళాక్షేత్రం కళాకారులు పాల్గొన్నారు. కళాకారులు స్వర్ణముఃః తీరాన భారీ ఎత్తున ప్రదర్శనలు జరిపారు. తరువాత శ్రీకాళహస్తీశ్వరాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అన్నమయ్య కళాక్షేత్రం పీఠాధిపతి విజయశంకర స్వామి మాట్లాడుతూ హిందూ ధర్మాన్ని,సనాతన ధర్మాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళేది జానపద,భజన బృందాలే అని వివరించారు. తిరుపతి, చిత్తూరు,నెల్లూరుజిల్లాల్లో సుమారు 2లక్షల మందికి పైగా భజన బృందాలున్నాయన్నారు. తిరుమలేశుని సన్నిధిలో నిర్వహించే కార్యక్రమాల్లో అవకాశం కల్పిస్తున్నా శ్రీకాళహస్తి దివ్యక్షేత్రంలో అధికారులు, పాలకులు గుర్తించటం లేదని వాపోయారు. ఆదరణ లేక,ఆదుకునే ప్రభుత్వం, పాలకులు లేక గ్రామీణ కళలు, కళాకారులు అంతరించిపోతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలోని ప్రముఖ ఆలయాల్లో నిత్యఅఖండ పారాయణం జరుగుతుందని కానీ ఏడాదికి రూ.150 కోట్లు ఆదాయం ఉన్న శ్రీకాళహస్తీశ్వరాలయంలో అఖండ పారాయణానికి అవకాశం కల్పించక పోవటం శోచనీయం అన్నారు. దేవాదాయశాఖ ఆదేశించినా శ్రీకాళహస్తీశ్వరాలయం ఆచరించకపోవటం దారుణమన్నారు. సంప్రదాయ కళలకు జీవం పోయటానికి సంస్కృతిని కాపాడటానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసారు. ఈ సమావేశానికి హాజరైన ధర్మకర్తల మండలిచైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు కళాకారుల ఆందోళనలు విమర్శలతో స్పందించి సంక్రాంతి పర్వదినం తరువాత శ్రీకాళహస్తీశ్వరాలయంలో అఖండ శివనామస్మరణలకు శ్రీకారం చుట్టనున్నారని వివరించారు. స్తానిక జానపద, సంప్రదాయ కళాకారులతో నిర్వహించుటకు ఏర్పాట్లు చేస్తున్నామని కళాకారులకు భరోసా ఇచ్చారు. అఖండ శివనామస్మరణ పారాయణంలో పాల్గొనే కళాకారులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని స్పష్టం చేసారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగానిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాల్లో అత్యధిక ప్రాధాన్యత కల్పిస్తామని వివరించారు. అఖండ శివనామస్మరణ పారాయణం చేయటం వల్ల కళాకారుల్లో శారీరక,మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. అదే విధంగా ఆలయ ప్రతిష్టతను మరింత పెంచేందుకు దోహదపడుతుందని శ్రీనివాసులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమాల్లో శ్రీపాదచాయ మఠాధిపతి శ్రీపతి స్వామి, కాశీనాయవాశ్రమం పీఠాధిపతి ఆంజనేయస్వామి,జానపద వృత్తి కళాకారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బబంగారు మురళి, తిరుపతి జిల్లా కన్వీనర్ సంక్రాంతి వెంకటయ్య, కార్యదర్శి గేడి వేణు, చిత్తూరు నెల్లూరు జిల్లాల నుంచి రవికుమార్, రాజేంద్రనాయుడు,వెంకటరమణ,నాగరాజు, శంకరస్వామి, వెంకయ్య,విక్రమ్, వరదరాజులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర రెవెన్యూ టైపిస్ట్, కంప్యూటర్ ఆపరేటర్ సంఘ క్యాలండర్ ఆవిష్కరణ

**అమరావతి, జనవరి 4, ప్రభాతువార్త'** : ఏపిరెవెన్యూ టైపిస్ట్ కం కంప్యూటర్ ఆపరేటర్ సంఘ క్యాలండర్‌ను రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ఆవిష్కరించారు. గురువారం సంఘ అధ్యక్షులు జ్యోతుల సూరిబాబు తదితర నేతలు సజ్జల రామకృష్ణారెడ్డిని గౌరవ పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపి రెవెన్యూ జెఎసి చైర్మన్ విఎస్ దివాకర్, ప్రధాన కార్యదర్శి సురేంద్ర,
కోశాధికారి బి లక్ష్మీదేవి, ఉపాధ్యక్షులు వెంకటేష్, కార్యనిర్వాహక కార్యదర్శి ఎ రాజేశ్వరి, ఇసి మెంబర్ జి శ్రీనివాసులు రెడ్డి, ఇతర రాష్ట్ర నాయకులు మరియు జిల్లాల నాయకులు, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# తెలుగు సభలకు వచ్చే టీచర్లకు 'ఆన్ డ్యూటీ' సౌకర్యం

## విద్యామంత్రి బొత్స సత్యనారాయణకు ఆంధ్ర సారస్వత పరిషత్ కృతజ్ఞతలు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 4, (ప్రభాతవార్త):** ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులు డాక్టర్ గజల్ శ్రీనివాస్, రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ సభ్యులు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణని కలిసి తెలుగు మహాసభలకు హాజరు కావడానికి తెలుగు ఉపాధ్యాయులకు ఆన్ డ్యూటీ కల్పించమని కోరారు. దానికి మంత్రి బొత్సా సానుకూలంగా స్పందించి అనుమతి ఇవ్వడం జరిగిందని గజల్ శ్రీనివాస్ తెలిపారు. ఆంధ్ర సారస్వత పరిషత్, చైతన్య విద్యా సంస్థలు, రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ రవిచంద్ర, నిమ్మగడ్డ సంపత్ కృష్ణ, విద్యాశాఖమంత్రి బొత్సా సత్యనారాయణకు విద్యాశాఖ సంచాలకులు సురేష్, విద్యాశాఖ కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్, ముఖ్య సంచాలకులు కేశిరాజు రాంప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# మాదిగలకు ఎస్సీ రిజర్వ్‌స్థానాల్లో సమన్యాయం చేయాలి

## : రాష్ట్ర ఎమ్మార్పిఎస్ అధ్యక్షుడు దాసరి సువర్ణరాజు

**విజయవాడ, జనవరి 4, ప్రభాతువార్త' :** రాబోయే 2024 ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎస్సీలకు రిజర్వ్‌కాబడిన 29 అసెంబ్లీ స్థానాల్లో 15 సీట్లు మాదిగ, మాదిగ అనుబంధ కులాలైన రెల్లి, బుడగజంగం ఉపకులాలలకు చెరోటి, 13 అసెంబ్లీ స్థానాలు మాదిగలకు కేటాయించాలని ఎపి ఎమ్మార్పిఎస్ అధ్యక్షుడు దాసరి సువర్ణరాజు అన్ని పార్టీలను డిమాండ్ చేశారు. గురువారం ఆయన విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ ఈనెల 20న కడప మున్సిపల్ గ్రౌండ్‌లో ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో మాదిగల రాజకీయ సమన్యాయ మహాసభను లక్షలాది మాదిగలతో నిర్వహిస్తున్నామన్నారు. మాదిగల ఓట్లు అత్యధికంగా వున్న చింతలపూడి, సింగనమల, పూతలపట్టు, గోపాలపురం, బద్వేల్, నందికొట్కూరు లాంటి నియోజకవర్గాలను మాల ఉపకులం వారికి కేటాయించడం చాలా దారుణమన్నారు. కార్యక్రమంలో ఎంఇఎఫ్ అధ్యక్షుడు కుందుర్తి సుబ్బారావు, జాతీయనాయకుడు వరదరాజులు, నెల్లూరు జిల్లా అధ్యక్షుడు ఏసు పోగుబాబు, రాష్ట్ర అధికార ప్రతినిధి మంద నాగమల్లేశ్వరరావు తదితర నేతలు పాల్గొన్నారు.

# గైట్‌లో ఘనంగా చతుర్వేద మహాయాగం

## - గోవింద నామస్మరణలతో మార్మోగిన ప్రాంగణం



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 4, (ప్రభాతవార్త):** లోకకళ్యాణం, విశ్వశాంతి కోరుతూ టిటిడి ఆధ్వర్యంలో గైట్ ప్రాంగణంలో శ్రీవారి వైభవోత్సవం , చతుర్వేద మహాయాగం వేదపండితుల మంత్రోర్చనలతో, మంగళ వాయిద్యాలు నడుమ గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. చైతన్య విద్యాసంస్థల వ్యవస్థాపకులు కెవివి సత్యనారాయణ రాజు (చైతన్యరాజు) దంపతులు, కిమ్స్ మేనేజింగ్ డైరెక్టర్ రవి కిరణ్ వర్మ దంపతులు, గైట్ మేనేజింగ్ డైరెక్టర్ శశి కిరణ్ వర్మ దంపతులు, టిటిడి మాజీ చైర్మన్ కనుమూరి బాపిరాజు దంపతులు, సాంప్రదాయంగా జ్యోతి ప్రజ్వలన చేసి శ్రీవారి వైభవోత్సవం, చతుర్వేద మహా యాగాలను ప్రారంభించారు. అనంతరం స్వామికి సు ప్రభాతం, తోమాలసేవ, కొలువు, పంచాంగ శ్రవణం, సహస్రమానార్చన, నివేదనం, సర్వదర్శనం, తిరుప్పాడ సేవతో పాటుగా శ్రీవారి కళ్యాణోత్సవంను కన్నుల పండువగా తిరుపతి వైఖానస ఆగమ పండితులు దీవి బాలాజీ రంగాచార్యులు పర్యవేక్షణలో జరిపించారు. సాయంత్రం సర్వదర్శనం, శుద్ధి ఏకాంత సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అన్నవరం, ద్వారకా తిరుమల నుంచి వచ్చిన రథాలలో కొలువైన సత్యదేవుడు, శ్రీ వెంకటేశ్వర స్వామి అమ్మవార్లకు ఆయా ఆలయ అర్చకులు పూజాధికాలు నిర్వహించారు. అనంతరం భక్తులు దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. బ్రహ్మకుమారీల ఆధ్వర్యంలో ద్వాదశ జ్యోతిర్లింగార్చన ఏర్పాటు చేశారు. దీంతో గైట్ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది. ఈ కార్యక్రమాల్లో జిల్లా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ బైర్రాజు ప్రసాద్‌రాజు, మాజీ ఎమ్మెల్సీ ఈలి నాని, ప్రముఖులు డిబివి రాజు, కేశవరాజు స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వారికి అర్చకులు తీర్థప్రసాదాలను అందజేశారు.

# షర్మిల కాంగ్రెస్ లోచేరితే ఎవరికి నష్టం లేదు: కొడాలి నాని

**విజయవాడ,జనవరి4,ప్రభాతవార్తప్రతినిధి:** కాంగ్రెస్‌లో వైఎస్ షర్మిల కాం గ్రెస్‌లో చేరితే మాకు జరిగే నష్టం ఏమీ లేదని మాజీ మంత్రి కొడాలి నాని వ్యాఖ్యానించారు. నేడు ఇక్కడ నిర్వహించిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ లో షర్మిల చేరికపై కొడాలి నాని స్పందించారు. షర్మిల కాంగ్రెస్‌లో చేరితే మాకొచ్చే ఇబ్బందేం లేదన్నారు. ఆమె కాంగ్రెస్ లో చేరితే మా ఓటు బ్యాంక్ ఎందుకు చీలుతుందన్నారు. పురంధేశ్వరి బీజేపీలో చేరితే టీడీపీ ఓటు బ్యాంక్ చీలదా? ఏపీలో కాంగ్రెస్‌కు ఒక శాతం ఓటు బ్యాంక్ కూడా లేదు. చంద్రబాబు కుటుంబాల మధ్య చిచ్చు పెడతారుఎవరి తండ్రి చనిపోయినా పిల్లలను చంద్రబాబు బలిచేస్తారన్నారు.



# ధర్మవరంలో పాదయాత్ర ప్రారంభించిన పరిటాల శ్రీరామ్

## - 4 నెలల్లో సమస్యల పరిష్కారానికి తొలి అడుగు పడుతుందని హామీ

**అనంతపురం, జనవరి 4 ప్రభాతవార్త బ్యూరో** ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ ధర్మవరం పట్టణంలో గురువారం పాదయాత్ర చేపట్టారు. పాదయాత్రకు తొలిరోజే మంచి స్పందన కనిపించింది. ధర్మవరానికి ఒక మేనిఫెస్టో ఉండాలన్న ఉద్దేశ్యంతో ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు శ్రీరామ్ పాదయాత్రకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా ఇవాళ వెంకటాపురంలోని యల్లమ్మ అమ్మవారి ఆలయంలో ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పరిటాల ఘాట్ వద్ద కూడా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడి నుంచి ధర్మవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. ఆ తర్వాత ముఖ్య నాయకులు కార్యకర్తలతో కలిసి గుట్టకిందపల్లికి వచ్చారు. అక్కడ 40వ వార్డు నుంచి పాదయాత్రను ప్రారంభించారు. శ్రీరామ్ వస్తున్నారని తెలుసుకుని ప్రతి ఇంటా ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీరామ మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ హయాంలో వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే అంశంపై అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంట్‌కు పంపామని, ఈ తీర్మానంలో తొలి సంతకం చేసింది మాజీ మంత్రి పరిటాల సునీత అని గుర్తు చేశారు. మీ సామాజిక వర్గానికి ఎస్టీ జాబితాలో చేర్చేందుకు నేను ఏం చేయమన్నా చేస్తానని, ఈ విషయం చంద్రబాబు వారి దృష్టిలో ఉందని, నా వంతుగా చంద్రబాబు దృష్టికి కూడా ఈ సమస్యను తీసుకెళ్తానన్నారు. మరోవైపు తొలి రోజు 8 వార్డుల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా శ్రీరామ్ క ఒన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ప్రతిరోజు గుడ్ మార్నింగ్ అంటూ రెండు గంటలపాటు దుయం పూట షో చేస్తుంటారని అన్నారు. ఆయనకు ప్రజా సమస్యల మీద నిజంగా చిత్తశుద్ధి ఉంటే ఎప్పుడో వాటిని పరిష్కరించే వారన్నారు. కానీ ఆయనకు చిత్తశుద్ధి లేని కారణంగానే పాదయాత్ర తొలిరోజే వందలాదిగా విజ్ఞప్తులు, సమస్యలు వినిపిస్తున్నారని శ్రీరామ్ అన్నారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి సమస్యను తాను విన్నానని వాటన్నింటినీ నోట్ చేసుకుని రేపు తెలుగుదేశం పార్టీ తరపున ధర్మవరంకి ఒక మేనిఫెస్టో రూపొందిస్తున్నామన్నారు.

# కొండపై జై దుర్గా శరణుఘోష

## సౌకర్యాలను పరిశీలించిన ఇఒ

**ఇంద్రకీలాద్రి, జనవరి 4, ప్రభాతువార్త' :** బెజవాడ నగరం దుర్గమ్మ భక్తులతో ఎరుపెక్కింది. భవానీ మాల విరమణలు రెండవరోజు గురువారం నాడు పెద్దఎత్తున భవానీలు జైదుర్గా శరణుఘోషతో తరలివచ్చారు. భవానీ మాల విరమణలకు, దుర్గమ్మను దర్శించుకోటానికి వచ్చే భక్తులకు క్యూలైన్లు, కొబ్బరికాయలు కొట్టేఏర్పాట్లు, ఇరుముడి పాయింట్లు, హోమగుండాలు, ప్రసాదం కౌంటర్లు, అన్నదానం ఏర్పాట్లు తదితర ఏర్పాట్లను ఆలయ చైర్మన్ కెఎస్ రామారావు స్వయంగా పరిశీలించారు. క్యూలైన్లు పరిశీలిస్తున్న ఇఒ భక్తులతో ముచ్చటిస్తూ వారికందుతున్న సౌకర్యాలపై తెలుసుకుని ఎప్పటికప్పుడు ఏఇఒలతో, సిబ్బందితో చర్చించి పలు సూచనలు చేశారు. ఇవో కేశఖండనశాల, రైల్వేస్టేషన్‌లోని ప్రసాదం కౌంటరు పరిశీలించారు. అక్కడి సిబ్బందికి పలు ఆదేశాలిచ్చారు. అలాగే



చైర్మన్ కర్నాటి రాంబాబు వైద్యమందిచటానికి ఏర్పాటు చేసిన సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకుని భక్తులకు సరైన సౌకర్యాలందేలా ఆదేశాలిచ్చారు. తదుపరి దేవస్థానం స్టాల్స్‌ను సందర్శించి అక్కడ ఏర్పాట్లు పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. - మొదటిరోజు 70 వేలమంది భక్తులకు దర్శనం:
ఇక భవానీ దీక్షలు విరమణలు ప్రారంభమయిన బుధవారం మొదటిరోజు సుమారు 70 వేలమంది భక్తులు దుర్గమ్మను దర్శించుకున్నట్లు ఇఒ కెఎస్ రామారావు మీడియాకు గురువారం నాడు వెల్లడించారు. మొదటిరోజు 3.46లక్షల లడ్డూ ప్రసాదం భక్తులు కొనుగోలు చేశారన్నారు. 17600 మంది భక్తులు తలనీలాలు సమర్పించుకున్నారన్నారు. 16 వే లమంది భక్తులకు అమ్మవారి అన్నప్రసాదం, ఉచిత ప్రసాదాన్ని అందజేశామన్నారు. - ఉదయం 1.30 గంటలకే దర్శనం:
గురువారం నాడు ఉదయం 1.30 గంటలకు దుర్గమ్మ దర్శనం ప్రారంభమవగా అప్పటికే తరలి వచ్చిన భవానీలు క్యూలైన్ల ద్వారా దుర్గమ్మను దర్శించుకోటానికి పెద్దఎత్తున వేచివున్నారు. చివరి రెండు రోజులు లక్ష నుండి లక్షన్నర మంది వరకు భవానీలు తరలి రావచ్చని అంచనాతో ఏర్పాట్లు చేశామని ఇఒ తెలిపారు.

వార్త

నిజానికి చరిత్ర అంటే ఏమిటి?
మార్పుల అంచనా మాత్రమే.

- నెహ్రూ

# పరీక్షా విధానం మెరుగుపరచాలి

విద్యాసంవత్సరానికి సంబంధించి పరీక్షల తేదీలు ప్రభుత్వం ప్రకటించడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రుల్లో టెన్షన్ ప్రారంభమైంది. ఈసారి పార్లమెంటు ఎన్నికలతోపాటు కొన్ని రాష్ట్రాల్లో అసెంబ్లీలకు కూడా ఎన్నికలు ఉండడంతో పరీక్షలకు ఇబ్బంది లేకుండా తేదీలను కొద్దిముందుగానే ప్రకటించారు. అయితే ఎన్నికల షెడ్యూల్ వచ్చిన తర్వాత కొన్ని మార్పులు చేర్పులు జరిగే అవకాశాలున్నాయి. ఏదిఏమైనా ఈసారి ఎన్నికల కంటే ముందే పరీక్షలు నిర్వహించుకుంటే అటు విద్యార్థులకు, ఇటు అధికారులకు ఇబ్బందులు ఉండవనే ఆలోచనతో పరీక్షలు ముందస్తు జరిపేందుకు కసరత్తు చేస్తున్నారు. కొన్ని ప్రవేశ పరీక్షలు ఎన్నికల తర్వాత నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. పరీక్షలు ఎప్పుడు జరిగినా పరీక్షా విధానంలో మార్పులు, తప్పులు లేని ప్రశ్నపత్రాలు ఇవ్వడంలో విఫలం, లీకులు సర్వసాధారణంగా జరుగుతుండడం అందరికి తెలిసిందే. ఈ యేడాది పరిస్థితి ఎలా ఉంటుందోనని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. దేశవ్యాప్తంగా కోట్లాదిమంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారు. తెలుగు రాష్ట్రాలకు సంబంధించి పదో తరగతి, ఇంటర్మీడియేట్ పరీక్షలకు లక్షల సంఖ్యలో హాజరవుతారు. ఏ పరీక్షలైనా సమర్థవంతంగా నిర్వహించలేకపోవడం పెద్దలోపంగా కనిపిస్తున్నది. కీలకమైన ఎంసెట్ ప్రశ్నపత్రాలు గత నాలుగు దశాబ్దాలుగా ఒక్కసారి కూడా తప్పులు లేకుండా ఇవ్వలేకపోయారంటే మన అధికారుల నిర్వాకం ఊహించుకోవచ్చు. ఈసారి కూడా ఎలాంటి తప్పులు లేకుండా ప్రశ్నపత్రాలు సిలబస్ పరిధిలోనే ప్రశ్నలు రూపొందించి పరీక్షల నిర్వాహణకు పటిష్టమైన చర్యలు తీసుకోనున్నట్లు చెప్తున్నారు. ప్రభుత్వాలు మారినా అధికారులు వారే కాబట్టి గత అనుభవాల దృష్ట్యా ప్రభుత్వ హామీలపై నమ్మకం కలగడం లేదు. లీక్, ఒకపక్క తప్పులు, మరొకపక్క కొందరు అధికారుల చేతివాటంతో పరీక్షల నిర్వహణ ప్రశ్నార్థకంగా మారుతుంది. ఈ పరీక్షలే కాదు ఉద్యోగాల కొరకు జరుగుతున్న పరీక్షల్లో కూడా ఎంతటి అవకతవకలు చోటుచేసుకుంటున్నాయో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన పరీక్షలు ఇందుకు తాజాగా ఉదహరించవచ్చు. ఏదిఏమైనా ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్ అగమ్యగోచరంగా మారుతుంది. మొన్నటివరకు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం కానీ, అంతకు ముందు ఉన్న కాంగ్రెస్, తెలుగుదేశం ప్రభుత్వాలు ఈ పరీక్షల నిర్వహణలో సమర్థవంతంగా వ్యవహరించలేకపోయాయని చెప్పొచ్చు. ప్రశ్నపత్రాలు లీక్ అయిన విషయం కొన్ని సందర్భాల్లో బయటపడుతున్నాయి. ఇలా బయటపడిన సందర్భాల్లో ప్రభుత్వం విధిలేని పరిస్థితుల్లో పరీక్షలను రద్దు చేసి, తిరిగి నిర్వహిస్తున్నారు. ఇందుకు గతంలో జరిగిన ఉదంతాలను ఉదహరించవచ్చు. నెల్లూరు జిల్లాలో భారతీయ విద్యార్థి పరిషత్ నాయకులు పత్రికా సమావేశాలు పెట్టి ఎంసెట్,(మెడికల్) వెల్లడిస్తే తప్ప ఆనాటి ప్రభుత్వం దృష్టికి రాలేదు. ఇంజినీరింగ్ విభాగంలో లీక్ కావడంతో రద్దుచేసి పరీక్షలు నిర్వహించిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. ఈ లీక్ గుట్టురట్టు కాకుండా ఉంటే పరీక్షలు రద్దు చేసే ప్రసక్తే రాదు. రద్దయిన పరీక్షలకు తిరిగి హాజరు కావాల్సిన విద్యార్థుల పరిస్థితి ఒక్కసారి ప్రభుత్వం ఆలోచించాలి. రాత్రింబవళ్లు కష్టపడి చదివి పరీక్షలకు తయారై సమయానికి వాయిదాపడినా రాసిన పరీక్ష మళ్లీ రాయాలన్నా, ఆవిద్యార్థి ఎంతటి నిరాశా నిస్పృహలకు గురవుతారో పాలకులు ఆలోచించడం లేదు. ఇక ప్రశ్నపత్రాలు లీక్ అయి బయటపడకుండా ఉంటే ఈ ప్రశ్నపత్రాలు కొన్నవారు అందలమెక్కిపోతున్నారు. ప్రశ్నపత్రాల జవాబులు కంఠస్తం చేసిన ప్రబుద్ధులు ఎలాంటి కష్టం లేకుండా మేధావులై పైకి వెళ్లిపోతుంటే ఏళ్లతరబడి శ్రద్ధాశక్తులతో కష్టపడి చదివిన మెరికల్లాంటి విద్యార్థులు వెనుకబడిపోతున్నారు. అందుకే పరీక్షల తేదీలు ప్రకటించినప్పుడల్లా అటు విద్యార్థుల్లోనూ, తల్లిదండ్రుల్లోనూ టెన్షన్ మొదలవుతున్నది. చదువే జీవన్మరణ సమస్యగా రాత్రింబవళ్లు కృషి చేస్తున్న విద్యార్థుల భవిష్యత్ గురించి ఆలోచిస్తే హృదయం ద్రవించక మానదు. నిత్య అధ్యయనంతో విజ్ఞానం ఆర్జించి పరిశోధనతో మేధాసంపత్తిని పెంచుకోవాల్సిన విద్యావిధానం డబ్బుతో కొనుక్కునే స్థాయికి దిగజారడం విచారకరం. ఇందుకు అటు కోచింగ్ సెంటర్లు కానీ, మరికొన్ని రెసిడెన్షియల్ కాలేజీలను నిందించి ప్రయోజనం లేదు. విద్యను వ్యాపార వస్తువుగా మార్చి అమ్ముకునే అవకాశం ప్రభుత్వమే వారికి కల్పిస్తున్నట్లుగా పరిస్థితులు చెబుతున్నాయి. వారిలో కూడా కొందరు ఇప్పటికీ విద్యాబోధనే పరమావధిగా భావించే వారు కూడా ఉన్నారు. కానీ తమ కళ్లముందు వెలిసిన కోచింగ్ సెంటర్లు అతిస్వల్ప కాలంలోనే కోట్లకు పడగెత్తడం చూసిన వారికి ఆ 'ఉన్నతి'ని తాము కూడా సాధించాలని ఆశపెరగడం సహజం. ఆశ దురాశగా రూపాంతరం చెందినప్పుడు అక్రమాలకు అదుపు ఉండదు. అందుకే వారిని విమర్శించడానికి ముందు ఈ పరీక్షల నిర్వహణ వేలాది రూపాయల జీతం తీసుకుంటూ బాధ్యత వహిస్తున్న అధికారులను నిలదీయాలి. కొందరు అధికారుల అవినీతి, ఆశ్రితపక్షపాతం, అశ్రద్ధ వల్లనే పరీక్షలకు ఈ దుస్థితి దాపురిస్తున్నది. తెలంగాణ నూతన ముఖ్యమంత్రి విద్యవిషయంలో ప్రత్యేకశ్రద్ధతీసుకున్నట్లు చెబుతున్నారు. విద్యాశాఖను కూడా ఆయన వద్దనే ఉంచుకున్నారు. సమీక్షలు, అధ్యయనాలు చేస్తున్నారు. ఏ మేరకు ఆచరణలోకి తెస్తారో వేచి చూడాలి. ఇప్పటికైనా ప్రభుత్వం ఈసారి జరగబోయే అన్ని పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి.

చదరంగంలో మాదిరిగానే
జీవితంలో కూడా ముందుచూపు
ఎంతో అవసరం.



ఐ.జాన్సన్

కలకాలం నిలిచిపోయే పనులు
చేయడంలో ఖర్చు అయిన
జీవితమే చాలా
ఉపయోగకరమైన జీవితం.



విలియం జేమ్స్

## ప్రజావాక్కు



### మద్దతు ధర పెంచాలి

ఈసంవత్సరం వర్షాకాలంలో వానలు సరిగా పడక అనావృష్టి ఏర్పడింది. వర్షాలు సకాలంలో కురవకపోవడం వల్ల ప్రతికూల వాతావరణంలో పత్తి దిగుబడులు చాలావరకు తగ్గిపోయాయి. ప్రసుత్తం మార్కెట్లో పత్తి క్వింటాలుకు 6,500రూపాయలుగాఉంది. పెరిగిన పంట సాగు ఖర్చులకు ఈ ధరలు రైతులందరికీ ఏ మాత్రం గిట్టుబాటు కావడం లేదు. అన్నదాతలు ఆరుగాలం కష్టపడి పనిచేసి పంటలు పండించే పంటల మద్దతు ధరలను మాత్రం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచడం లేదు. పంట సాగు కోసం పెట్టిన పెట్టుబడిలో 50 శాతం కలిపి మద్దతు ధరను నిర్ణయించాలని 'స్వామినాథన్' కమిటీ సిఫార్సులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడం లేదు. దీని వల్ల రైతులుతీవ్రంగా నష్టపోతున్నారు. కావునాకేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా కర్షకులు పండించే పంటలకి అయ్యే సాగు ఖర్చులను కూడా లెక్కల్లోకి తీసుకొని వారు నష్టపోకుండా అన్ని పంటల మద్దతు ధరలను పెంచి అన్నదాతలను ఆదుకోవాలి.

-కె.శ్రావణ్, హైదరాబాద్

### ఇంటింటికి ఇందిరమ్మ పరిపాలన

తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ పరిపాలన ఇంటింటికి అందించాలనే ఏకైకలక్ష్యంతో ఆర్థిక,సామాజిక, రాజకీయ రంగాలలో అన్ని వర్గాల ప్రజలను అభివృద్ధి చేయాలి. ఇందిరమ్మ 1975లో 20 సూత్రాల పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. గరీబీ హటావో నినాదంతో దేశంలో పేదరికం నిర్మూలన కోసం కృషి చేయడం జరిగింది. ఇందిరమ్మ పేరిట పేదలకు నిర్మించే గృహాలకు ఆర్థిక సహాయం, ఇందిరా ప్రభ పథకం ద్వారా దళితుల సేద్యంచేసుకుంటున్న పంచరాయి భూములఅభివృద్ధి, ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి సాధించే దిశలో పథకం అమలు చేయాలి.

-ఈదునూరి మహేష్, వరంగల్ జిల్లా

### ప్రజల సంక్షేమమే ముఖ్యం

పాలన చేసే కొత్త పార్టీ ప్రజల అభివృద్ధే ధ్యేయంగా పనిచేయాలి. నిరుద్యోగం, పేదరికం, వ్యాధులు, నిరక్ష్యరాస్యత ఇలా సవాలక్ష సమస్యలపై పోరు సాగించాలి. ప్రజలకు ఉన్నవాడు, లేనివాడు పేరున విభజించి, ఉన్నవాడికి సహాయనిరాకరణ,లేనివాడికి సహాయం చేయాలి.

-వి.కనకమ్మ, విశాఖజిల్లా

### నిజమైన ప్రజానాయకుడు

ఏకాలం వారైనా, ఏ ప్రాంతం ప్రజలైనా మనస్ఫూర్తిగా కోరుకొనేది నీతిమంతుడైన నాయకుడు తమకోసం ఉండాలని, నాయకుడు పోరాడితే ఒక సామాజిక ప్రయోజనం కోసం పోరాడాలి. ఉన్నవాడికి దోచిపెట్టకుండా లేనివారికోసం పోరాటం చేయాలి. కాలం ఇచ్చే అవకాశాలను, ప్రజల ఆకాంక్షలను అర్థం చేసుకొని వాటిని నిజం చేసేందుకు కృషి చేసినవారే చరిత్ర సృష్టిస్తారు. ప్రత్యర్థి ఎంత బలవంతుడైనాసరే, ఎన్ని అడ్డంకులు సృష్టించినా నమ్ముకున్న ప్రజలకోసం వెనుతిరుగనివాడే నిజమైన రాజకీయ నాయకుడు. అకుంఠిత దీక్ష, విషయపరిజ్ఞానం, పోరాటపటిమను ప్రదర్శించే నాయకుడు ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకుంటాడు. సాధించాల్సిన లక్ష్యం కోసం నమ్ముకున్న వాళ్లను నడిపిస్తూ,ప్రజలే తన సైన్యం,ప్రగతే తన లక్ష్యం అనుకునేవాడు నిజమైననాయకుడు. విద్య,వైద్యం, ఇల్లు, తినడానికి తిండివిషయంలో నేనున్నాననే భరోసా కల్పించాలి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### చర్యలు తీసుకోవాలి

తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఐదుఅభయహస్తం హామీల అమలు గ్యారెంటీలకు అర్హులైన ప్రజలనుంచి దరఖాస్తు లను స్వీకరిస్తోంది. ఉపాధి కోసం హైదరాబాద్, ఇతర నగరాలకు వలస వెళ్లిన అందరూ కూడా వారి సొంత గ్రామాలకు వచ్చి అప్లికేషన్ పెట్టుకుంటున్నారు. అయితేదరఖాస్తులో వివరాలను నమోదుచేసే క్రమంలో నిరక్ష్యరాస్యులకు ఇబ్బంది ఎదుర వుతోంది. ఈ లోపాన్ని అవకాశంగా చూసుకుని కొంతమంది దుకాణా యజమానులు, చదువుకున్న వారుఒక్కో దరఖాస్తు ఫారాన్ని నింపడానికిడబ్బులు తీసుకుంటున్నారు. కొన్ని గ్రామా ల్లో కొంతమంది జిరాక్స్ షాపుల నిర్వాహకులు డబ్బులకు దరఖాస్తులను విక్రయిస్తున్నారు.

-కూరపాటి శ్రావణ్, జనగామ జిల్లా

### పెద్దలను గౌరవించాలి

ఇటీవలకాలంలో మనదేశంలో కొంతమంది వ్యక్తులు మహాత్మా గాంధీ విగ్రహాలను అవమానపరచడం బాధాకరం. మహాత్మా గాంధీ తన జీవితం అంతాదేశానికి ధారపోశాడు. ఆయన దేశంలో ఉన్న అందరూ కుల స్థులు,మతస్థుల గురించి ఆలోచించాడు. ఆయనను గౌరవించడం ప్రతి భారతీయుని కర్తవ్యం. ప్రతి ఒక్కరూ ఆలోచించాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేట జిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను బలోపేతం చేయాలి

**యూనివర్సిటీలో సమాజానికి వికాస కేంద్రాలుగా పనిచేయాలంటే యూనివర్సిటీలకు బ్లాక్ గ్రాంట్‌ను కూడా ప్రభుత్వం పెంచాలి. ఉన్నత విద్యలో యూనివర్సిటీలు అత్యంత కీలకం. కాబట్టి యూనివర్సిటీలకు సంబంధించి నటువంటి స్వతంత్రత దెబ్బతీయకుండా రాజకీయ ప్రభావం లేకుండా ఒక ప్రత్యేకమైనటువంటి చొరవ చూపెట్టాల్సినటు వంటి అవసరం ఎంతైనా ఉంది. ఆ దిశగా నేటి కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని కోరుకుందాం. కాంగ్రెస్‌పార్టీ మేనిఫెస్టోలో ఉన్నత విద్యలో పేర్కొన్న అన్ని అంశాలను కూడా వచ్చే యేడాదిలోపే పూర్తి చేస్తే మరిన్ని ఫలితాలను ఆశించవచ్చు. బడ్జెట్‌లో విద్యారంగానికి నిధుల కేటాయింపు పెంచాలి. అలాగే విద్యాశాఖామంత్రిగా అనుభవమైన ఉన్నత విద్యను అభ్యసించిన వారిని వెంటనే నియమించాలి.**

డాక్టర్ శ్రవణ్ కుమార్ కందగట్ల

తెలంగాణ రాష్ట్రంలో దేశంలోనే పేరొందిన విశ్వవిద్యాలయాలు ఉన్నాయి. అందులో ప్రధానంగా ఉస్మానియా విశ్వవిద్యాలయం, కాకతీయ విశ్వవిద్యాలయం. ఇవి కూడా చిన్నస్థాయి విశ్వవిద్యాలయాలు కూడా ఉన్నత విద్యలో నేడు కీలకపాత్రను పోషిస్తున్నాయి. అయితే గత పదేళ్లలో విశ్వవిద్యాలయాలకు సంబంధించినటువంటి అభివృద్ధి పెద్దగా జరగలేదని చర్చ నడుస్తుంది. ఎందుకంటే బిఆర్ఎస్ ప్రభుత్వం విశ్వవిద్యాలయాలకు ప్రత్యేకమైనటువంటి నిధు లను గాని, పర్యవేక్షణ లేకుండా వదిలేసిందని విమర్శలు కూడా ఉన్నాయి. ఒకప్పుడు విశ్వవిద్యాలయాలు ఎక్కువ మంది ఆచార్యులతో, గ్రామీణ స్థాయి నుండి వచ్చిన విద్యా ర్థులతో పూర్తిస్థాయి అడ్మిషన్లతో కళకళలాడుతూ ఉండేవి. అందువల్ల జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో ర్యాంకులను, గుర్తింపులను కూడా పొందాలి. కానీ నేడు ఆ పరిస్థితి కని పించడం లేదు. ముఖ్యంగా కొవిడ్ తర్వాత ఉన్నత విద్య లో అనేక రకమైనటువంటి మార్పులు వచ్చాయి. ఎందు కంటే కొవిడ్ తర్వాత ఎక్కువగా బాలికలు మాత్రమే ఉన్నత విద్యను అభ్యసిస్తూ బాలురు వివిధ వృత్తుల్లో నిమగ్నమై పోతున్నారని నివేదికలు చెబుతున్నాయి. నగర ప్రాంత విద్యార్థులు ఎక్కువగా ప్రైవేట్ యూనివర్సిటీ, జాతీయ స్థాయి సంస్థల్లో చదవడానికి వెళ్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నత విద్యపై ప్రత్యేకమైనటువంటి పర్యవేక్షణ ఉంచాలని విద్యార్థులు, మేధావులు అందరూ కోరుకుంటున్నారు. ఎందుకంటే గత పదేళ్లల్లో ఎక్కువగా నష్టపోయిన రంగం ఏదైనా ఉందంటే అది విద్యారంగమేనని ఫలితాలు తెలుపు తున్నాయి. ఇటీవల ప్రభుత్వం ఉన్నత విద్యపై సమీక్ష చేసినప్పుడు ప్రైవేట్ విశ్వవిద్యాలయంలో కూడా ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు అమలుపరిచే విధంగా చర్యలు తీసు కోవాలని భావిస్తుంది. అదే విధంగా స్థానిక కోటాతోపాటు బిసి విద్యార్థులకు కూడా రిజర్వేషన్లు కల్పించాలి. ఎందు కంటే ఎక్కువ సంఖ్యలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న వారు బిసి విద్యార్థులే. గత ప్రభుత్వంలో ఇష్టానుసారంగా ప్రైవేట్ విశ్వవిద్యాలయాలకు అనుమతులు ఇచ్చి ప్రభుత్వం ఆదిలాబాదు, ఖమ్మంలో కొత్త విశ్వవిద్యాలయాలను నెలకొల్పడంలో పూర్తిగా బిఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైంది. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా ఉపాధి నైపుణ్యాలను అందించే స్కిల్ యూనివర్సిటీలను ప్రారంభించాలని ప్రతి ఉమ్మడి జిల్లాలో ఒక విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పాలని భావిస్తున్నట్లు తెలుస్తుంది. అది ఆహ్వానించదగ్గ పరిణామం. ఎందు కంటే ఇంటర్మీడియేట్ స్థాయి నుంచి డిగ్రీ స్థాయి వరకు స్కిల్ యూనివర్సిటీలో స్వల్పకాలిక, దీర్ఘకాలిక ఉపాధిని అందించే కోర్సులను ప్రవేశపెడితే దాదాపు రాష్ట్రంలో ఎక్కువ సంఖ్య లో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించవచ్చు. దాని వల్ల ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడేవారి సంఖ్య కూడా తగ్గుతుంది. యువతకు ఉపాధి కల్పించడం ప్రభుత్వాల బాధ్యతగా భావిస్తే నిరుద్యోగ సమస్యను కొంతవరకు అధిగ మించవచ్చు. అదే విధంగా ఆదిలాబాద్, ఖమ్మం లాంటి వెనుకబడిన జిల్లాల్లో ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను కూడా ఏర్పాటు




చేయాల్సినటువంటి అవసరం ఉంది. లేకపోతే ఇదివరకే అక్కడ ఉన్నటువంటి యూనివర్సిటీ పిజి సెంటర్లను విశ్వవిద్యాలయాలుగా మార్చినా, అక్కడి విద్యార్థులకు ఉన్నత విద్య మరింత చేరువవుతుంది. రాష్ట్రంలో ప్రస్తుతం ఉపకులపతులుగా వ్యవహరిస్తున్న వారి పదవికాలం మరొక ఆరు నెలల్లో ముగుస్తుంది. కాబట్టి దానికంటే ముందే ఉపకులపతుల భర్తీ ప్రక్రియ పూర్తిచేసి, ఆ సమయానికి నిష్టాతులైన ఆచార్యులని రాజకీయాల ప్రభావాలు లేకుండా నిజాయితీగా ఉన్నటువంటి వారిని మాత్రమే నియమిస్తే మంచి ఫలితాలు వస్తాయి. ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ఎందుకంటే ఉపకులపతులు ఎంపిక సంబంధిత యూనివర్సిటీల అభివృద్ధిపై కూడా ప్రభావం పడుతుంది. విజన్ ఉన్న ఆచార్యులని ఎంపికచేస్తే మంచి ఫలితాలు వస్తాయి. మన రాష్ట్రంలో విశ్వవిద్యాలయాల్లో అధ్యాపకుల కొరత తీవ్రంగా ఉంది. గత పదేళ్లలో చాలా మంది ఆచార్యులు పదవి విరమణ పొందారు. వారి స్థానంలో కొత్త వారిని కూడా తీసుకోలేదు. గత ప్రభుత్వం కామన్ రిక్రూట్మెంట్ బోర్డు బిల్లు తీసుకురావాలని ప్రయత్నాలు చేసినా అది కార్యరూపం దాల్చలేదు. ఇప్పటికైనా ప్రభుత్వం విశ్వవిద్యాలయ నిధుల సంఘం ఇచ్చిన నిబంధనలకు అనుగుణంగా వెంటనే అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియమాకానికి నోటిఫికేషన్ విడుదల చేయాలి. ఎటువంటి న్యాయ సంబంధమైనటువంటి చిక్కులు లేకుండా కాంగ్రెస్ ప్రకటించిన జాబ్ క్యాలెండర్లో భాగంగా సహాయ ఆచార్యుల ఖాళీలను కూడా వెంటనే ఈ యేడాదే భర్తీ చేయాలి. లేకపోతే భవిష్యత్తులో విశ్వవిద్యాలయాలకు వచ్చేటువంటి గుర్తింపు, అంతర్జాతీయ, జాతీయ ప్రమాణాలకు కావలసినటువంటి ర్యాంకులు కూడా కోల్పోయే ప్రమాదం ఉంది. దేశంలో అన్ని యూనివర్సిటీలు నిబంధనలకు అనుసరించి నియామకాలు చేస్తున్నాయి. వారికి లేని న్యాయ సమస్యలు మన రాష్ట్రంలోనే ఎందుకు వస్తున్నాయో ప్రభుత్వం సమీక్ష చేయాలి. గతంలో జరిగిన అవకతవకలు దృష్టిలో పెట్టుకొని నియామకాలు పారదర్శకంగా మెరిట్ అభ్యర్థులని ఎంపిక చేయాలి. ఈ విధానంలో దేశంలో పలు రాష్ట్రాల్లో జరుగుతున్న ఉత్తమ పద్ధతులని కూడా అవలంబించాలి. అదే విధంగా విశ్వవిద్యాలయంలో గత కొన్ని సంవత్సరాలుగా కొత్త కోర్సులను ప్రవేశపెట్టడం లేదు. కొన్ని యూనివర్సిటీలు మాత్రమే గత రెండు మూడేళ్లలో ఒకటి,రెండు కోర్సులు మాత్రమే ప్రవేశపెట్టారు. కాలానుగుణంగా నేటి కోర్సులను కూడా పునఃసమీక్ష చేసి కొత్త కోర్సులను కూడా ప్రవేశపెట్టాలి. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వచ్చే యేడాది నుంచి కొత్త కోర్సులను ప్రవేశపెట్టాలనుకోవడం హర్షణీయం. అదే విధంగా అన్ని యూనివర్సిటీల్లో నాన్ టీచింగ్ స్టాఫ్‌ని కూడా నియమించాలి. యూనివర్సిటీలో సమాజానికి వికాస కేంద్రాలుగా పనిచేయాలంటే యూనివర్సిటీలకు బ్లాక్ గ్రాంట్‌ను కూడా ప్రభుత్వం పెంచాలి. ఉన్నత విద్యలో యూనివర్సిటీలు అత్యంత కీలకం. కాబట్టి యూనివర్సిటీలకు సంబంధించి నటువంటి స్వతంత్రత దెబ్బతీయకుండా రాజకీయ ప్రభావం లేకుండా ఒక ప్రత్యేకమైనటువంటి చొరవ చూపెట్టాల్సినటువంటి అవసరం ఎంతైనా ఉంది. ఆ దిశగా నేటి కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని కోరుకుందాం. కాంగ్రెస్‌పార్టీ మేనిఫెస్టోలో ఉన్నత విద్యలో పేర్కొన్న అన్ని అంశాలను కూడా వచ్చే యేడాదిలోపే పూర్తి చేస్తే మరిన్ని ఫలితాలను ఆశించవచ్చు. బడ్జెట్‌లో విద్యారంగానికి నిధుల కేటాయింపు పెంచాలి. అలాగే విద్యాశాఖామంత్రిగా అనుభవమైన ఉన్నత విద్యను అభ్యసించిన వారిని వెంటనే నియమించాలి. ●

# బొగ్గు కార్మికులకు వెలుగులివ్వాలి..

దండంరాజు రాంచందర్ రావు

భూగర్భం కిలోమీటర్ లోతులో 21 శాతం ఆక్సిజన్‌తో 78 శాతం చెడు కాలుష్యంతో అడుగడుగునా ప్రమాదం పొంచి ఉన్నదని తెలిసినా జాతి శ్రేయస్సు దృష్ట్యా కడుపు తిప్పలకు కుటుంబ పోషణకు బొగ్గు ఉత్పత్తి కోసం రక్త మాంసాలు చెమటను ధారపోసిన చీకటి సూర్యులు నల్లటి సూర్యులు బిరుదాంకితులు ఉద్యోగ విరమణ తర్వాత ఆరోగ్యవంతమైన గౌరవమైన జీవనయానం కోసం అలమటించిపోతున్నారు. భూగర్భ ఉపరితల గనులలో ప్రమాదంతో సహజీవనం సాగిస్తూ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాన్ని అధిగమిస్తూ దేశానికి ఇంధన శక్తిని అందిస్తూ లాభాలు గడిస్తూ తద్వారా ఆర్థిక పురోభివృద్ధికి దోహదం చేస్తున్నారు. 1998లో కాంట్రిబ్యూటరీ కోల్‌మైన్స్ పెన్షన్ స్కీమ్ ప్రారంభించారు. 25 సంవత్సరాలుగా ఒక్కసారి కూడా సమీక్ష జరిపి పెంపుదల చేయలేదు. పెంపుదల కోసం రాష్ట్రపతి, ప్రధానమంత్రి బొగ్గు శాఖ మంత్రి సంబంధిత అధికారులకు దాదాపు వందకుపైన వివిధ పార్టీలకు చెందిన పార్లమెంట్ సభ్యులకు వినతి పత్రాలు సమర్పించిన ఫలితం శూన్యం. అధికారులకు రాజకీయ కార్మిక సంఘాల నాయకులకు చేతులెత్తి మొక్కిన ఆందోళనలు ధర్నాలు చేసిన కనికరం చూపించడం లేదు. పెన్షన్ పెంచుటకు నిధులు లేవని రిటైర్డ్ ఉద్యోగులు అధిక సంఖ్యలో ఉండడం వలన పెన్షన్ అసలు ఇవ్వడమే సాధ్యం కాదని భయభ్రాంతులను సృష్టిస్తున్నారు. రిటైర్డ్ బొగ్గు గని కార్మికుల పెన్షన్ పథకం ఉపనిషత్తులు ఇతిహాసాలు వేదాలు భగవద్గీత ఖురాన్ బైబిల్ మార్పు చేయుటకు వీలులేనంత పవిత్ర గ్రంథం కాదు. స్వాతంత్ర్యానికి పూర్వం బ్రిటిష్‌వారు నిర్మించిన పార్లమెంట్ భవన స్థానంలో కొత్తగా అధునాతన సాంకేతికతో కొత్త పార్లమెంట్ భవనాన్ని నిర్మించినారు. కాలా



నుగుణంగా మన రాజ్యాంగాన్ని ఇప్పటివరకు 106 సార్లు సవరించుకున్నాం. అధికార అనధికార ఉన్నతస్థాయి సమావేశాలు లక్షలాది రూపాయలు వెచ్చించి స్టార్ హోటల్లో నిర్వహిస్తున్నారు. రాజకీయ నాయకుల బహిరంగ సభలకు ఖర్చులు వరదలాగా ఉంటుంది. ప్రారంభోత్సవాలకు శంకుస్థాపనలకు కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారు. దేశంలో నిధుల కొరత వలన పరిపాలనలో భాగస్వామ్యులైన ఉద్యోగుల జీతభత్యాలు పెన్షన్ పెంచడం లేదని పలుమార్లు ప్రభుత్వం తరపున తెలియచేయడం జరుగుతున్నది. కానీ ప్రజాప్రతినిధులు ఉన్నతాధికారులు జీతభత్యాలు ఎప్పటికప్పుడు పెరుగుతూనే ఉన్నాయి. కాలానుగుణంగా బొగ్గు ఉత్పత్తిలో భాగంగా మార్కెట్ పోటీలు తట్టుకునేందుకు రక్షణ భద్రతా పరంగా గనులలో కంప్యూటర్ ఆధారిత అత్యాధునిక యంత్రాలు ప్రవేశపెడుతున్నారు. కానీ పదవి విరమణ చేసిన రోజున పెన్షన్ ఎంత నిర్ణయించబడిందో అంతే జీవితాంతం ఇస్తున్నారు. పెన్షన్ పెంపుదల కోసం ఆధునికత చూపకపోవడం వలన దేశవ్యాప్తంగా దాదాపు ఆరు లక్షల రిటైర్డ్ ఉద్యోగులు దుర్భర జీవితం గడుపుతున్నారు. దేశానికి విద్యుత్ కాంతులు, ఇంధనం అందించిన వారు ప్రస్తుతం మాడిపోయిన విద్యుత్ బల్బు స్థితిని జీవిత చరమాంకంలో ఎదుర్కొంటున్నారు. దేశంలో ఏ రంగానికైనా నిధుల కొరత అసలు లేదనిపిస్తుంది. కానీ బొగ్గు గని ఉద్యోగులకు పెన్షన్ పెంపుదలకు నిధులు కొరత ఉంటుంది. సమాజంలోని అన్ని వర్గాలు బొగ్గు రిటైర్డ్ ఉద్యోగుల అత్యల్ప పెన్షన్ పథకం గురించి చర్చించి తగు రీతిగా సవరించుటకు కరవు భత్యం, ఉచిత అపరిమిత వైద్య సౌకర్యాలు అమలు చేయడానికి తోడ్పడాలని ఆవేదనతో వేడుకుంటున్నారు. ●

# శరణార్థులకు ఆశ్రయం కల్పించాలి

జె.మోహన్‌రావు

ఇండోనేషియాలో రోహింగ్యాలకు రక్షణకరవు డిసెంబరు 27వ తేదీ నాడు మయన్మార్‌కు చెందిన వందలాది మంది రోహింగ్యా శరణార్థులు ఇండోనేషియాలోని బండా అచే నగరంలో ఉన్న కన్వెన్షన్ సెంటర్‌పై పెద్ద సంఖ్యలో ఆ దేశ విద్యార్థులు దాడి చేశారు. వారిని బహిష్కరించాలని డిమాండ్ చేశారు. చాలా మంది రోహింగ్యాలు భవనం పెద్ద బేస్మెంట్ స్థలంలోకి పరిగెత్తారు. రోహింగ్యా పురుషులు, మహిళలు, పిల్లలు గుంపులు గుంపులుగా నేలపై కూర్చుని భయంతో ఏడుస్తున్నారు. పోలీసుల వలయాన్ని బద్దలు కొట్టి, బలవంతంగా 137 మంది శరణార్థులను రెండు ట్రక్కులపై ఎక్కించి, వారిని బండా ఆచేలోని మరొక ప్రదేశానికి తరలించారు. ఈ సంఘటనల శరణార్థులను దిగ్భ్రాంతికి గురిచేసింది అని యుయన్‌హెచ్‌సిఆర్ (ఐక్యరాజ్యసమితి హై కమిషనర్) తెలిపింది. శరణార్థుల కోసం ఐక్యరాజ్య సమితి హై కమిషన్ అనేది ఐక్యరాజ్య సమితి శరణార్థ ఏజెన్సీ. ఇది శరణార్థులను రక్షించడానికి, ప్రపంచవ్యాప్తంగా ఉన్న శరణార్థుల సమస్యలను పరిష్కరించడానికి, శరణార్థుల హక్కులు, శ్రేయస్సును కాపాడే సంస్థ. యు.యన్.హెచ్.సి.ఆర్ ప్రకారం రోహింగ్యాలు ఒక ముస్లిం జాతి మైనారిటీ సమూహం, వీరు ప్రధానంగా బౌద్ధ మయన్మార్‌లో శతాబ్దాలుగా నివసిస్తున్నారు. దీనిని గతంలో బర్మా అని పిలుస్తారు. అనేక తరాలుగా మయన్మార్‌లో నివసిస్తున్నప్పటికీ, రోహింగ్యాలను అధికారిక జాతిగా గుర్తించలేదు. 1982 నుండి పౌరసత్వం నిరాకరించబడింది. తద్వారా వారు ప్రపంచంలోనే అతిపెద్ద దేశంలోని జనాభాగా ఉన్నారు. రోహింగ్యాలు మయన్మార్‌లో దశాబ్దాలుగా హింస, వివక్ష, పీడనాన్ని ఎదుర్కొంటున్నారు. మయన్మార్‌లోని రఖైన్ స్టేట్‌లో భారీ హింసాకాండ చెలరేగడంతో 7,42,000 మందికిపైగా బంగ్లాదేశ్‌లో ఆశ్రయం పొందవలసి వచ్చింది. వారిలో సగం మంది పిల్లలు ఉన్నారు. తర్వాత వారి అతిపెద్ద వలస ఆగస్టు 2017లో ప్రారంభమైంది. 1990ల నుండి ఒక మిలియన్ కంటే ఎక్కువ మంది రోహింగ్యా శరణార్థులు మయన్మార్‌లో హింస వలన అక్కడ నుండి పారిపోయారు. ఇప్పుడు 9,60,000 కంటే ఎక్కువ మంది రోహింగ్యా శరణార్థులు బంగ్లాదేశ్‌లో నివసిస్తున్నారు. వీరిలో ఎక్కువ మంది బంగ్లాదేశ్‌లోని బజార్ ప్రాంతంలోని కుటుపలాంగ్, ప్రపంచంలోనే అతిపెద్ద, అత్యంత జనసాంద్రత కలిగిన శరణార్థి శిబిరాల్లో తలదాచుకుంటు న్నారు. బంగ్లాదేశ్‌లోని రోహింగ్యా శరణార్థులలో సగానికి పైగా (52 శాతం) పిల్లలు కాగా, 51శాతం మంది మహి ళలు, బాలికలు ఉన్నారు. కాక్స్ బజార్ ప్రాంతంలోని మొత్తం జనాభాలో మూడింట ఒక వంతు మంది శరణా ర్థులే. 2021 నుండి కాక్స్



బజార్‌లోని 33 శిబిరాల రద్దీని తగ్గించడానికి దాదాపు 30వేల మంది శరణార్థులను థాయి లాండ్ 92వేలమంది, భారతదేశం 21వేల మంది ఇతర పొరుగు దేశాలలో కూడా ఆశ్రయం పొందారు. తక్కువ సంఖ్యలో ఇండోనేషియా, నేపాల్, ప్రాంతంలోని ఇతర దేశాలలో స్థిరపడ్డారు. మయన్మార్ అంతటా సాయుధ ఘర్షణలు వలన ఫిబ్రవరి 2021 నుండి 1.5 మిలియన్ల అంతర్గతంగా స్థానభ్రంశం చెందారు. బంగ్లాదేశ్‌లో వర్షాకాలం ప్రతి సంవత్సరం జూన్ నుండి అక్టోబర్ వరకు ఉంటుంది. దీని వలన బంగ్లాదేశ్‌కు భారీ వర్షపాతం, బలమైన గాలులను తెస్తుంది. వరదలు, కొండచరియలు విరిగిపడే ప్రమాదాన్ని పెంచుతుంది. బంగ్లాదేశ్‌లోని లక్షలాది మంది రోహింగ్యాలు కొండచరియలు విరిగిపడే అవకాశం ఉన్న ప్రాంతాలలో నిర్మించిన వెదురు, టార్ప్‌తో చేసిన నాసిరకం షెల్టర్లలో ఆశ్రయం పొందుతున్నారు. మే 2023లో మోచా తుఫాను బంగ్లాదేశ్, మయన్మార్‌లను తాకింది. ఇది ఇటీవలి సంవత్సరాలలో ఈ ప్రాంతాన్ని తాకిన అత్యంత తీవ్రమైన తుఫాను,ఇది విస్తృతమైన విధ్వంసానికి కారణమైంది. బంగ్లాదేశ్, మయన్మార్ అంతటా ఇళ్లు, మౌలిక సదుపాయాలు, మిలియన్ల మంది ప్రజలపై మోచా తుఫాను వినాశకరమైన ప్రభావాన్ని చూపింది. తుఫాను బంగ్లాదేశ్‌లో 9,30,000 మంది రోహింగ్యా శరణార్థులతోసహా 2.3 మిలియన్ల మందిని ప్రభావితం చేసింది. యు.యన్.హెచ్.సి.ఆర్ (శరణార్థుల కోసం ఐక్యరాజ్యసమితి హై కమిషనర్ దాని భాగస్వాములు అత్యవసర ఆశ్రయం) స్వచ్ఛమైన తాగునీరు, ఆహార సరఫరా, ఆరోగ్యం, పారిశుధ్య సౌకర్యాలను కల్పిస్తుంది. రోహింగ్యా శరణార్థులకు చట్టపరమైన హోదా, జీవనోపాధి అవకాశాలు లేని కారణాన వారు పూర్తిగా మానవతా సహాయంపై ఆధారపడతారు. యు.యన్.హెచ్.సి.ఆర్ కార్యకలాపాలలో శరణార్థులను నమోదుచేయడం,రక్షణ, న్యాయ సహాయం అందించడం, లింగ, ఆధారిత హింసను నిరోధించడం,తగిన ఆశ్రయం,ఆరోగ్య సంరక్షణ, పారిశుధ్యం,విద్య, నైపుణ్యాల అభివృద్ధికి మద్దతు ఇవ్వడం, అలాగే జీవనోపాధి అవకాశాలు,అవసరమైన చోటప్రాణాలను రక్షించే సహాయక వస్తువులను పంపిణీచేయడం వంటివి ఉన్నాయి. ఇది వారి స్వచ్ఛంద స్వదేశానికి వెళ్లడంపై రాజకీయ చర్చలను కొనసాగిస్తోంది. వందల వేలమంది రోహింగ్యా శరణార్థులకు ప్రాణాలను కాపాడే మానవతా సహాయాన్ని అందిస్తోంది. భారతదేశంలో వలసలు పెరిగిపోతున్నాయి. వలసల కారణంగా ఎన్నో ఇబ్బందులు ప్రజలు ఎదుర్కొంటున్నారు. జనాభా పెరుగుదల కారణంగా వాతావరణం కాలుష్యం కావడం జరుగుతుంది. ఆహార కొరత ఏర్పడడం, ఇతర అనేక సమస్యలు ఉత్పన్నమవుతాయి. వలస వచ్చే వారికి కొద్ది వారి జీవన ప్రమాణాలు మెరుగుపడేవరకు వారికి అన్ని విధాల ఆర్థిక సహాయం అందించి వారిని ఆదుకోవాలి. కానీ ఎప్పటికీ ఇక్కడే స్థిరనివాసం ఏర్పర్చుకోకుండా చూడాలి. అన్ని మతస్తులను గౌరవించడం భారతదేశంలోనే ఉంది. భారతీయులకు ఎటువంటి లోటులేకుండా వలస వచ్చిన వారికి కూడా అన్ని విధాల సౌకర్యాలు కల్పించాలి. గౌరవప్రదమైన రాబడి సాధ్యమయ్యేవరకు, బంగ్లాదేశ్, రోహింగ్యా శరణార్థులు సురక్షితంగాజీవించగలరని నిర్ధారించడానికి వారికి స్థిరమైన తగిన ఆర్థిక సహాయం అవసరం. ●

# విజయవాడ వార్త

## మాటతప్పని సిఎం జగన్ : ఎమ్మెల్యే 'మొండితోక'

కంచికచర్ల జనవరి 4 ప్రభాత వార్త : ఎన్నికల్లో ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డినని నందిగామ శాసన సభ్యులు డాక్టరు మొండితోక జగన్ మోహనరావు తెలిపారు. కంచికచర్ల మండల పరిషత్ కార్యాలయంలో యంపిడిఓ శిల్ప అధ్యక్షతలో ఏర్పాటు చేసిన వైయస్ ఆర్ పింఛన్ కానుక పెంపు కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య



అతిధి నందిగామ శాసన సభ్యులు డాక్టారు మొండితోక జగన్ మోహనరావు విచ్చేశారు. ఈ సందర్భంగా తొలుత పెరిగిన రూ.3000 లు పెరిగిన పింఛన్లను ఎమ్మెల్యే చేతులతో ఆయా లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి వైయస్ జగన్ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలు దేశంలోనే ఆదర్శంగా నిలిచాయన్నారు. ఇచ్చిన మాట ప్రకారం పింఛను మొత్తాన్ని పెంచుతూ రూ.3000లు చేసి ఇచ్చిన మాట నిలుపుకున్న ఘనత జగనన్నకే దక్కిందన్నారు. గతంలో పింఛన్లు కావాలంటే టీడీపీ నాయకుల ఇళ్ల చుట్టూ, కార్యాలయాల చుట్టూ రోజుల తరబడి తిరిగిన వారు కనికరించే వారు కాదని ఎమ్మెల్యే అన్నారు. నేడు జగనన్న ఇంటి గుమ్మం వద్దకే సంక్షేమ పథకాలు అందివ్వేలా వాలంటీర్ వ్యవస్థను తీసుకువచ్చారన్నారు. జగనన్న పేదల సంక్షేమం అభివృద్ధికి అధికా ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎమ్మెల్యే తెలియజేశారు. నియోజక వర్గ పరిధిలో 639 నూతనంగా పింఛన్లు మంజూరైనట్లు ఒక్క కంచికచర్ల మండలానికి 137 కొత్త పింఛన్లు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే సభా పూర్వకంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వేల్పుల సునీత శ్రీనివాసరావు, యంపిపి మలక్ బషీర్, జడ్పిటిసి సభ్యురాలు వేల్పుల ప్రశాంతి, ఉపసర్పంచ్ వేమ సురేష్ బాబు, పీఏసీఎస్ అధ్యక్షులు కాలవ పెద్దబాబు, ప్రజాప్రతినిధులతో పాటు వైయస్ఆర్ సిపీ నాయకులతో తదితరులు పాల్గొన్నారు.

చందర్లపాడు: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నూతనంగా మంజూరైన పింఛన్లను ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో అన్ని రకాల పింఛన్లు 10,214 వుండగా నూతనంగా 125 పింఛన్లు మంజూరైనట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతి నిధులు, అధికారు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీని కలిసిన మెప్మా సిబ్బంది



నందిగామ జనవరి 4 ప్రభాత వార్త : పట్టణంలో వైయస్ఆర్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్‌ను నందిగామ పటణ మెప్మా సిబ్బందితో ద్వాక్రా మహిళలు మర్యాదపూర్వకంగా కలిసి వారికి పుష్పగుచ్ఛాలతో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ వారితో మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరం మీ అందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షిస్తున్నట్లు వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెప్మా సీవోలు, మెప్మా సిబ్బంది, ద్వాక్రామహిళలలు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి : మాజీ ఎమ్మెల్యే తంగిరా సౌమ్య

నందిగామ జనవరి 4 ప్రభాత వార్త : నందిగామ మున్సిపల్ కార్యాలయం ఎదురుగా మున్సిపల్ కార్మికులు 10 రోజుల నుంచి సమ్మె చేస్తున్నారు. వీరి సమ్మెకు మద్దతుగా దేశం నాయకులతో పాటు కౌన్సిలర్లు కలిసి మాజీ ఎమ్మెల్యే తంగిరా సౌమ్య సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మున్సిపల్ కార్మికులనుద్దేశించి మాట్లాడుతూ పారిశుద్ధ కార్మికులు మన జీవితంలో ఒక



భాగమేనని వారు ఒక్కరోజు పనిచేయకపోయిన ఎక్కడికక్కడే పారిశుద్ధం లోపించి పటణం అంతా మురికి, చెత్తాచెదారంతో నిండిపోతుందన్నారు. ఏ వ్యక్తి ఆసక్తి సూపనటువంటి పనులను అంటే చెత్తను తీసివేయడం, దుర్గంధాన్ని తొలగించడం వంటి పనులను పారిశుద్ధ కార్మికులు చేస్తారిని నిజంగా వారికి పాదాబివందనాలు చేయవచ్చన్నారు. గత 10 రోజుల నుంచి వారి హక్కుల కోసం కుటుంబాలను వదిని నడిరోడ్డుపై సమ్మె చేస్తుంటే ఈ ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు లేదని మాజీ ఎమ్మెల్యే ప్రశ్నించారు. గత తెలుగు దేశం హయాములో ఈ విధంగా సమ్మెలు జరిగితే పిలిచి మాట్లాడి వారి డిమాడ్లను పరిష్కరించామన్నారు. గత 10 రోజుల నుంచి మున్సిపల్ కార్మికులకు పండగలు, వేతనాలు లేవు వారు చాలా దుర్భరమైన జీవితాలు వెలదీస్తుందన్నారు. వారి జీవనోపాధికోసం ఈ రోజు తెలుగు దేశం పార్టీ మున్సిపల్ కార్మికులకు నిత్యవసర సరుకుల కిట్లను అందజేయడం జరిగినది. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మున్సిపల్ కార్మికుల డిమాండలను పరిష్కరించాలని దేశం నాయకులతో కలిసీ మాజీ ఎమ్మెల్యే తంగిరాల స్వామ్య డిమాండ్ చేశారు.

## సంజీవరావు కుటుంబాన్ని ఆదుకున్న పలువురు దాతలు


కంచికచర్ల జనవరి 4 ప్రభాత వార్త : పేరకలపాడు గ్రామంలో ఏపూరి మాణిక్యం కుమారుడు సంజీవరావు ఏడిదిన్నర క్రిందట కంచికచర్లలో జరిగిన బైక్ ప్రమాదంలో అతనికి స్పైనల్ కార్డ్ సర్జరీ జరిగినది. డాక్టర్లు శస్త్ర చికిత్స జరిగినప్పుడు ఇకమీదట సంజీవరావు పూర్వంలాగా నడవకపోవచ్చు అని చెప్పారు. కానీ నేనే ప్రయత్నిస్తే ఏదైనా సాధించవచ్చు అని తెలుగు దేశం నాయకులు కేశినేని చిన్ని, అలాగే సోషల్ మీడియా ద్వారా సంజీవరావు పరిస్థితిని వివరిస్తూ పెట్టిన పోస్టులకు గాను కొంత మంది వ్యక్తులు వారికి తోచినంత సహాయ సహకారాలు అందించడం జరిగిందన్నారు. ఇన్నర్ విల్ విజయవాడ మిడ్ టౌన్ అధ్యక్షులు హరితా ఛౌదరీ సంప్రదించగా వారు ముందుకు వచ్చి సుమారు 25 వేల రూపాయలు విలువగల ప్లింట్స్‌ను ఇనర్ వీల్ సభ్యురాలు అయిన ప్రకాష్ ఆర్ట్స్ అధినేత సుబ్బారావు వారి సతీమణి పుష్పలత ఉచితంగా అందించడం జరిగినది.



ఇంకా 6నెలలు కంటిన్యూగా ఫిజియోథెరపీ చేయగలిగితే వాకర్ సహాయంతో సంజీవరావు నడవగలడని ఫిజియోథెరపీ ఒక ఆరు నెలలు చేయడానికి దాతలు ముందుకు వచ్చి సహాయం చేయగలిగితే సంజీవరావు త్వరగా కొలుకునే అవకాశం వుందని అన్నారు. ఈ సహాయం చేసిన దతలైన ఇన్‌విల్ విజయవాడ మిడ్ టౌన్ సభ్యులు చావ రమాదేవి, ఇన్నర్ విల్ ఎడిటర్ కట్టా సరిత వీరు అందరికి గ్రామస్తులు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. సంజీవరావు నడవటినికి ఇంతటలు అందించిన గ్రామ సర్పంచ్ మన్నె సాత్వికకు సంజీవరావు, తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

## చాట్రాయి తహాశీల్దార్ విశ్వనాధరావు గుండెపోటుతో మృతి

ఎ కొండూరు, జనవరి 4, ప్రభాతవార్త :ఏలూరు జిల్లా చాట్రాయి మండల తహసీల్దార్‌గా పనిచేస్తున్న చిట్టిపోతుల విశ్వనాథరావు-54 గురువారం తెల్లవారుఝామున గుండెపోటుతో విస్సన్నపేటలో మృతి చెందారు. విశ్వనాధరావు స్వగ్రామం ఎన్టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం కంభంపాడు గ్రామం ఎ కొండూరు మండల తహశీల్దార్‌గా విశ్వనాధరావు గతంలో పనిచేశారు. విశ్వనాథరావు అకాలమృతి పట్ల తిరువూరు ఎమ్మెల్యే పిఎస్ దద్దనాల రాంబాబుతో పాటు మాజీ సర్పంచ్ గంధం వెంకన్న చౌదరి, మాజీ ఎంపిటిసి మెంబర్ చిట్టిపోతుల రామకృష్ణ (సిపాయి) తదితరులు ఆయన పార్ధివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మృతుడు తహశీల్దార్ విశ్వనాథరావుకు భార్య ఇద్దరు సంతానం కుమార్తె యుఎస్‌ఎలో ఉండడం వల్ల అంత్యక్రియలు శుక్రవారం నిర్వహించనున్నట్లు మాజీ ఎంపిటిసి బంధువు సిపాయి తెలిపారు.



## ఎన్‌టిఆర్ జిల్లా బిసి సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా వెంకట్



ఎ కొండూరు, జనవరి 4, ప్రభాతవార్త : ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం రేపూడి గ్రామానికి చెందిన బత్తుల వెంకట నర్సయ్య (వెంకట్) ఎన్‌టిఆర్ జిల్లా బిసి సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎంపికయ్యారు. విజయవాడలోని ఐలాపురం హోటల్లో 139 బిసి సంఘాల సమావేశంలో జాతీయ బిసి సంక్షేమ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎన్ మారేష్ ముఖ్య అతిథులుగా పాల్గొని బత్తుల వెంకట నర్సయ్యకు నియామకపు పత్రం అందజేసినట్లు వెంకట్ గురువారం ఎ కొండూరులో మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా వెంకట్ ఆర్ కృష్ణయ్యకు డాక్టర్ మారేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసి మెంబర్లు కృష్ణయ్యకు డాక్టర్ మారేష్‌కు హర్షం ప్రకటించారు.

## 'మహానాడు' వెబ్‌సైట్ ఆవిష్కరణ



అమరావతి, జనవరి 4, ప్రభాతవార్త ప్రతినిధి: వినుకొండకు చెందిన పారిశ్రామికవేత్త బోడేపూడి సుబ్బారావు సారధ్యంలో రూపొందిన మహానాడు అనే మీడియా వెబ్‌సైట్‌ను టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు గురువారం రాత్రి ఆవిష్కరించారు. ప్రజల సమస్యలను వెలుగులోఇ తేవటంలో , ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి పరిష్కారంచూపటంలో డిజిటల్‌మీడియా అయిన మహానాడు వెబ్‌సైట్ పనిచేయాలి చంద్రబాబు ఆకాంక్షించార.

## సాంఘీక బహిష్కరణ బాధితులకు చట్టప్రకారం న్యాయం చేయాలి

గుంటూరు. జనవరి 4,ప్రభాతవార్త : ఎస్సీ,ఎస్టీ చట్టాన్ని నీరుకారుస్తూ దళిత బాధితులకు జీవోల అమలును నిర్లక్ష్యం చేస్తూ దళిత నాయకులపై ఉపా చట్టం కింద కేసులు పెడుతున్న జిల్లాకలెక్టర్‌ను తక్షణమే బదిలీ చేసి సాంఘీక బహిష్కరణ బాధితులకు న్యాయం చేయాలని కోరుతూ పెదగొట్టిపాడు,అంబేద్కర్ ఇద్యా మహానగర్,కొర్నేపాడు,యనమదల,పత్తిపాడు గ్రామాలకు చెందిన




అత్యాచార బాధిత దళిత మహిళలు గుంటూరు మార్కెట్ సెంటర్ నుండి స్టాల్ గర్ల్స్ హైస్కూల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2018దాడితోపాటు సాంఘీక బహిష్కరణకు గురైన పెదగొట్టిపాడు ఎసీ స్ల సంఘటనలో కోర్టు ప్రమేయంతో ఎసీ స్,ఎస్టీ చట్టం కేసు నమోదైతే ఆకేసులో విచారణ పూర్తికాకుండానే కోర్టుల విచారణ పూర్తికాక మునుపే జిల్లా కలెక్టర్ కోర్ట్ ప్రొసిజర్‌కు వ్యతిరేకంగా సమాంతర విచారణ జరిపి సాంఘీక బహిష్కరణ జరగేలేదంటూ బాధితులకు లేఖలో రాయటం అన్యాయమని పేర్కొన్నారు.ఇది అధికారం దుర్వినియోగానికి పాల్పడినట్లు అవుతుందని బాధిత నాయకులు విమర్శించారు.హైకోర్టు గ్రామాని న్ రూల్ నెంబర్ 12ప్రకారం సందర్శించి బాధితులు చెప్పేదాని న్ పరిగణనలోనికి తీసుకొని జీవో 95ప్రకారం చర్యలు తీసుకోవాలనే కోర్టు ఆదేశానికి వ్యతిరేకంగా విచారణ జరిపి బాధితులకు అన్యాయం చేశారని బాధ్యత కమిటీ నాయకులు ఆరోపించారు.కార్యక్రమంలో బాధిత కమటీ నాయకులు బూసి మౌనిక,కొచ్చర్ల మార్తమ్మ,బూసి జ్ఞానమ్మ,బేతపూడి భారతి,చింతలపూడి విజయమ్మ,తదితర బాధిత మహిళలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## పౌరాణిక కళాకారుల సాంస్కృతిక సంక్షేమ సంఘం వార్షికోత్సవం

గుంటూరు కల్చరల్, జనవరి 4,ప్రభాతవార్త : స్థానిక శ్రీవేంకటేశ్వర విజ్ఞానమందిరం వేదిక పౌరాణిక కళాకారుల సాంస్కృతిక సంక్షేమ సంఘం 27వ వార్షికోత్సవాలు జనవరి 6,7 తేదీల్లో రెండురోజులపాటు ప్రాచుర్యం పొందిన అనేక పౌరాణిక పద్యనాటకాలు నిర్వహించనున్నట్లు సంస్థ



అధ్యక్షులు నలక శ్రీనివాసరావు మందిరంలో జరిగిన సమావేశంలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామాంజనేయ యుద్ధం,భవాని శ్రీను,శ్రీకృష్ణరాయభారం,బాలనాగమ్మ, గయోపాఖ్యానం,సత్యహరిశ్చంద్ర వంటి అనేక పౌరాణిక పద్యనాటకాల ప్రదర్శనలు ఉచితంగా నిర్వహిస్తున్నామన్నారు.కళాకారులు,నాటకాభిమానులు ప్రతి ఒక్కరూ పాల్గొని ప్రదర్శనలు వీక్షించి కళాకారులకు ఆశీస్సులందించాలని కోరారు.సమావేశంలో సంస్థ గౌరవాధ్యక్షులు చెన్నుపాటి కృష్ణారావు,ఆర్గనైజింగ్ కార్యదర్శి సనిశెట్టి సాంబశివరావు,తన్నీరు దానరావు,బండి శ్రీకాంత్,మురుగు సూరినారాయణ,తన్నీరు రమణ,తోట శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా (ఆడుదాం ఆంధ్రా' క్రీడలు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జనవరి 4,ప్రభాతవార్త : వర్సిటీలో ఆడుదాం ఆంధ్ర క్రీడలు ఉత్సాహంగా జరుగుతున్నాయి.రెండోరోజు ఆరు కళాశాలలకు వేర్వేరుగా వివిధ పోటీలను నిర్వహించినట్లు ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ప్రొఫెసర్ పి.జాన్సన్ తెలిపారు.



--పలితాల వివరాలు :

--పురుషుల విభాగంలో వాలీబాల్ లో సైన్స్ కళాశాల కెమిస్ట్రీ,ఆర్ట్స్ కళాశాల కామర్స్,ఆర్కిటెక్చర్ కళాశాల సెకండ్‌ఇయర్,ఫార్మసీ కళాశాల ఫోర్త్ ఇయర్ విద్యార్థులు విజేతలుగా నిలిచారు.

--మహిళల కేటగిరిలో త్రోబాల్ పోటీల్లో ఫార్మసీ కళాశాల నాల్గవ సంవత్సరం విద్యార్థులు,ఆర్కిటెక్చర్ కళాశాల్లో నాల్గవ సంవత్సరం విద్యార్థులు,ఇంజనీరింగ్ కళాశాల్లో కంప్యూటర్ సైన్స్ విభాగం విద్యార్థులు విజేతలుగా నిలిచినట్లు జాన్సన్ తెలిపారు.

## దినదినాభివృద్ధిలో 'దూరవిద్యా' కేంద్రం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జనవరి 4,ప్రభాతవార్త : ఏఎన్‌యు దూరవిద్యా కేంద్రం దినదినాభివృద్ధి చెందుతుందని అందుకు ఇక్కడ చదివిన విద్యార్థులు బ్రాండ్ అంబాసిడర్లుగా నిలుస్తున్నారని రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.కరుణ అన్నారు.గురువారం ఓరియంటేషన్ స్కిల్స్ పై వర్క్‌షాప్ నిర్వహించారు.2022అకడమిక్,2023క్యాలెండర్ విద్యా సంవత్సరాల్లో ప్రవేశాలు పొందిన తూర్పుగోదావరి,విశాఖపట్టణం,విజయనగరం,శ్రీకాకుళం జిల్లాలకు చెందిన విద్యార్థులకు అవగాహన కల్పించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పాల్గొన్న ప్రొఫెసర్ కరుణ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.దూరవిద్యా కేంద్రంలో చదివిన విద్యార్థులకు రెగ్యులర్ విధానంలో చదివిన విద్యార్థులకు ఎటువంటి వ్యత్యాసం ఉండదన్నారు.దూరవిద్యలో చదివినవారు ఉన్నత విద్యను,ఉద్యోగ అవకాశాలను




పొందటానికి మెరుగైన అవకాశాలు ఉన్నాయని స్పష్టంచేశారు.విద్యార్థులు అవకాశాలు అందిపుచ్చుకోవడానికి కమ్యూనికేషన్ ఎంప్లాయిబిలిటి స్కిల్స్ ని పెంపొందించుకోవాలని సూచించారు.కార్యక్రమానికి అధ్యక్షత వహించిన దూరవిద్య కేంద్రం డైరెక్టర్ డాక్టర్ బట్టు నాగరాజు మాట్లాడుతూ దూరవిద్యలో విద్యార్థులకు అందిస్తున్న సేవలను వివరించారు.విద్యార్థుల సమస్యలను ఏర్పడినప్పుడు పరిష్కరించి వారికి అవసరమైన సర్టిఫికేట్లు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు.పరీక్షల విభాగం కోఆర్డినేటర్ డాక్టర్ కే.సోమశేఖర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న జాతీయ విద్యావిధానం 2020ప్రకారం దూరవిద్య,రెగ్యులర్ విద్యార్థుల డిగ్రీలకు వ్యత్యాసం లేదని,దూరవిద్య డిగ్రీలతో న్యాయస్థానాల్లోనూ,సివిల్ సరి వ్సెస్‌లోనూ ఉద్యోగాలు పొంది ఉన్నతంగా రాణిస్తున్నవారు కూడా ఉన్నారని తెలిపారు.డిగ్రీ అనేది అందరికి ఉంటుందని దాన్ని సక్రమంగా నైపుణ్యాలతో మెరుగుపరచుకుంటే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలిపారు.ఈ సమావేశంలో వక్తలుగా పాల్గొన్న డాక్టర్ తౌసిఫ్ అహ్మద్ డాక్టర్ పుణ్యశేఖర్‌లు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ఉద్యోగాలను సంపాదించాలంటే నైపుణ్యాలను పెంపొందించుకోవాలని తద్వారా పోటీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించడానికి,ఇతర ప్రైవేటు,కార్పొరేట్ రంగాల్లో ఉద్యోగం సాధించి ఉన్నతంగా రాణించడానికి మెరుగైన అవకాశాలు ఉంటాయని పేర్కొన్నారు.అందుకు గాను సామాజిక మాధ్యమాలైన లింక్‌డిన్ లాంటి మాధ్యమాలను ఉపయోగించుకొని ప్రపంచలో ఉన్నత అవకాశాలను మారుమూల గ్రామాల్లో నుంచి కూడా అందిపుచ్చుకోవాలని సూచించారు.కార్యక్రమంలో అకడమిక్ కౌన్సిలర్స్,దూరవిద్య కేంద్రం,సిబ్బంది పాల్గొన్నారు.

## ఫూలే సంస్కరణలపై విస్తృత పరిశోధనలు జరగాలి

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జనవరి 4,ప్రభాతవార్త : మహాత్మా జ్యోతిరావు ఫూలే సంఘ సంస్కరణలపై విస్తృత పరిశోధనలు జరగాలని ప్రొఫెసర్ పి.వరప్రసాదమూర్తి సూచించారు.వర్సిటీలోని మహాత్మా జ్యోతిరావు ఫూలే అధ్యాయన కేంద్రం ఆధ్వర్యంలో యుజిసి సహకారంతో జరుగుతున్న రెండురోజుల జాతీయ సదస్సు గురువారంతో ముగిసింది.ముగింపు కార్యక్రమానికి సదస్సు డైరెక్టర్ ప్రొఫెసర్ ఎం.త్రిమూర్తిరావు అధ్యక్షత వహించారు.ముఖ్యఅతిధిగా పాల్గొన్న రెక్టార్ వరప్రసాదమూర్తి మాట్లాడుతూ సత్యశోధక్ సమాజ ఆశయాలను ఫూలే వారసులుగా మనం కొనసాగిం చాలని పిలుపునిచ్చారు. ముఖ్యప్రసంగికులుగా పాల్గొన్న సావిత్రిబాయి ఫూలే ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ గూడూరు సీతామహాలక్ష్మీ మాట్లాడుతూ నేటి మహిళలు సావిత్రిబాయిని ఆదర్శంగా తీసుకొన్ని అన్ని రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు.ఫూలే జీవిత చరిత్రకు సంబంధించి సావిత్రిబాయి ఫూలే త్యాగ ఫలాలు గురించి సత్యసోదక్ సమాజం,సామాజిక పరిణామాల మీద పరిశోధనలు రావాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని పేర్కొన్నారు. డైరెక్టర్ ప్రొఫెసర్ అబ్దుల్ నూర్‌భాషా,ఎస్‌కెడి యూనివర్సిటీ ప్రొఫెసర్ జి.వి.రమణ పద్మావతి మహిళా యూనివర్సిటీ ప్రొఫెసర్ తులసీ కేరళలోని ఏసిటీ అకాడమీ డైరెక్టర్ ప్రొఫెసర్ సౌదామిని హైకోర్టు న్యాయవాది వై కోటేశ్వరరావు,ప్రొఫెసర్ అశోక్‌కుమార్, ప్రొఫెసర్ మధు బాబులు మాట్లాడారు.

## 'సాంప్రదాయ నిర్మాణ పద్ధతులు'

విజయవాడ, జనవరి 4, ప్రభాతవార్త :కాంక్రీట్ పరికరాల తయారీలో భారతదేశపు అగ్రగామి సంస్థ అజాక్స్ ఇంజనీరింగ్ 3డి కాంక్రీట్ ప్రింటింగ్ మెషీన్‌ను ప్రారంభించడంతో త్రీడి కాంక్రీట్ ప్రింటింగ్ టెక్నాలజీలోకి ప్రవేశిస్తున్నట్లు ప్రకటించి, 3 రోజుల్లో 350 చదరపు మీటర్ల ఇంటిని నిర్మించడం ద్వారా సాంకేతికతను ప్రదర్శించింది. సాంప్రదాయ నిర్మాణ పద్ధతుల్లో ఇంటిని నిర్మించడానికి నెలల తరబడి డిమాండ్ చేస్తున్న సమయంలో అజాక్స్ త్రీడి కాంక్రీట్ ప్రింటింగ్ టెక్నాలజీతో అందిస్తుందని తెలిపారు.

## హామీ పథకం రిజిస్టర్లు జాబ్ కార్డులను అప్‌డేట్ చేయాలి

ఎ కొండూరు, జనవరి 4, ప్రభాతవార్త



: ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం కుమ్మరికుంట్ల గ్రామ సచివాలయం వద్ద విసన్నపేట క్లస్టర్ ఎంజిఎన్ఆర్ఇజిఎన్ . ఎవి డి కె పార్ధసారధి ఆధ్వర్యంలో ఉపాధి హామీ పథకం రికార్డులను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎపిడి పార్ధసారధి మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామల్లో సెవెన్ రిజిష్టర్లు జాబ్ కార్డులను అప్‌డేట్ చేయాలని ఉపాధి హామీ పథకం సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధి హామీ పథకం ఎంపివో జంపిన రామారావు, టెక్నికల్ అసిస్టెంట్ ఆర్.సురేష్, ఫీల్డ్ అసిస్టెంట్ బి.రామారావు పాల్గొన్నారు.

## ఈ-ఆటోరిక్షా ప్రారంభం



ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జనవరి 4,ప్రభాతవార్త : వర్సిటీ నూతనంగా కొనుగోలు చేసిన ఈ-ఆటోరిక్షాను వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పి.రాజశేఖర్ ప్రారంభించారు.పూర్తి బ్యాటరీతో నడిచే ఈ వాహనం ద్వారా గార్బేజ్ క్లీనింగ్ చేసేందుకు దీన్ని ఏర్పాటుచేశారు.సుమారు రూ.2లక్షలతో కొనుగోలు చేసిన ఈ వాహనం ద్వారా వేగవంతంగా పనులు చేసేవిధంగా చర్యలు తీసుకుంటున్నారు.కార్యక్రమంలో రెక్టార్ ప్రొఫెసర్ పి.వరప్రసాద్‌మూర్తి,రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.కరుణ,ఓఎస్‌డి డి.ప్రొఫెసర్ కె.సునీత,ఇంజనీర్ కుమార్ రాజా తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్తిపాటిని అఖండ మెజారిటీతో గెలిపించుకుంటాం : మహిళా కౌన్సిలర్లు

చిలకలూరిపేట,జనవరి4,ప్రభాతవార్త: మంగళగిరి టిడిపి కేంద్రకార్యాలయంలో గురువారం టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన టిడిపి కౌన్సిలర్లు, సర్పంచ్‌ల సమీక్షా సమావేశంలో చిలకలూరిపేట నుండి టిడిపి మహిళా కౌన్సిలర్లు హజరయ్యారు. ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రత్తిపాటి గెలుపే ధ్యేయంగా పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర చరిత్రలో రాని విధంగా అఖండ మెజారిటీలో ప్రత్తిపాటి గెలుస్తారని తెలిపారు. రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని నారా చంద్రబాబునాయుడు సిఎంగా రాబోతున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి కౌన్సిలర్లు పాములపాటి శివకుమారి, కొత్తకుమారి, కూనల ప్రమీల, లక్ష్మీతిరుమల, కంచర్ల కరుణ, జంగా సుజాత, రాయని హరిత తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ప్రత్తిపాటి ఫౌండేషన్ అన్నక్యాంటీన్ సేవలు

చిలకలూరిపేట,జనవరి4,ప్రభాతవార్త: పట్టణంలో ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నక్యాంటిన్ పేదలకు, అనాధలకు, కార్మికులకు, ఆకలితో అలమటించే అభాగ్యులకు కడుపునింపుతూ



పలువురి ప్రశంసలు అందుకుంటుంది. గురువారం కళ్యాణి సెంటర్‌లో నిర్వహించిన అన్నక్యాంటిన్ ద్వారా 648 మందికి మంచి రుచికరమైన భోజనం అందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు షేక్ కరీమ్, ఉమర్, ఖాజా, తిరుమలశెట్టి శ్రీనివాసరావు, జవ్వాజి బుచ్చిబాబు తదితరులు పాల్గొని తమ సేవలను అందించారు.

## కుల,మత,వర్గ వివక్షలేకుండా అర్హులందరికీ పెన్షన్లు :'మల్లెల'

చిలకలూరిపేట,జనవరి4,ప్రభాతవార్త: జగనన్న ప్రభుత్వంలో కల,మత,వర్గ పార్టీలకు అతీతంగా, అదేవిధంగా లంచాలు, వివక్ష, పక్షపాతానికి తావులేకుండా అర్హులందరికి ఫించన్లు అందిస్తున్నాయని వైసిపి సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు తెలిపారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో 3వేల రూపాయిలకు పెంచిని ఫించన్లు వృద్ధులకు



అయన పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో 11,424 మందికి రూ 3.45 కోట్లు, అదేవిధంగా చిలకలూరిపేట మండలంలో 8,568 మందికి పెన్షన్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పట్టణంలో 150మందికి కొత్తగా పెన్షన్లు మంజూరు అయినట్లు రాజేష్‌నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ కొలిశెట్టి శ్రీనివాసరావు, చిలకలూరిపేట ఎంపిడివో, మున్సిపల్ అధికారులు, చిలకలూరిపేట ఎంపిపి దేవినేని శంకరరావు, జడ్‌పిటిసి కోడె సుధారాణి, కొమరవల్లిపాడు సొసైటీ అధ్యక్షుడు కొండవీటి ఆంజనేయులు, పట్టణ పార్టీ అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్, మండలపార్టీ అధ్యక్షులు గుత్తా వేములయ్య, మైనారిటి సెల్ అధ్యక్షుడు బేరింగ్ మౌలాలి, పట్టణ మాజీ అధ్యక్షుడు ఏవిఎం సుభాని, కౌన్సిలర్లు చెమిటిగంటి పార్వతి, విల్సన్, మస్తాన్‌బీ, నసీమాబేగం, యడ్ల ఇందిర, రమణీబాయి, 8వ వార్డు ఇన్‌చార్జి తాళ్ల అంజిరెడ్డి, 38వ వార్డు ఇన్‌చార్జి యాదాల సుజాత తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా నాదెండ్ల మండలపరిషత్ కార్యాలయంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని సమన్వయకర్త రాజేష్‌నాయుడు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి కాట్రగడ్డ మస్తాన్‌రావు, యంపిపి తలతోటి రాణి, వైసిపి నాయకులు సింగారెడ్డి కోటిరెడ్డి, అల్లడి రవికుమార్, మద్దూరి కోటిరెడ్డి, వెంకటరెడ్డి, ఎడుకొండలు, రామకృష్ణ, బొల్లయ్య, సీతారామిరెడ్డి, లూర్దురెడ్డి, వెంకటరెడ్డి, యంపిడిఓ షేక్ జాకీర్‌హుస్సేన్, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## 27వ వార్డులో సిసి రోడ్డుకు శంకుస్థాపన



చిలకలూరిపేట,జనవరి4,ప్రభాతవార్త: పట్టణంలోని 27వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం నిదులతో 13లక్షలతో నిర్మించనున్న సిసిరోడ్లు, సిసి కాలువలకు గురువారం నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, వైస్ చైర్మన్ కొలిశెట్టి శ్రీనివాసరావు, వైసిపి కౌన్సిలర్లు అన్నపురెడ్డి, బేరింగ్ మౌలాలి, చెంబేటి భారతి, భక్షు మేస్త్రి, పట్టణ అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్, పార్టీ నాయకులు వెంగళరాయుడు, సైదావలి, ఈశ్వర్, రంగారావు, సత్యం, శివరామకృష్ణ, సతీష్, రంగయ్య, కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత భోజన క్యాంటీన్‌ను ప్రారంభించిన 'మల్లెల'

చిలకలూరిపేట,జనవరి4,ప్రభాతవార్త: పేదవాడి ఆకలితీర్చడమే లక్ష్యంగా వైసిపి పనిచేస్తుందని నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు అన్నారు. దీనికోసమే పట్టణంలోని కెబి రోడ్‌లో సుభాని నగర్ వద్ద గురువారం జగనన్న ఉచిత క్యాంటిన్‌ను రాజేష్‌నాయుడు ఎర్పాటుచేసి దానిని



ప్రారంభించారు. ముఖ్యమంత్రి జగనన్న స్ఫూర్తితో పేదల అభివృద్ధికి తనవంతుగా కృషిచేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ఉచిత క్యాంటిన్ సేవలను పేదలంతా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అద్యక్షుడు పఠాన్ తలహాఖాన్, మైనారిటిసెల్ అధ్యక్షుడు బేరింగ్‌మౌలాలి, పార్టీ నాయకులు వెంగళరాయుడు, ఎవియం సుభాని, నాగూర్‌వలి సైదావలి, బాజీ, పఠాన్ సుభాని, అమానుల్లా, నాసర్‌వలి, రామిశెట్టి శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా..

చిలకలూరిపేట,జనవరి4,ప్రభాతవార్త: మున్సిపల్ కార్మికుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషిచేస్తానని నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు అన్నారు. మున్సిపల్ పారిశుధ్య కార్మికులు మున్సిపల్ కార్యాలయం ఎదుట దర్నాచేస్తున్న సమయంలో




మున్సిపల్ కౌన్సిల్‌హాల్‌లో పెంచిన పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో ఉన్న రాజేష్‌నాయుడు పంపిణీ అనంతరం బైటకు వెళుతున్న సందర్భంలో మున్సిపల్ కార్మికుల దగ్గరకు వెళ్లి వారితో మాట్లాడారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపి వెళ్లిపోయారు. ధర్నా కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యదర్శి నాగబైరు సుబ్బాయమ్మ, ఏఐటియుసి వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు కె చెంచయ్య, కార్యదర్శి యోగయ్య, సిఐటియు నాయకులు పేరుబోయిన వెంకటేశ్వర్లు, ఏఐటియుసి నాయకులు పేలూరి రామారావు, దాసరి వరహలు, మహిళా సమాఖ్య ఏరియా కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల, సిపిఐ నాయకులు నాయుడు శివకుమార్, ఆవుల పోతురాజు, యూనియన్ నాయకులు పెద్దనాగేశ్వరరావు, అక్కులయ్య, జయరాం, బాలస్వామి, సురేష్, అంజయ్య, నారాయణ, మార్తమ్మ, లక్ష్మి, అంకమ్మ, తిరుపతయ్య, శివయ్య, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

నాదెండ్ల,జనవరి4,ప్రభాతవార్త: గణపవరం శ్రీ కెల్లంపల్లి భద్రయ్య జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు గురువారం విద్యాజ్యోతి పుస్తకాలను పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగాపాల్గొన్న మున్సిపల్ వైస్‌చైర్మన్ వలేటి వెంకటేశ్వరరావు పుస్తకాలను విద్యార్థులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో పియంసి చైర్మన్ ఎస్ శంకరరెడ్డి, ప్రధానోపాధ్యాయులు కృష్ణనాయక్, ఉపాధ్యాయురాలు ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.



# పల్నాడు జిల్లా వార్త



## 'జయహో బిసి'కి తరలి వెళ్లిన బిసిసెల్ నాయకులు



చిలకలూరిపేట,జనవరి4,ప్రభాతవార్త: మంగళగిరి కేంద్ర కార్యాలయంలో జరిగిన జయహో బిసి కార్యక్రమానికి నియోజకవర్గం నుంచి బిసిసెల్ నాయకులు గురువారం తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బిసిల సత్తా ఏమిటో జగన్‌రెడ్డికి చూపిస్తామని, జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత బిసిలపై ఎన్నో దాడులు జరిగాయని, దేశ చరిత్రలో ఏన్నడూ లేనివిధంగా బిసిలపై దాడులు జరిగాయని వారు అన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయడు సమక్షంలో జరిగిన ఈ బిసి కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి మద్దిబోయిన శివ, రాష్ట్ర టిడిపి కార్యదర్శి భీమవరపు సుబ్బారావులు పాల్గొని ప్రసంగించారు.

# మితిమీరుతున్న వైకాపా ఇన్‌చార్జుల అరాచకాలు : ప్రత్తిపాటి

చిలకలూరిపేట,జనవరి4,ప్రభాతవార్త: అడ్డదారుల్లో అధికార దర్పం ప్రదర్శిస్తున్న వైకాపా నియోజకవర్గాల ఇన్‌చార్జుల అరాచకలు రోజురోజుకూ పెచ్చుమీరుతున్నాయని మాజీ మంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు ధ్వజమెత్తారు. గురువారం పట్టణంలోని ప్రత్తిపాటి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలోనే ఎప్పుడూ ఇలాంటి పరిణామాలు చూడలేదని, అధికారులు ప్రోటోకాల్ నిభంధనలు పక్కనపెట్టి వైకాపా సమన్వయకర్తల పాలేరుల్లా మారారని ధ్వజమెత్తారు. సమన్వయకర్తలు అధికారులకు ఆదేశాలు ఇవ్వడం రాజ్యాంగ విరుద్ధం అని ప్రత్తిపాటి అన్నారు. కలెక్టర్ ప్రక్కన సమన్వయకర్తలను పెట్టుకొని సమావేశం నిర్వహించారని, ఇది రాజ్యాంగంలో ఎక్కడ ఉందని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో కొద్దిరోజులుగా అనేక నియోజకవర్గాలలో వైకాపా సమన్వయకర్తల కేంద్రంగా చోటుచేసుకుం టున్నపరిణామాలపై ప్రత్తిపాటి నిప్పులు చెరిగారు. వాళ్ల ఏ హోదా, ఏ అధికారంతో ప్రభుత్వ కార్యాలయాలలో సమీక్షలు నిర్వహిస్తున్నారని, కీలక సమావేశాలకు ఏలా హాజరవుతున్నారని ప్రత్తిపాటి ప్రశ్నించారు. అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలు, ప్రారంభాలు, చివరకు సంక్షేమ పథకాల పంపిణీలోనూ వైకాపా సమన్వయకర్తల హవానే కనిపిస్తుందని అనడానికి సమాధానం ఏవరు అని ప్రత్తిపాటి ప్రశ్నించారు. ఒక దళిత యువకుడిని చంపి డోర్‌డెలివరి చేసింది కాక, నేనే చంపాను అని చెప్పిన వ్యక్తికి బోకేలు ఇచ్చి వంగివంగి సెల్యూట్‌లు కొట్టడానికి పోలీసులకు సిగ్గుండాలని అన్నారు. అలాంటి వ్యక్తిని ముఖ్యమంత్రి సభల్లో ముందు వరుసలో కూర్చొబెట్టి ఏ సందేశం ఇస్తున్నారో చెప్పాలని అన్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలో నియోజకవర్గ సమన్వయకర్త కార్యక్రమంలో



డిఎస్‌పి, సిఐ, పోలీస్ అధికారులు వెళ్లి కేకులు కట్‌చేయడం దేనికి సంకేతం అని ఆయన ప్రశ్నించారు. కలెక్టర్లు, ఎస్‌పిలు కూడా ఎందుకు ఇంత దిగజారి ప్రవర్తిస్తున్నారో అర్థం కావడంలేదని ప్రత్తిపాటి తెలిపారు. ఐఎఎస్, ఐపిఎస్‌లు అంటే ప్రజలకు ఎంతో గౌరవం ఉందని, దానిని దిగజార్చుకోవద్దని ఆయన కోరారు. జిల్లాలో కలెక్టరేట్లో, మున్సిపాలీటిలలో ఇలా ఎక్కడా చూసినా వైకాపా సమన్వయకర్తల రాజ్యమే కనిపిస్తుందని ప్రత్తిపాటి ధ్వజమెత్తారు. వైకాపా నేతల తీరులో రాజకీయ ప్రయోజనాలు స ్పష్టంగా కనిపిస్తున్నా, అధికారులు మరీ ఇంతగా ఎందుకు సాగిలపడి వారికి వత్తాసు పలుకుతున్నారని ప్రత్తిపాటి నిలదీశారు. ప్రోటోకాల్ లేని వ్యక్తులను అధికారిక సమావేశాలకు అనుమంతించకూడదు అని ఎన్నికల తరుణంలో ఇలాంటి వారిని మరింత దూరంగా పెట్టాలని ప్రత్తిపాటి తెలిపారు. అలాంటిది నిభందనలకు పాతరేసి వైకాపా సమన్వయకర్తలే ప్రభుత్వం అన్నట్లుగా వ్యవహరిస్తున్న తీరు దారుణం అన్నారు. వైకాపా సమన్వయకర్తలతో నేరుగా ఉన్నతాధికారులతో సమీక్షలు నిర్వహిస్తుంటే అక్కడి అధికార పార్టీ సిట్టింగ్‌లే నోరు వెళ్లబెట్టాల్సివస్తుందని ప్రత్తిపాటి ఎద్దేవా చేశారు. కలెక్టర్లు కూడా వైకాపా నేతలముందు చేతులు కట్టుకొని కూర్చునే దుస్థితిని నేను ఎక్కడా చూడలేదన్నారు. వైకాపా సమన్వయకర్తలకు సలాం చేసే మున్సిపల్ కమీషనర్లు, పోలీస్ వ్యవస్ద ఉన్నప్పుడు ఎన్నికలు ఏ విధంగా నిష్పక్షపాతంగా జరుగుతాయని ప్రత్తిపాటి ప్రశ్నించారు. ఆ అంశాన్ని ఎన్నికల సంఘం దృష్టికి కూడా తీసుకువెళతామని ప్రత్తిపాటి వెల్లడించారు. సివిల్ కండక్ట్ కోడ్ కిందకు వస్తుంది కాబట్టి సీఎస్, డిజిపికి కూడా పిర్యాదు చేస్తున్నామన్నారు. ఈ వారం రోజులలో జరిగిన పరిణామాలపై ఏం చర్యలు తీసుకుంటారో ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. వచ్చే ఎన్నికలలో వైకాపా ఇన్‌చార్జులంతా శంకరగిరి మాన్యాలు పట్టిపోవడం ఖాయమని ప్రత్తిపాటి అన్నారు. ఆ తర్వాతే అధికారుల పరిసి ్థతిఏంటో ఆలోచించుకోవాలని హెచ్చరించారు. గత 20 రోజులు గా నుంచి అంగన్‌వాడీలు ఆందోళనలు చేస్తున్నా, అదేవిధంగా సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులు, మున్సిపల్ కార్మికులు సమ్మెచేస్తున్నా వారి సమస్యలు పరిష్కరించకుండా ప్రభుత్వం మొద్దునిద్ర పోతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలనుఅమలుచేయమనే అంగన్‌వాడీలు అడుగుతున్నారని, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అలవికాని హామీలు ఎందుకిచ్చారని ప్రత్తిపాటి ప్రశ్నించారు. నాసిరకం మద్యంవలన ప్రజల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయన్నారు. రానున్న కాలంలో ఇప్పుడు తాగిన నాసిరకం మద్యంవలన మరెంతమందో ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఉందని వైద్యనివేదికలు చెపుతున్నాయని అన్నారు. పంచాయితి వ్యవస్తను జగన్ నిర్వీర్యం చేశారని,

## ప్రజా వ్యతిరేకతతో వైకాపాకు దూరం అవుతున్న ఎమ్మెల్యేలు, ఎంపీలు

నరసరావుపేట, జనవరి 4 ప్రభాతవార్త : ప్రజలలో పెరిగిన వ్యతిరేకత కారణంగా వైకాపాకు సంబంధించిన ఎమ్మెల్యేలు, ఎంపీలు దూరం అవుతున్నారని టిడిపి జిల్లా అధ్యక్షులు జివి ఆంజనేయులు అన్నారు. గురువారం స్దానిక జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. అధికార పార్టీపూర్తిగా ప్రజల విశ్వాసం కోల్పోయిందని తెలిపారు. ఆ పార్టీ ఎమ్మెల్యేలకు ఓటమి



భయం పట్టుకుందన్నారు. వైకాపాను వీడేందుకు 50మందికి పైగా అభ్యర్ధులు ఉన్నారని పేర్కొన్నారు. ఆ పార్టీ ఎంపీలు సైతం తమ రాజకీయ భవిష్యత్ అంథకారమేనని, పార్టీని వీడి మరో మార్గం చూసుకునే పనిలో వారు బిజీగా ఉన్నట్లు జివి ఆంజనేయులు తెలిపారు. రాష్ట్రంలో గడిచిన నాలుగున్నరేళ్ల కాలంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదన్నారు. ఎన్నికలలో ప్రజలు అడిగే ప్రశ్నలకు అధికారపార్టీ నాయకుల వద్ద ఎటువంటి సమాధానం లేదని విమర్శించారు. ఓటమికి భయపడి ఇప ్పటి వరకు 38మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలు పోటీ నుండి విరమించుకున్నారని తెలిపారు. ఖచ్చితంగా టిడిపి చంద్రబాబునాయుడు నాయకత్వంలో ఘన విజయం సాధిస్తుందని ఈ సందర్భంగా టిడిపి జిల్లా అధ్యక్షులు జివి ఆంజనేయులు పేర్కొన్నారు.

## సేవలకు సత్కారం...కలెక్టర్ అభినందన

నరసరావుపేట, జనవరి 4 ప్రభాతవార్త : సమాజ సేవలో కొనసాగుతున్న పునూరి కృష్ణకుమారిని జిల్లా కలెక్టర్ ఎల్ శివశంకర్ గురువారం సత్కారించారు. సంఘ సంస్కర్త సావిత్రిభాయి పూలే జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా





జరిగినకార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సమాజంలో వివిధ రంగాలలో పురుషులకు సమానంగా మహిళలు రాణిస్తున్నారని తెలిపారు. సేవ రంగంలో సావిత్రభాయి చేసిన వివిధ కార్యక్రమాలు నేటికి ఆదర్శమని తెలిపారు. అదే విధంగా సన్మాన గ్రహీత పునూరి కృష్ణకుమారి కొన్ని సంవత్సరాలుగా వృద్ధులఆశ్రమం నిర్వహించటంతో పాటు వివిధ కార్యక్రమాలలో అనేక మందికి చేయూతను అందిస్తున్నారని కలెక్టర్ ఎల్ శివశంకర్ పేర్కొన్నారు. సన్మానగ్రహీత కృష్ణకుమారి మాట్లాడుతూ తన సేవలకు సహకారం అందిస్తున్న వారికి కృతఙ్ఞతలు తెలిపారు.

## ప్రొఫెషనల్ ట్యాక్స్‌పై వ్యాపారులకు అవగాహన సదస్సు

చిలకలూరిపేట,జనవరి4,ప్రభాతవార్త: పట్టణంలోని వ్యాపారస్తులకు గురువారం స్దానిక పట్టణ ఆర్యవైశ్య కార్యాలయంలో కమర్షియల్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో ప్రొఫెషనల్ ట్యాక్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న సత్తెనపల్లి సర్కిల్ సిటిఓ బి మల్లిఖార్జునరావు మాట్లాడుతూ వ్యాపారంసంవత్సరానికి రూ10లక్షలనుంచి 50లక్షల లోపు టర్నోవర్ కలిగినవారు రూ 1250లు, రూ50లక్షలనుంచి ఆపైన టర్నోవర్ చేసేవారు సంవత్సరానికి రూ 2,500 విధిగాప్రొఫెషనల్ ట్యాక్స్ చెల్లించాలని ఆయన తెలిపారు. అంతేకాకుండా ఇదే కార్యాలయంలో ప్రతి గురువారం డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. డిసిటిఓ రంగయ్య మాట్లాడుతూ జిఎస్‌టి సంబందిత సమస్యలపై వ్యాపారస్దులకు అవగాహన మరియు పరిష్కారం చేయడం జరుగుతుందని, ఈ కార్యక్రమాన్ని వ్యాపారస్దులు అందరూ వినియోగించుకోవాలని కోరారు. అదేవిధంగా వినియోగదారుల సంఘం పల్నాడుజిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరి మాట్లాడుతూ ప్రతి కొనుగోలుదారునికి విధిగా బిల్ ఇచ్చే విధంగా వ్యాపారస్దులకు అవగాహన కల్పించాలని, బిల్ లేని పక్షంలో కొనుగోలు దారుడు వినియోగదారుల చట్టం 2019 పరిధిలోకి రాకపోవడం వల్ల నష్టపోయే అవకాశంఉందన్నారు. పట్టణంలోని వాపారస్దులతో పాటు చిలకలూరిపేట రూరల్, నాదెండ్ల, యడ్లపాడు మండలాలకు చెందిన వ్యాపారస్దులు, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొప్పురావూరి నాగేశ్వరరావు, ఆడిటర్లు ఐతా ప్రసాద్, సామా శ్రీనివాసరావు, మూర్తి, కన్యూమర్ రైట్స్ ప్రతినిధి మురికిపూడి ప్రసాద్, రవినాయక్, బాబి విక్రం తదితరులు పాల్గొన్నారు.

## 20 కుటుంబాలు 'జనసేన'లో చేరిక

యడ్లపాడు(చిలకలూరిపేట),జనవరి4,ప్రభాతవార్త: యడ్లపాడు మండలం బోయపాలెం గ్రామంనుంచి 20 కుటుంబాలు గురువారం యడ్లపాడు మండల జనసేన అధ్యక్షుడు గల్లా వెంకట్రావు ఆధ్వర్యంలో నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజారమేష్ సమక్షంలో జనసేన



పార్టీలో చేరారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీలో చేరినవారందరికి పార్టీ కండువాలు వేసి పార్టీలోకి సమన్వయకర్త రాజారమేష్ ఆహ్వానించారు. రానున్న ఎన్నికలలో జనసేన, టిడిపి ఉమ్మడి అభ్యర్దిని అత్యధిక మెజారిటీలో గెలిపించాలని రాజారమేష్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ శ్రీకాంత్, బి అశోక్‌కుమార్, కె సాయికుమార్, కె సాంబశివరావు, పవన్, బాజీ, ఖాజా, దుర్గాప్రసాద్, శివసాయి, మనోజ్‌కుమార్, ఫజరుద్దిన్‌లు పార్టీలో చేరారు. యడ్లపాడు మండల అధ్యక్షుడు గల్లా వెంకట్రావు, చిలకలూరిపేట మండల అధ్యక్షుడు పఠాన్ ఖాదర్‌భాష జనసేన నాయకులు షేక్ సుభాని, షేక్ మునీర్‌హసన్, వెంకటస్వామి, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.3వేల పెన్షన్ స్కీం ప్రారంభించిన ఎమ్మెల్యే

నరసరావుపేట, జనవరి 4 ప్రభాతవార్త : నరసరావుపేట నియోజకవర్గంలో పెన్షన్‌దారులకు రూ.3వేలు ప్రభుత్వం ప్రతి నెల అందించే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి గురువారం ప్రారంభించారు. మండలం



లో లబ్దిదారులకు స్దానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎమ్మెల్యే వారికి నేరుగా పెన్షన్ రూ3వేలు అందించి మాట్లాడారు. మండలంలో 12,629మందికి పెన్షన్ అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి కుటుంబానికి అండగా ప్రభుత్వం నిలుస్తుందన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా 66లక్షలా 34వేల మందికి రూ.3వేల పెన్షన్ అందుతుందన్నారు. గత ఎన్నికల సందర్భంగాముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం వైఎస్సార్ పెన్షన్ కానుక పెంచటం జరిగిందన్నారు. 2024 నూతన సంవత్సర కానుకగా ప్రభుత్వం ఈ కార్యక్రమం అమలు చేస్తుందని తెలిపారు. సియం గొప్ప మానవతావాదిగా ఆయా పథకాలు అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రతిపక్షాలు నిత్యం సియం పైన, ప్రభుత్వం పైన తప్పుడు అరోపణలు చేస్తున్నారని, మీడియాను అడ్డం పెట్టుకుని ప్రతిదీ రాజకీయం చేస్తున్నారని తెలిపారు. సమాజంలో అన్ని వర్గాలకు మంచి చేసిన సియం వైఎస్ జగన్‌కు అందరూ అండగా నిలిచి, రానున్న ఎన్నికలలో ఘన విజయాన్ని అందించాలనిఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి లబ్దిదారులకు విజ్ఞప్తి చేసారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## వైకాపా ఆధ్వర్యంలో మూడవ రోజు పారిశుద్ధ్య పనులు

నరసరావుపేట, జనవరి 4 ప్రభాతవార్త : పట్టణంలో పారిశుధ్యపనులను గురువారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గురువారం ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పురపాలకసంఘ అధికారులు, పార్టీ



నాయకులతో కలిసి ఆయా వార్డుల్లో పర్యటించారు. ముఖ్యంగా క్రిస్టియన్ పాలెం, శివ సంజీవకాలనీ, డంపింగ్‌యార్డు పరిసర ప్రాంతాలలో వారు పర్యటించారు. ప్రైవేటు కార్మికులతో కలిసి పరిసర ప్రాంతాలను స్వయంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి చీపుర్లుతో శుభ్రం చేసారు. అదే విధంగా గుంటూరురోడ్డు-చిలకలూరిపేట రోడ్డుకు మధ్యలో ఉన్న డంపింగ్‌యార్డులో రోందు రోజుల నుండి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు అంటించటంతో పొగ తీవ్రతఅధికంగా ఉందని స్దానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకుని రావటంతో పురపాలకసంఘం అధికారులు, పోలిస్‌లతో కలిసి డంపింగ్‌యార్డును పరిశీలించారు. ప్రత్యేకంగా ఫైర్ ఇంజిన్, వాటర్ ట్యాంకులను అప్పటికప్పుడు తీసుకుని వచ్చి మంటలను అదుపులోకి తీసుకుని వచ్చారు. పొగ వలన ప్రయాణికులు ఇబ్బంది పడకుండా, ఎటువంటి ప్రమాదాలు లేకుండా ప్రత్యేకంగా పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరె డ్డి ఈ సందర్భంగా ఆదేశాలు ఇచ్చారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## ఆంధ్ర క్రికెట్ ఆసోసియేషన్ ఆధ్వర్యంలో బాలుర పోటీలు

నరసరావుపేట, జనవరి 4 ప్రభాతవార్త : ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్దానిక ఏసిఎ ఎస్‌కెఆర్‌బిఆర్ క్రికెట్ గ్రౌండ్‌నందు గురువారం బాలురకు పోటీలు నిర్వహించారు. రాష్ట్ర క్రికెట్ కమిటి అపెక్స్ కౌన్సిల్ సభ్యులు కెవి పురుషోత్తంతో పాటు గ్రౌండ్ ఇన్‌ఛార్జి సీతాపతిరావులు పోటీలను పర్యవేక్షించారు. వివరాలను వారు తెలిపారు.



అంతర్‌జిల్లాల 14సంవత్సరాల లోపు బాలుర క్రికెట్ పోటీలలో భాగంగా ప్రకాశం, గుంటూరు జిల్లా జట్ల మధ్య మ్యాచ్ నిర్వహించారు. ఈ పోటీలో ప్రకాశం జట్టు విజయం సాధించింది. గుంటూరు జట్టు బ్యాటింగ్ చేసి 92 పరుగులు చేసి ఆలౌట్ అయ్యింది.అనంతరం బ్యాటింగ్ చేసిన ప్రకాశం జిల్లా జట్టు 93 పరుగులు సాధించి విజయం కైవసం చేసుకుంది. ప్రకాశం జట్టులో మంచి ప్రతిభ చూపిన రాజ్‌మోహన్ ఆజేయంగా 55 పరుగులు చేసారు. ఎస్‌ఐ చరణ్ ప్రతిభ చూపిన రాజ్‌మోహన్‌కు బహుమతిగా క్రికెట్ డ్రెస్ అందించారు.

## లూయి బ్రెయిలీ జయంతి ..

రొంపిచర్ల, జనవరి 4 ప్రభాతవార్త : మండల కేంద్రమైన రొంపిచర్లలో గురువారం లూయిబ్రెయిలీ జయంతి కార్యక్రమం నిర్వహించారు.స్దానిక పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి ఉపాధ్యాయులు సుజాత అధ్యక్షత వహించారు. బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలలు వేసి కార్యక్రమంలో వారు నివాళి తెలిపారు. వక్తలు మాట్లాడుతూ అత్యంత పేదరికంలో నుండి వచ్చిన ఆయన సులభమైన రీతిలో అంధులు చదువుకునేలారాసే విధంగా అక్షరమాలను రూపొందించారని వివరించారు. చర్మకారుల కుటుంబం నుండి వచ్చిన బ్రెయిలీ అంథుల జీవితాలలో వెలుగులు పంచారని తెలిపారు. వారి కోసం కనుగొన్న వ్రాత పూర్వక బాష రూపం అద్భుతమని పేర్కొన్నారు. ఈ విధానంలో అక్షరాలను వేలికొనలతో గుర్తు పట్టే విధంగా ప్రక్రియ ఏర్పాటు చేసారని వక్తలు తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## డీవీసి అభయ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

పొన్నూరు, జనవరి 4,ప్రభాతవార్త: పాల ఉత్పత్తిదారుల సంక్షేమానికి సంగం డెయిరీ విశేషంగా కృషి చేస్తోందని డెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ల నరేంద్రకుమార్ చెప్పారు. మండల పరిధిలోని దొప్పలపూడి గ్రామంలో ఇటీవల మృతి చెందిన కాపూరి శ్రీనివాసరావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. సంగం డెయిరీ తరపున నిర్వహిస్తున్న సంగం సొసైటీకి పాలు పోస్తూ మరణించిన కాపూరి శ్రీనివాసరావు కుటుంబానికి డీవీసి అభయ పథకం ద్వారా రూ.50వేలు ఆర్థిక సహాయాన్ని ఛైర్మన్ ధూళిపాళ్ల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా నరేంద్రకుమార్ మాట్లాడుతూ సంగం డెయిరీకి పాలు పోయించుకోవడమే కాకుండా పాల ఉత్పత్తిదారుల సంక్షేమానికి సంగం డెయిరీ కట్టుబడి పనిచేస్తుందన్నారు. అర్హులందరికీ పథకాలు వర్తింప చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బండ్లమూడి బాబూరావు, సంగం డెయిరీ మేనేజర్ పాతూరి ఆదినారాయణ, టిడిపి నాయకుడు మండవ గౌతమ్, సంగం డెయిరీ సిబ్బంది పాల్గొన్నారు.



## సేంద్రియ ఆహారం దివ్యౌషధం: డాక్టర్ శ్రీరామరెడ్డి

పొన్నూరు, జనవరి 4,ప్రభాతవార్త: సేంద్రియ వ్యవసాయ పద్ధతుల ద్వారా పండించిన పంటలను మానవాళి ఆహారంగా తీసుకుంటే అవి దివ్యౌషధంగా పనిచేస్తాయని సహన క్రాప్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ డాక్టర్ ఎస్.శ్రీరామరెడ్డి అన్నారు. చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ ఫుడ్ టెక్నాలజీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో సహన క్రాప్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ ఆర్థిక సహకారంతో ఎంపవరింగ్ ఫార్మర్స్ ఆన్ ఆర్గానిక్ ఎన్రిచ్మెంట్ ఫర్ అగ్రికల్చరల్ అండ్ హార్టికల్చరల్ (క్రాప్స్)(ఈఎఫ్ఓఈఏహెచ్సి) అనే అంశంపై రైతులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ ఛైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు, వీసీ పి.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, రైతులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా లూయిస్ బ్రెయిల్ జయంతి

పొన్నూరు, జనవరి 4,ప్రభాతవార్త: బ్రెయిలీ లిపిని కనిపెట్టి అంధుల జీవితాల్లో వెలుగులు నింపిన ఘనత లూయి బ్రెయిల్కే దక్కుతుందని ప్రధానోపాధ్యాయురాలు పి.రమణజ్యోతి అన్నారు. మండల పరిధిలోని వీరవరం ప్రాథమిక పాఠశాలలో గురువారం లూయిస్ బ్రెయిల్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా రమణజ్యోతి మాట్లాడుతూ అంధులు కూడా ఏదైనా సాధించగలరని నిరూపించేందుకే వారి కోసం ప్రత్యేక లిపిని కనిపెట్టారన్నారు. అంధులు మిగిలినవారితోపాటు పోటీ పడుతున్నారంటే లూయి బ్రెయిల్ కనుగొన్న బ్రెయిల్ లిపి కారణమన్నారు. తొలుత లూయి బ్రెయిల్ చిత్రాన్ని బోర్డుపైన లిఖించి, బ్రెయిల్ గురించి విద్యార్థులకు వివరించారు. ప్రతి ఒక్కరూ బ్రెయిలిలోని పద్ధతులను, కృషిని స్వీకరించి ఉన్నతులుగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని మారుతీదేవి, విద్యార్థులున్నారు.



## అవసరార్థులకు సేవ చేయడమే ఫౌండేషన్ ధ్యేయం

పొన్నూరు, జనవరి 4,ప్రభాతవార్త: అవసరార్థులకు సేవలు అందించడమే ధ్యేయంగా బజరంగ్ ఫౌండేషన్ పనిచేస్తోందని సంస్థ వ్యవస్థాపకులు అంబటి మురళీకృష్ణ అన్నారు. మండల పరిధిలోని ములుకుదురు, మావడరం గ్రామాల్లో గురువారం పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ములుకుదురు గ్రామానికి చెందిన వేదపల్లి ఆదిశేషుకి ట్రైసైకిల్ను, మావడరం గ్రామానికి చెందిన తలతోటి క్యాప్సన్కు ట్రైసైకిల్ను అందజేశారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో కళ్లజోళ్లను అందించడం, వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి గుండె జబ్బులకు శస్త్ర చికిత్సలు చేయించడం వంటివి చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలంతా టీడీపీ వైపే: వంగా సాంబిరెడ్డి

కొల్లిపర,జనవరి 4 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రజలందరూ తెలుగుదేశం పాలనవైపు ఎదురుచూపులు చూస్తున్నారని,వైకాపా ప్రభుత్వానికి మరియు పార్టీకి రాష్ట్ర ప్రజలు విజ్ఞతతో ఇవ్వనున్నారని రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి వంగా సాంబిరెడ్డి పేర్కొన్నారు.గురువారం మండల పరిధిలోని మున్నంగిలో టీడీపీ నాయకులు భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించి



ఇంటింటికీ తిరుగుతూ చంద్రబాబు తీసుకొచ్చిన మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా సాంబిరెడ్డి మాట్లాడుతూ నవరత్నాల పేరుతో వైసీపీ ప్రభుత్వం పేద ప్రజలను మోసం చేస్తున్నారని,చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్నారు.టీడీపీ పాలనలోనే పేదలకు అన్ని విధాలుగా మౌలిక వసతులు కల్పించడం జరిగిందన్నారు.కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు భీమవరపు చిన కోటిరెడ్డి,నాయకులు ఆళ్ల వీరారెడ్డి,టీడీపీ జిల్లా కార్యదర్శి కంచర్ల అమ్మతరాజు,బొమ్ము శివారెడ్డి,ఆళ్ల సురేష్రెడ్డి,ఉప్పాల సుబ్బారావు,ఆళ్ల సత్యనారాయణరెడ్డి,కళ్లం బ్రహ్మారెడ్డి,చొప్పర కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## 'రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.5 లక్షలు ఇవ్వాలి'



కొల్లిపర,జనవరి 4 ప్రభాతవార్త: అంగన్వాడీలకు రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.5 లక్షలు ఇవ్వాలని ఏపి కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మూలకా శివసాంబిరెడ్డి అన్నారు.గురువారం మండల కేంద్రం కొల్లిపరలో అంగన్వాడీ కార్యకర్తలు తమ సమస్యల సాధన కొరకు చేస్తున్న సమ్మె 24 రోజుకు చేరుకుంది.ఈ సందర్భంగా మూలకా సాంబిరెడ్డి మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలన్నారు.వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేసారు.కార్యక్రమంలో గెద్దం నిర్మలజ్యోతి, భూషణకుమారి, డి.శివపార్వతి,ఆదిలక్ష్మి,గుంటూరు స్వర్ణలత,దీప్తి, శ్రీలక్ష్మి, సువర్ణలత,మాధవి తదితరులు పాల్గొన్నారు.

## తాడేపల్లి లో వైఎస్సార్ పెన్షన్ కానుక - ఎంటిఎంసి పరిధిలో 564నూతన పెన్షన్లు మంజూరు

తాడేపల్లి, జనవరి 4,ప్రభాతవార్త : ఫించన్లు పెంపుదల,నూతన పింఛన్లు పంపిణీ కార్యక్రమం గురువారం తాడేపల్లి బైపాస్ కళ్యాణ మండపంలో ఎంటిఎంసి ఆధ్వర్యంలో జరిగింది.ముఖ్యఅతిధులుగా ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు,మంగళగిరి నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జ్ గంజి చిరంజీవి పాల్గొని నూతన పింఛన్లను,పెరిగిన పింఛన్లను లబ్ధిదారులకు



అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమం మరియు అభివృద్ధి కొరకు చేపట్టిన వైఎస్సార్ పెన్షన్ కానుక పథకం కింద వృద్ధాప్య,వితంతు,ఒంటరి మహిళా,చేనేత,మత్స్యకార,కల్లుగీత కార్మికులు,చర్మకారులు,హెచ్ఐవి,ఆర్ట్ ఫించన్లు మొత్తం 8రకాల ఫించన్లు రూ.2750ల నుండి రూ.3000లు గా జనవరి 2024 నుండి పెంపుతూ వాటిని పింఛన్ లబ్ధిదారులకు అందజేయడం జరిగిందన్నారు.అంతేకాక యంటిఎంసి పరిధిలో సుమారు 564మంది నూతన ఫించన్లు మంజూరు చేయడం జరిగిందన్నారు.ఎంటిఎంసి పరిధిలో సుమారు 38,887మంది లబ్ధిదారులకు పెంచిన ఫించన్లు అందజేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంటిఎంసి కమిషనర్ నిర్మల్కుమార్,అడిషనల్ కమిషనర్లు,మున్సిపల్ సిబ్బంది,మంగళగిరి మార్కెట్యార్డు ఛైర్మన్ మునగాల భాగ్యలక్ష్మి,వడ్డెరుల కార్పొరేషన్ డైరెక్టర్ పారేపల్లి విజయలక్ష్మి,మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ దొంతిరెడ్డి రామకృష్ణారెడ్డి,మాజీ కౌన్సిలర్లు,మాజీ జెడ్పిటీసీలు,మాజీ ఎంపిటీసీలు,మాజీ సర్పంచ్లు,ఫించన్దారులు,ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ విప్లవం జగన్తోనే సాధ్యం: ఎమ్మెల్యే కిలారి

పొన్నూరు, జనవరి 4,ప్రభాతవార్త: రాష్ట్రంలో సంక్షేమ విప్లవం జగన్తోనే సాధ్యమైందని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. మండల కేంద్రమైన చేబ్రోలు ఎంపిడిఓ కార్యాలయంలో జరిగిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కిలారి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జగన్మోహనరెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఏటా రూ.250చొప్పున పెంచి రూ.3వేలు



చేశారన్నారు. మాట తప్పని నాయకుడు జగన్ మాత్రమేనన్నారు. ప్రజా సంకల్పయాత్రలో ఇచ్చిన అన్ని హామీలను తు.చ తప్పకుండా అమలు చేసిన ఘనత జగన్దేనన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా సీఎం జగన్ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేశారన్నారు. రాష్ట్రంలో అనేక సంస్కరణలకు కూడా శ్రీకారం చుట్టారన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా పాలనను ప్రజల ముంగిటకు తీసుకెళ్ళారన్నారు. వాలంటీర్ వ్యవస్థ నేడు దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. కోవిడ్ సమయంలో వారు అందించన సేవలు ఎనలేనివన్నారు. రానున్న ఎన్నికల్లో జగన్మోహనరెడ్డిని మళ్ళీ సీఎం ను చేసేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రతిపక్ష పార్టీలు సింగిల్గా అయితే జగన్ను ఎదుర్కోలేమనే ఉద్దేశంతోనే కూటములుగా వస్తున్నారన్నారు. ప్రజలంతా బాగా ఆలోచన చేసి అభివృద్ధి, సంక్షేమానికి కట్టుబడి పని చేసిన జగన్ను మళ్ళీగెలిపించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కోటంరాజు వెంకట గోపాలకృష్ణ, ఎంపిడిఓ బాబూరావు, ఎంపిపి కొక్కిలిగడ్డ సాహితీ, కుర్రా పాములు, గుంటూరు శ్రీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భక్తులను అవమానపరుస్తున్న ఆశ్రమ నిర్వాహకులు!

పొన్నూరు, జనవరి 4,ప్రభాతవార్త: టెంపుల్ సిటీగా ప్రసిద్ధిగాంచిన స్వర్ణపురి పట్టణంలో వేంచేసియున్న శ్రీ సహస్రలింగేశ్వరస్వామి, శ్రీ వీరాంజనేయస్వామి వారిని దర్శించుకొనేందుకు ఇరు తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున వస్తుంటారు. పొన్నూరు అనే మాట వినగానే అతి పెద్ద ఏకశిలా శ్రీ వీరాంజనేయస్వామివారు, అతి పెద్ద గరుత్మంతస్వామివారు, సహస్రలింగాలు, పక్కనే ఉన్నటువంటి దశావతాలు భక్తుల మనసులో మెదులుతాయి. భక్తులు ప్రశాంతతకోసం, తమలోని బాధలను భగవంతునితో పంచుకొనేందుకు దేవాలయాలకు వస్తుంటారు. అలాంటి దేవాలయాలను నిర్వహించే అధికారులు, పాలకులకు భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా చూడాల్సిన బాధ్యత ఉంటుంది. భగవంతుని వేడుకొంటే కోర్కెలు తీరితే ఆయా భక్తులకు తోచిన విధంగా కానుకలు సమర్పించడం ఆనవాయితీగా వస్తుంటుంది. అయితే దేవాలయానికి వచ్చే భక్తులకు స్వామివాని అన్న ప్రసాదాన్ని కూడా అందించాలనే ఉద్దేశంతో శ్రీ సద్గురు జగన్నాథస్వామి శిష్యురాలు మాతృశ్రీ లక్ష్మీకాంతమ్మ(అమ్మ) జగన్నాథాశ్రమ నిత్యాన్నదాన పథకాన్ని ప్రవేశపెట్టి, అందుకు సంబంధించి పెద్ద భవనాన్ని ఏర్పాటు చేయడంతో పాటు భారీగా విరాళాలను కూడా సేకరించి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇక అన్న ప్రసాదాన్ని స్వీకరించిన భక్తులు వారి శక్తి కొలది అన్నదాన ట్రస్ట్కు విరాళాలు ఇస్తుంటారు. కొంత మంది ఏమీ ఇవ్వలేని వారు కూడా ఉంటారు. ఏది ఏమైనా అన్నదాన ట్రస్ట్ అనేది భక్తుల వద్ద డబ్బులు తీసుకొని అన్నం పెట్టడం కాదన్నది ట్రస్ట్ యొక్క ఉద్దేశం. అయితే మాతృశ్రీ లక్ష్మీకాంతమ్మ(అమ్మ) పరమపదించాక, అన్నదాన ట్రస్ట్కు కొత్త కమిటీ వచ్చాక నిబంధనలను తుంగలో తొక్కి వారి ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు ఎప్పటి నుంచో భక్తుల వద్ద నుంచి పట్టణంలోని పలువురు ప్రముఖుల నుంచి కూడా వినిపిస్తున్నాయి. అయితే తాజాగా బుధవారం మార్కాపురం నుంచి కొంత మంది భక్తులు శ్రీ వీరాంజనేయస్వామివారిని దర్శించుకొనేందుకు వచ్చారు. స్వామివారిని దర్శించుకొనేందుకు వచ్చిన వారికి దేవాలయంలోని సిబ్బంది అన్న సంతర్పణకు సంబంధించిన టిక్కెట్లను ఇచ్చి, దేవాలయం వెనుకవైపున ఉన జగన్నాథాశ్రమ అన్నదాన సత్రానికి వెళ్ళాలని సూచించారు. ఆ భక్తులు అన్నదాన సత్రానికి వెళ్ళి భోజనం చేశారు. అనంతరం వారికి తోచిన విధంగా ఇరువు ఒక్కొక్కరు రూ.116/-లు సంబంధిత వ్యక్తులకు ఇచ్చారు. అయితే ఆశ్రమంలోని ఆ వ్యక్తి వారిపై దుర్భాలాడుతూ మీరు ఐదుగురు, ఆరుగురు భోజనం చేశారు. ఇంతేనా మీరిచ్చేది....బయట ఒక్కొక్కరు భోజనం చేయాలంటే రూ.40 అవుతుంది....అంటూ వారిపై కఠోరమైన వాక్యాలతో, మనసుకు బాధకలిగే విధంగా వ్యవహరించడంతో వారు ప్రశాంతత కోసం దేవాలయానికి వస్తే ఇక్కడేంటి ఈ విధంగా వీరు వ్యవహరిస్తున్నారు. వీరి వ్యవహారశైలి ఏమీ బాగాలేదంటూ బాధతో వెనుదిగిరి పోయారు. ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఆశ్రమ సేవా నిర్వాహకులపై చర్యలు తీసుకొని, మళ్ళీ ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని పలువురు భక్తులు కోరుతున్నారు. అసలు ఆశ్రమానికి ఎన్ని విరాళాలు వస్తున్నాయి. వచ్చిన వాటికి ఎన్నిటికి రశీదులు ఇస్తున్నారు. ప్రతి ఏటా ఆడిట్ జరుగుతుందా..?లేదా? అనే విషయాలను అందుకు సంబంధించిన అధికారులు పరిశీలించాలని పలువురు భక్తులు కోరుతున్నారు. ఇలాంటి సంఘటనలు జరిగితే భక్తులు దేవాలయానికి రావాలంటనే భయపడే పరిస్థితులు వస్తాయని, ఇలాంటి విధానం సరైంది కాదన్నది అధికారులు తెలుసుకోవాలని భక్తులు సూచిస్తున్నారు.

## 'ఎన్నారై' విద్యార్థులకు అవార్డులు


మంగళగిరి, జనవరి 4,ప్రభాతవార్త : డిసెంబర్ చివరివారంలో విశాఖపట్టణంలో జరిగిన అసోసియేషన్ ఆఫ్ సర జన్స్ ఆఫ్ ఇండియా నేషనల్ కాన్ఫరెన్స్లో ఎన్నారై మెడికల్ కాలేజ్



విద్యార్థులు పాల్గొన్నారని,వారిలో 7గురు వివిధ కాంపిటీషన్స్లో అవార్డులు అందుకున్నారని మేనేజ్మెంట్ తెలిపారు. అడ్మినిస్ట్రేటర్ మండవ విష్ణువర ధన్రావు మాట్లాడుతూ నేషనల్ మరియు ఇంటరే ్నషనల్ కాన్ఫరెన్స్ల్లో విద్యార్థులు యాక్టివ్గా పాల్గొ నాలని,అందుకు మేనేజ్ మెంట్ సహకారం ఉంటుందని అన్నారు.కాన్ఫరెన్స్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులను ఆయన అభినందించారు.

## జనసేన పార్టీలో చేరిన తాడేపల్లి వైసిపి కార్యకర్తలు

తాడేపల్లి, జనవరి 4,ప్రభాతవార్త : జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ కార్యాలయంలో గుంటూరు జిల్లా సంయుక్త కార్యదర్శి బడే కోమలి ఆధ్వర్యంలో మంగళగిరి ఇన్చార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు సమక్షంలో పార్టీలో



చేరిన తాడేపల్లికి చెందిన వైసిపి కార్యకర్తలు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోనికి ఆహ్వానించడం జరిగింది.పార్టీలో చేరిన వారు కామ్మెర దుర్గారావు, గోపాలకృష్ణ, వెంకటేష్, శివయ్య,దుర్గారావు గోపి,కరిముల్లా,దుర్గాప్రసాద్,నరేంద్ర తదితరులు.కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రావి రమా,గుంటూరు జిల్లా సంయుక్త కార్యదర్శి బడే కోమలి,ఎంటిఎంసి అధ్యక్షులు మునగపాట వెంటక మారుతీరావు,ఎంటిఎంసి ఉపాధ్యక్షులు సాధు చంద్రశేఖర్,తాడేపల్లి పట్టణ యువజన అధ్యక్షులు సింగంశెట్టి వెంకట్,తాడేపల్లి మండల యువజన అధ్యక్షులు తిరుమలశెట్టి నరసింహా,ఎంటిఎంసి కార్యదర్శి కట్టెపోగు సురేష్,తాడేపల్లి పట్టణ 19వ వార్డు అధ్యక్షులు దినేష్ చక్రవర్తి,తదితరులు పాల్గొన్నారు.

## కీర్తన వైద్యచికిత్సకు జంగాల సాయం



మంగళగిరి, జనవరి 4,ప్రభాతవార్త : చిన్నపాప కీర్తన వైద్య చికిత్సకు మారుతీ ఫౌండేషన్ చైర్మన్,మంగళగిరి నియోజకవర్గ టిడిపి నాయకులు జంగాల సాంబశివరావు,తెలుగు యువత గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు జంగా వెంకటేష్ లు ఉండవల్లి సెంటర్లో ఇస్త్రీ చేసే లింగాల దుర్గాప్రసాద్ కుమార్తె కీర్తన(7) అనారోగ్యంతో ఉంది,వైద్యచికిత్స చేయించుకునే పరిసి ్థతి లేనందున జంగాల సాంబశివరావును కలవగా తక్షణమే స్పందించి ఆర్థికసాయం చేశారు.పాప తండ్రి దురా ్గప్రసాద్ జంగాల సాంబశివరావు,వెంకటేష్లకు కృతజ్ఞతలు తెలిపారు.దొప్పలపూడి జ్యోతిబసు,దావులూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## రేవేంద్రపాడు వంతెనకు వెదురు బొంగులతో తాత్కాలిక మరమ్మత్తు

మంగళగిరి, జనవరి 4,ప్రభాతవార్త : రేవేంద్రపాడు గ్రామంలో శిథిలావస్థకు చేరిన వంతెనపైన నిత్యం విపరీతమైన రద్దీతో స్కూల్ బస్సులు,ట్రాక్టర్లు,మోటార్ సైకిల్,లారీలు ప్రతిరోజు భయంతో



ప్రయాణిస్తున్నారు ఇక్కడి స్థానికులు చాలాసార్లు అధికారులకు విజ్ఞప్తి చేసినా ఈరోజు వరకు పరిశీలించి వెళ ్ళడమే తప్ప తాత్కాలికంగా గాని శాశ్వతంగా గానీ మరమ్మత్తులు జరగలేదని తెలుసుకున్న బిసి సంక్షేమ సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్ గురువారం వెదురు బొంగులతో గోడ విరిగిన చోట కట్టించడం జరిగింది.ఈ సందర ్భంగా పారేపల్లి మహేష్ మాట్లాడుతూ బిసీ సంఘం చేసిన ఈ పనివల్ల తాత్కాలికంగా ప్రజలు భయపడకుండా ప్రయాణించవచ్చని అధికారులు దీనిపై దృష్టిసారించి శాశ్వత నిర్మాణం చేయించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ కాగితాల స్వాతిగౌడ్,నియోజకవర్గ అధ్యక్షులు ఉడతా శ్రీనివాస్,జాయింట్ సెక్రటరీ తిరువీధుల కిరణ్,పట్టణ అధ్యక్షుడు మంద్రు సత్యనారాయణ,కాట్రు ధనుంజయ్,టిడ్కో హౌసెస్ సుబ్బారావు,జాకీర్ మాదు వెంకటేశ్వరరావు,నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు మాదు నాగదుర్గ,సునీత రాజేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ పెంపుతో ప్రతి మోములో ఆనందంః ఎమ్మెల్యే పీఆర్కే

మాచర్ల, జనవరి 4 ప్రభాత వార్తః పెన్షన్ పెంపుదలతో ప్రతి మోములో ఆనందం వెల్లివిరుస్తోందని ప్రభుత్వ విప్, మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం వద్ద గురువారం నిర్వహించిన పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఆయన



పాల్గొని మాట్లాడారు. ఇకపై ప్రతి నెలా రూ. 3 వేల పింఛన్ అందుతుందన్నారు. అవ్వా తాతలు, అక్కా చెల్లెమ్మల మోముల్లో చిరునవ్వు చూసేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి పెన్షన్ను రూ. 250లకు పెంచినట్లు చెప్పారు. అందరికీ న్యాయం చేసిన ఘనత వైసీపీకే దక్కుతుందన్నారు. రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. అన్ని వర్గాలకు సమన్యాయం కల్పిస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి ప్రజల మన్ననలు పొందుతున్నారన్నారు. అందరికీ మేలు చేసేందుకు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నారన్నారు. రానున్న రోజుల్లోనూ మరిన్ని సంక్షేమ పథకాలు అందాలంటే మరోమారు జగన్మోహన్రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. రానున్న ఎన్నికల్లో మనమంతా జగన్మోహన్రెడ్డి అండగా నిలిచి వైసీపీని గెలిపించుకుందామన్నారు. అనంతరం పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బూడిద మంగమ్మ, ఉప ఎంపీపీ పోతిరెడ్డి సుజాత కోటిరెడ్డి, బూడిద శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయిమార్కొండారెడ్డి, ఆరికట్ల చంద్రశేఖరరెడ్డి, మార్కెట్యార్డు చైర్మన్ తాడి వెంకటేశ్వరరెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయిమార్కొండారెడ్డి, జడ్పీటీసీ మల్లుస్వామి, యంద్ర గాలయ్య, బూడిద సైదులు, ముక్కా గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ విజయం కోసం ఆశీర్వచనాలు

మాచర్ల, జనవరి 4 ప్రభాతవార్తః పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ మాచర్ల నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ యరమల రామచంద్రారెడ్డి గురువారం పార్టీ విజయం కాంక్షిస్తూ వేద పండితులచే ఆశీర్వచనాలు అందుకున్నారు. కాంగ్రెస్ పార్టీ పాలనలోనే దేశం సుభిక్షంగా ఉంటుందని ప్రజలు బావిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో దొడ్డా శ్రీనివాసరావు, రాగిడి ప్రతాప్బాబు, షేక్ బాబు, వంగవీటి నాగరాజు పాల్గొన్నారు.



## అంగన్వాడీలపై దాడులు సైకో మనస్తత్వానికి నిదర్శనం: బ్రహ్మారెడ్డి

మాచర్ల, జనవరి 4 ప్రభాతవార్తః మహిళలని కూడా చూడకుండా అంగన్వాడీలపై కర్కశంగా, పాశవికంగా దాడులు చేస్తూ అరెస్టులు చేయడం సైకో మనస్తత్వానికి నిదర్శమని టీడీపీ మాచర్ల నియోజకవర్గ ఇన్చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి ఆగ్రహం



వ్యక్తం చేశారు. పట్టణంలో అంగన్వాడీలు, మున్సిపల్ కార్మికులు చేస్తున్న సమ్మెలకు ఆయన సంఘీబావం తెలుపుతూ సమ్మెలో కూర్చున్నారు. ఈ సందర్భంగా బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ తమ సమస్యల పరిష్కారం కోసం సమ్మెకు దిగిన అంగన్వాడీలపై రాష్ట్ర మంత్రులు అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గు చేటన్నారు. అంగన్వాడీలు సమ్మెకు దిగి 24 రోజులు గడుస్తున్నా వేతనాలు పెంచేది లేదని మంత్రులతో మాట్లాడించడం దుర్మార్గమన్నారు. నిత్యావసర ధరలు రోజురోజుకు పెరుగుతున్న విషయం ప్యాలెస్లో ఉంటున్న సైకో జగన్ తెలియదా అని ప్రశ్నించారు. టీడీపీ మేనిఫేస్టోలో అంగన్వాడీల సమస్యలను చేర్చుతామని తమ అధినేత చంద్రబాబు చేసిన వాగ్ధానాన్ని గుర్తు చేశారు. అంగన్వాడీలకు మొదటి నుంచి అండగా ఉంది టీడీపీనే అన్నారు. అంగన్వాడీల వేతనాలు రూ. 4 వేల నుంచి రూ. 10.500లకు పెంచింది టీడీపీనే అని గుర్తు చేశారు. టీడీపీ హయాంలో అంగన్వాడీలు ప్రతి ప్రభుత్వ సంక్షేమ పథకానికి అర్హులుగా ఉన్నారని, వైసీపీ ప్రభుత్వం అంగన్వాడీలను ప్రభుత్వ పథకాలకు అర్హులు కాదని చెప్పడం సిగ్గు చేటని అన్నారు.రానున్నది తెలుగుదేశం పార్టీనే అని అన్ని సమస్యలను పరిష్కరిస్తామని భరోసానిచ్చారు. మాచర్ల మున్సిపల్ పరిధిలో పారిశుధ్య కార్మికులకు నివేశనా స్థలాలను కేటాయించడంతోపాటు గృహాలను నిర్మించి ఇస్తామన్నారు. సర్వేలలో విశ్వాసం కోల్పోయింది ప్రజాప్రతినిధులు కాదని జగన్మోహన్రెడ్డి అని అన్నారు. ఈ ప్రభుత్వానికి ఇంటికి పంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. బ్రహ్మారెడ్డి వెంట పంగులూరి అంజయ్య, కొమెర దుర్గారావు, బాబుఖాన్, వజ్రం నాయక్, మాచర్ల వాసు, గోరంట్ల నాగేశ్వరరావు, గుండాల శ్రీనివాసరావు, బాదన్బాయి, నక్షత్రపు ప్రసాద్, బూసా రామాంజినేయులు, లాల్కృష్ణ, వినోద్ తదితరులు ఉన్నారు.

## ఏపీఎస్ఈఏ నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ

మాచర్ల, జనవరి 4 ప్రభాతవార్తః ఆంధ్రప్రదేశ్ సర్వే ఉద్యోగుల సంఘం (ఏపీఎస్ఈఏ) మాచర్ల తాలూకా యూనిట్ ఆధ్వర్యాన రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ను గురువారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మాచర్ల పట్టణంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘ నేతలు ఎమ్మెల్యే పీఆర్కేను దుశ్శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఈఏ రాష్ట్ర కార్యదర్శి జింకల ఆదినారాయణ, తాలూకా అధ్యక్షుడు వడితెముని,



కార్యదర్శి కేశబోయిన ఏసురాజు, ఉపాధ్యక్షుడు హరినాయక్, సంయుక్త కార్యదర్శ కసిన్యానాయక్, కోశాధికారి నరేష్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## 'బాబు ష్యూరిటీ భవిష్యత్కు గ్యారంటీ' ప్రచారం

కారంపూడి, జనవరి 4 ప్రభాతవార్త: బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం ద్వారా ప్రజలలో చైతన్యం నింపి తెదేపా జనసేన కూటమి విజయానికి కృషి చేయాలని తెదేపా జనసేన నాయకులు కోరారు. మాచర్ల నియోజకవర్గ తెదేపా ఇన్ఛార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి నాయకత్వంలో గురువారం కారంపూడి మండల తెదేపా కార్యాలయంలో జరిగిన బూత్ కమిటీ కన్వీనర్ల సమావేశంలో



జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి గోళ్ల సురేష్యాదవ్ మాట్లాడుతూ మహిళలకు, రైతులకు, యువతకు, బీసీలకు అండగా నిలిచేలా తెదేపా, జనసేన మేనిఫెస్టోలో ఉన్న పథకాలను ప్రజలకు వివరించారు. రానున్న ఎన్నికల్లో విజయం సాధించే వరకూ ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. తెదేపా, జనసేన కూటమి విజయం తథ్యమన్నారు. జనసేన మండల అధ్యక్షులు కేసనపల్లి కృష్ణబాబు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంలో రోడ్లు లేవు, అభివృద్ధి లేదన్నారు. ఇచ్చిన ఒక్క వాగ్ధానం కూడా అమలు చేయని చేతగాని ప్రభుత్వం జగన్ ప్రభుత్వం అన్నారు. కార్యక్రమంలో మాజీ మండల తెదేపా అధ్యక్షులు చప్పిడి రాము, పట్టణ అధ్యక్షులు కటికల బాలకృష్ణ, తండా మస్తాన్జాని, మండల తెలుగు యువత అధ్యక్షులు తుపాకుల రత్తయ్య, తెదేపా మండల ప్రధాన కార్యదర్శి తోట నరసింహారావు, క్లస్టర్ ఇన్ఛార్జి చిరుమామిళ్ల శ్రీను, కోదాటి ప్రభాకర్, తండా జానిబాషా, బోల్నేడి మల్లికార్జున, కర్నాటి మహేష్, కొండపల్లి రవి, జనసేన నాయకులు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఊసేలేని 'ఆడుదాం ఆంధ్రా' ఆట!

కారంపూడి, జనవరి 4 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించచిన ఆడుదాం ఆంధ్రా - అందరి ఆట కార్యక్రమం మండలంలో ఊసే కనపడటం లలేదు. ఆటతోనే అందరికి ఆరోగ్యం అనే లక్ష్యంతో డిసెంబరు 26న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి గుంటూరులోని నల్లపాడు నుండి ప్రారంభించారు. కానీ మండలంలో ప్రారంభ సమయంలో మాత్రం అధికారులు హడావుడి చేశారు. తరువాత ఏ గ్రామంలో కూడా క్రీడలను నిర్వహించిన దాఖలాలు కనపడలేదు. ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం లక్షల రూపాయలు వెచ్చించి క్రీడలు ఏర్పాటు చేస్తే కనీసం అధికార యంత్రాంగం ప్రభుత్వ ఆదేశాలపై ఎంతవరకు శ్రద్ధ ఉన్నదనేది అర్థమవుతుంది. క్రీడలకు సంబంధించి పరికరాలు కూడా మండల పరిషత్ కార్యాలయానికి వచ్చి, మండలంలోని గ్రామాల్లో కూడా క్రీడా ప్రాంగణాలను అధికారులు హడావుడిగా పరిశీలించారు. క్రీడలు నిర్వహించడంలో మాత్రం అధికారులు నిర్లక్ష్యంగానే వ్యవహరిసఉ్తన్నారు. ఆడుదాం ఆంధ్రా - అందరి ఆట మెగా స్పోర్ట్స్ గేమ్ ప్రోగ్రామ్ గ్రామ సచివాలయాల నుండి నగర ప్రాంతాల వరకు క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బాడ్మింటన్ ఆటల ద్వారా యువత జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అత్యుత్తమ క్రీడాకారులుగా మారాలనుకుంటే కనీసం మండల కేంద్రాల్లో కూడా క్రీడలు నిర్వహించిన దాఖలాలు లేవు. ప్రభుత్వ ఆదేశాలు ఏ మేరకు అమలు చేస్తున్నారనేది స్పష్టంగా అర్థమవుతుంది.

## అయోధ్య నుండి వచ్చిన శ్రీరాములవారి అక్షింతలు పంపిణీ

కారంపూడి, జనవరి 4 ప్రభాతవార్త: అయోధ్యలోని శ్రీరామ మందిరం ప్రతిష్టకు ఏర్పాటు చేసిన అక్షింతలు గురువారం మండల కేంద్రానికి చేరాయి. ఆర్యవైశ్య సంఘం నాయకుడు భవిరిశెట్టి రామారావు, నరసింహారావులు మండలంలోని చినగార్లపాడు గ్రామంలో ప్రతి ఇంటికి అందించటానికి 400 ప్యాకెట్లను అందజేశారు.



# 'ప్రభుత్వ జూనియర్ కళాశాల' సాంగ్

ప్రణవ్, షజ్ఞ శ్రీ హీరో హీరోయిన్లుగా పులకురం దర్శకత్వంలో కొవ్వూరి అరుణ సమర్పణలో భువన్‌రెడ్డి కొవ్వూరి నిర్మాతగా వస్తున్న సినిమా ప్రభుత్వ జూనియర్ కళాశాల ... గతంలో ఈసినిమా నుంచి ఫస్ట్ గ్లింప్స్, టీజర్, సాంగ్ విడుదలై మంచి స్పందన అందుకున్నాయి... ఇపుడు ఈసినిమాకు సంబంధించిన రెండోపాట చల్లగాలి... అంటూ సాగే రొమాంటిక్ .. వీడియో సాంగ్‌ను విడుదల చేశారు.. ఇప్పటి వరకు లిరికల్ సాంగ్స్ రిలీజ్ అవ్వటమే కానీ ఫస్ట్‌టైం మూవీకి సంబంధించిన వీడియో సాంగ్ మూవీ రిలీజ్‌కి ముందే రిలీజ్ చేయటం కొత్తగా ప్లాన్ చేశారు. ఈ కార్యక్రమానికి సీనియర్ జర్నలిస్టు ప్రభు హాజరయ్యారు.. అనంతరం ఆయన మాట్లాడుతూ, 2000కి బ్యాక్‌డ్రాప్ నేటివిటికీ తగ్గట్టుగా సినిమాను తీసుకొచ్చారు.. విజువల్స్ చాలా



బాగునానానయి... మంచి సినిమా , మంచి కంటెంట్‌కి మీడియా సపోర్ట్ ఎపడూ ఉంటుందన్నారు.. దర్శ కుడు శ్రీనాథ్ పులకురం మాట్లాడుతూ, ఈ కాలంలో ప్రైవేటు కాలేజీలు తప్ప ప్రభుత్వ జూనియర్ కళాశాల అనే మాట తక్కువ విన్పిస్తోందని అన్నారు.. 2000కు బ్యాక్ డ్రాప్‌లో పుంగనూరు గ్రామం లో జరిగిన రియల్ ఇన్సిడెంట్ ఆధారంగా ఈ సినిమాను తెరకెక్కించటం జరిగిందన్నారు. చిన్న సినిమా పెద్ద సినిమా అని చూస్తున్నారు. కానీ మేము ఒక మంచి సినిమా మంచి బ్యానర్ అండ్ డీసెంట్ బడ్జెట్‌తో సినిమాను తెరకెక్కించామని తెలిపారు.. ఈసినిమాతో ఆడియెన్స్ ఆశీర్వదిస్తారని కోరుకుంటున్నానని అన్నారు. నిర్మాత భువన్‌రెడ్డి కొవ్వూరి మాట్లాడుతూ, శ్రీనాథ్ చెప్పిన కథ బాగా నచ్చి తనని నమ్మి కథను నమ్మి సినిమా దర్శకుడు అని పేరే కానీ అన్నీ దగ్గరుండి చూసుకుని మంచి కాన్సెప్ట్‌తో కొత్తకథగా ఈసినిమాను మీ ముందుకు తీసుకురాబోతున్నారని తెలిపారు.. సినిమా మంచి సక్సెస్ అవుతుందనే నమ్మకం ఉందన్నారు. కార్యక్రమంలో హీరో ప్రణవ్, హీరోయిన్ షజ్ఞశ్రీ తదితరులు మాట్లాడారు.

# ఘనంగా 'ప్రేమకథ' ప్రీరిలీజ్ వేడుక

కిశోర్ కెఎస్‌డి, దియా సితెపల్లి హీరో హీరోయిన్లుగా నటించిన చిత్రం ప్రేమ కథ... ఈచిత్రాన్ని టాంగా ప్రొడక్షన్స్ ఎల్‌ఎల్‌పి , సినీ వ్యాలీ మూవీస్ సంయుక్తంగా నిర్మించాయి... విజయ్ మట్టపల్లి, సుశీల్ వాజపిల్లి, శింగనమల కల్యాణ్ నిరానమతలు.. ఉపేందర్ గౌడ్ ఎర్ర సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. . శివశక్తి రెడ్ డీ దర్శకత్వం వహించారు.. రేపు ప్రేమకథ సినిమా గ్రాండ్‌గా థియేటర్స్‌లో రిలీజ్ కు రెడీ అవుతోంది. కాగా ప్రీరిలీజ్ ఈవెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు.. నటుడు రాజ్ తిరందాసు మాట్లాడుతూ, ప్రేమకథ సినిమాలో తాను శంకర్ అనే



క్యారెక్టర్‌లో నటించినట్టు తెలిపారు. హీరోకు మంచి ఫ్రెండ్‌గా కన్పిస్తానని అన్నారు.. ప్రతి సందర్భంలోన అతని వెంటే ఉంటాడనానరు.. మంచి క్యారెక్టర్ ఇచ్చిన దర్శకుడు శివగారికి థాంక్స్ అన్నారు.. దర్శకుడు శివశక్తి రెడ్‌డీ మాట్లాడుతూ, ప్రేమకథ రియాల్టీకి దగ్గరగా ఉండే సినిమా అన్నారు. కార్యక్రమంలో నిర్మాత విజయ్, నిర్మాత సుశీల్, హీరో కిషోర్ కెఎస్టీ, నటుడు నేత్ర సాయ, హీరోయిన్ దియా సితెపల్లి, బిగ్‌బాస్ అమర్ దీప్, శుభశ్రీ, శోభ శెట్టి తదితరులు మాట్లాడారు.



న్యూ ఫోటో లుక్: రాయల్



లేటెస్ట్ ఫోటో షూట్: మౌనిక, దిశాపటానీ

# రిలీజ్‌కు రెడీ అయిన 'గేమ్ ఆన్'



గీతానంద్, నేహా సోలంకి జంటగా నటిస్తున్న చిత్రం గేమ్ ఆన్. గోల్డెన్ కస్తూరి క్రియేషన్స్ అండ్ గ్లోబల్ వింగ్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై దయానంద్ దర్శకత్వంలో రూపొందు తోంది. ఈచిత్రం ఫిబ్రవరి 2న గ్రాండ్‌గా విడుదలకు సిద్ధమవుతోందని అన్నారు.. టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. ఇటీవలనే సెన్సార్ పూర్తిచేసు కుంది. గీతా నంద్ ఈచిత్రంతో హీరోగా నెక్ట్స్ లెవల్‌కు చేరుకుం టారని అన్నారు. తాను కార్తికేయ 2తో గుర్తింపు తెచ్చుకున్న ఆదిత్య మీనన్ బాగా నటించా రని అన్నారు ఈచిత్రం లోని పాత్రలన్నీ రియల్ టైమ్ సైకాలజీ గేమ్ లోకి ఎలా ప్రవేశిస్తా రన్నారు.

# ప్రేమ కథ పరిచయం

కింగ్ నాగార్జున అక్కినేని తాజా చిత్రం నా సామిరంగ... శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ నా సామి రంగ నుంచి భాస్కర్ రాజ్ తరుణ్ 80లో ప్రేమకథ అన్నారు.. ప్రమోషనల్ కంటెంట్‌తో ఆసక్తి రేపుతోంది.. పోస్టర్లు, ఫస్ట్ టీజర్, పాటలకు మంచి స్పందన వచ్చింది.. గురువారం మేకర్స్ 'నా



సామిరంగ' . రాజ్‌తరుణ్, రుక్సార్ జోడీగా నటించారు.. వారి వింటేజ్ స్టోరీస్, చాలా ప్రజెంట్‌గా మనసుని హత్తుకునేలా ఉంటాయన్నారు. జనవరి 14న సంక్రాంతి కానుకగా ఈచిత్రం విడుదల కానుందని తెలిపారు.

# 'నా సామిరంగ'లో మంగ

కింగ్ నాగార్జున అక్కినేని హెల్సమ్ ఎంటర్‌టైనర్ నా సామిరంగ... ప్రముఖ కొరియోగ్రాఫర్ విజయ్ బిన్ని దర్శకత్వం వహిస్తున్నారు.. ఈచిత్రం అందరినీ ఆకట్టుకునే ప్రమోషనల్ కంటెంట్‌తో ఆసక్తిని రేకెత్తిస్తోంది... పోస్టర్లు, ఫస్ట్ టీజర్, పాటలకు మంచి స్పందన వచ్చింది. గురవుఆరం మేకర్స్ నా సామిరంగ నుంచి మంగ పాత్రలో మిల్నా మీనన్‌ను పరిచయం చేశారు.. ఫస్ట్‌లుక్ పోస్టర్‌తో మిర్నా మీనన్ సంప్రదాయం ఉట్టిపడే చీరకట్టులో కన్పించారు.. మంచి ప్రేమకథ,స్నేహం, భావోద్వేగాలు, మాస్, యాక్షన్ ఎలిమెంట్స్ కూడిన నా సామిరంగ... సంక్రాంతికి పర్ఫెక్ట్ మూవీ... అన్నీ



ప్రామిసింగ్‌గా ఉనానయి.. ఈచిత్రంలో నాగార్జున సరసన అశికా రంగనాథ్ హీరోయిన్‌గా నటిస్తోంది.. శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ పై శ్రీనివాస చిట్టూరి హైబడ్జెట్‌తో ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. ఆస్కార్ విజేత కీరవాణి సంగీతం అందిస్తున్న ఈచిత్రాన్ని పవన్‌కుమార్‌సమర్పిస్తున్నారు.. శివేంద్ర రాశరథి సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. బ్లాక్‌బస్టర్ రైటర్ ప్రసన్న కుమార్ బెజవాడ ఈచిత్రానికి మాటలు అందించారు. నా సామిరంగ మూవీ జనవరి 14న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.

# 'పింకీ' షూటింగ్ కంప్లీట్

విఆర్ పి క్రియేషన్స్ పతాకంపై పి.పద్మాతి సమర్పణలో కిరణ్, మౌర్యాణి జంటగా నటించారు. సుమన్, శుభలేఖ సుధాకర్ , రవి అట్లూరి ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం పింకీ. సీరపు రవికుమార్ దర్శకత్వం వహించారు.. పసుపులేటి వెంకట రమణ నిర్మిసునతన్న ఈచిత్రం అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని ఫిబ్రవరి మొదటి వారంలో గ్రాండ్‌గా విడుదలకు సిద్ధమైంది.. ఈ



సందర్భంగా తాజాగా ఫిలిం ఛాంబర్‌లో మీడియాతో మాట్లాడారు.. నిర్మాత తుమ్మలపల్లి రామసత్యనారాయణ మాట్లాడుతూ, జనం జరిగిన కథ చిత్రాలు చేసిన దర్శక,నిర్మాత పసుపులేటి వెంకట రమణగారు అన్నారు. ఆయన దర్శకుడు అయ్యిండి మరో దర్శకుడికి అవకాశం కల్పించటం గొప్ప విషయం అన్నారు. తన నిర్మాణంలో వస్తున్న పింకీ ఘన విజయం సాధించాలని కోరుకుంటున్నానన్నారు. . మరో అతిథి సాయి వెంకట్ మాట్లాడుతూ, ఈ మధ్యే వెంకట రమణగారు జనం అనే సినిమాతో విజయం సాధించారని అన్నారు. సుమన్‌గారు విభిన్నమన పాత్రలో నటిస్తుననట్టు పోస్టర్‌ను చూస్తే తెలుస్తోందన్నారు. కార్యక్రమంలో నటుడు రవి అట్లూరి,హీరో కిరణ్, నిర్మాత పసుపులేటి వెంకట రమణ, ప్రొడ్యూసర్ కౌన్సిల్ సెక్రటరీ ప్రసన్నకుమార్ తదితరులు మాట్లాడారు.

**క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి ఫస్ట్ ఇండియన్ ఒరిజినల్ సూపర్ హీరో మూవీ హనుమాన్.. తేజ సజ్జ హీరోగా నటించిన ఈసినిమా మాగ్నమ్ ఓవర్ టీజర్, ట్రైలర్‌కుమంచి స్పందన వచ్చింది.. ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్స్ కె.నిరంజన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు..**

**నిర్మాతగా ఇది మీ మొదటి సినిమా కదా.. ఈ అనుభవం ఎలా ఉంది?**

చాలా ఆనందంగా ఉంది.. తొలి సినిమానే ఇంతగ్రాండ్ స్కిల్స్‌లో చేయటం, సంక్రాంతి రావటం సంతోషంగా ఉందన్నారు.. సోసియో ఫాంటసీ ఎలిమెంట్స్‌తో ఉంటుందనానరు.. సూపర్ హీరో జానర్ మూవీ ఆంజనేయస్వామి చిరంజీవి, ఆయన ఇప్పటికీ హిమాలయాల్లో తపస్సు చేస్తూ ఉన్నారని మనన నమ్ముతామని,హనుమాన్ మన రియల్, యూనివర్సల్ సూపర్ హీరో ఆంజనేయ స్వామిని ఎలా చూద్దామని అనుకుంటారో ఈసినిమా చూసి బయటికి వచ్చినపుడు అది ఫుల్‌ఫిల్

## 'హను-మాన్' అత్యద్భుతంగా ఉంటుంది..



అవుతుందనానరు. సినిమా చూసిన ప్రేక్షకులంతా చాలా ఆనందంగా ఉంటారన్నారు.

**హనుమాన్ ముందు అనుకున్న బడ్జెట్ కంటే ఎక్కువైయిందని విన్నాం?**

అవును.. ఐదారు రెట్లు పెరిగింది.

**ఇంత నమ్మకాన్ని ఇచ్చిన కంటెంట్ ఏంటి?**

దర్శకుడు విజన్,,. ఈకథ చెప్పినపుడే గ్లోబల్ ఆడియెన్స్‌ను ఆకట్టుకునేలా ఉంది.. మార్వెల్ డిసిలా మన ఇండియన్ సినిమాకు ఒక ఫ్రాంచైజీ లేదు. అలా మనకీ ఒక ఫ్రాంచైజీ ఉండాలని హనుమాన్ చేశాం... ఇంతింతై అన్నట్టుగా ఇది పెద్దది అవుతుందనే నమ్మకంతో చేశాం.. మా నమ్మకాన్ని నిజం చేస్తూ బిజినెస్ అద్భుతంగా జరిగింది

**హనుమాన్ గ్లోబల్ సక్సెస్ అయ్యే చిత్రమని మీకు ఎపుడు అన్పించింది?**

టీజర్ విడుదలైన తర్వాత మంచి స్పందన వచ్చింది. ఒక్క నెగెటివ్ కామెంట్ కూడ రాలేదు.. ఈ డిజిటల్ యుగంలో ఇలాంటి ఫీట్ సాధించటం చాలా అరుదు..అపుడే ఇది గ్లోబల్ విజయం సాధిస్తుందనే నమ్మకం కలిగింది.. ఈసినిమా కంటెంట్‌కు కావాల్సిన ప్రతిదీ ఎక్కడా రాజీపడకుండా సమకూర్చాలని నిర్ణయించుకున్నాం.

**ఈచిత్రం ఎలా ఉండబోతోంది?**

హనుమాన్ ట్రైలర్ అందరికీ అద్భుతంగా అన్పించింది.. ట్రైలర్ అంటే పదిరెట్లు అద్భుతంగా ఉం టుంది సినిమా... వందశాతం ప్రేక్షకులకు నచ్చుతుంది.

**మీ కొత్త ప్రాజెక్టులు?**

మా బ్యానర్ నుంచి ఫిబ్రవరిలో మల్టిపుల్ సర్‌ప్రైజింగ్ అనౌన్స్‌మెంట్స్ ఉంటాయి.

# బెయిల్‌పై వచ్చిన మాజీ మోడల్ దారుణ హత్య




**ముంబయి, జనవరి 4:** గ్యాంగ్‌స్టర్ సందీప్ గడోలీ హత్య కేసులో ఏడేళ్లపాటు జైలులో ఉండి ఇటీవలే బెయిల్‌పై బయటకు వచ్చిన మాజీ మోడల్ దివ్య పహుజా (27) నిన్న గురుగ్రామ్‌లో దారుణ హత్యకు గురైన ఘటన కలకలం రేపింది. తాజాగా ఈ కేసుకు సంబంధించిన సిసిటివి ఫుటేజీని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అభిజిత్‌సింగ్ సహా మొత్తం అయిదుగురు వ్యక్తులు ఈ ఘాతుకానికి పాల్పడినట్లు పోలీసులు నిర్ధారించారు. దివ్య మృతదేహాన్ని మాయం చేసేందుకు ప్రయత్నిస్తుండగా వీరిలో ముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ప్రధాన నిందితుడు అభిజిత్ దివ్యనుహోటల్ రూమ్‌కు తీసుకెళ్లి కాల్చి చంపినట్లు పోలీసులు తెలిపారు. హోటల్ యజమాని అయిన తనను అశ్లీల ఫొటోలతో బెదిరించి డబ్బులు డిమాండ్ చేయడం వల్లనే ఆమెను హతమార్చినట్లు అభిజిత్ అంగీకరించినట్లు పోలీసులు పేర్కొన్నారు. దివ్య సోదరి నైనా పహుజా వాదన మరోలా ఉంది. సందీప్ గడోలీ సోదరి సుదేశ్ కటారియా, సోదరుడు బ్రహ్మ ప్రకాశ్‌లే కలిసి అభిజీత్‌తో హత్య చేయించారని ఆరోపించింది. గడోలీ హత్య విషయానికి వస్తే 6 ఫిబ్రవరి 2016లో ముంబైలో జరిగిన కాల్పుల్ల గడోలీ మరణించాడు. గర్ల్‌ఫ్రెండ్ దివ్య సాయంతో ఉచ్చులోకి లాగి అతడిని చంపేసినట్లు ఆరోపించారు. ఈ కేసులో ఏడేళ్లపాటు జైలులో ఉన్న దివ్య ఇటీవలే బెయిల్‌పై బయటకు వచ్చింది. అంతలోనే ఆమె హత్యకు గురికావడం కలకలం రేపింది.

**బ్లాక్‌మెయిల్‌చేస్తోందనే చంపేసా: దివ్య హత్య కేసులో నిందితుడి అంగీకారం**

మాజీ మోడల్ గ్యాంగ్‌స్టర్ సందీప్ గడోలి ప్రియురాలు దివ్య పహూజా హత్యకేసులో

## అశ్లీల ఫొటోలతో బెదిరిస్తోందనే చంపేశానన్న హోటల్ యజమాని!

పోలీసులు దర్యాప్తును ముమ్మరంచేసారు. హత్యానంతరం గురుగ్రామ్ హోటల్‌నుంచి మృతదేహాన్ని తరలించిన బిఎండబ్ల్యు కారును పోలీసులు పంజాబ్‌లోని పాటియాలాలో గుర్తించారు. కారులో దివ్యమృతదేహం ఉందాలేదా అనే అంశం పోలీసులు ఇంకా ధృవీకరించలేదు. పాటియాలాలోని బస్‌స్టేషన్‌లో బిఎండబ్ల్యు కారు పార్క్‌చేసి ఉందని గురుగ్రామ్‌పోలీస్, క్రైమ్ డిప్యూటి కమిషనర్ విజయప్రతాప్‌సింగ్ తెలిపారు. దివ్య మృతదేహాన్ని పంజాబ్‌కు తరలించినట్లు అనుమానిస్తున్న నిందితులు బాల్‌రాజ్, రవి బంగార్ పరారీలో ఉన్నారని వీరికోసం గాలిస్తున్నట్లు ఆయన తెలిపారు. దివ్యతోపాటు ప్రధాన నిందితుడు అభిజీత్‌సింగ్‌కు చెందిన సెల్‌ఫోన్లను స్వాధీనంచేసుకుంటున్నట్లు చెప్పారు. అయితే దివ్యవద్ద మరో ఫోన్ ఉందని, ఆమె సోదరిచెప్పిందని దానికోసం కూడా పోలీసులు వెతుకుతున్నారని తెలిపారు. కాగా పహూజా తన ప్రియుడు గ్యాంగ్‌స్టర్ సందీప్ గడోలి హత్యకేసులో ఏడేళ్ల జైలుశిక్ష అనుభవించి జూన్‌లో బెయిల్‌పై విడుదలయ్యాడు. గురగ్రామ్ లోని ఒక హోటల్‌లో విగతజీవిగా కనిపించారు. హోటల్‌యజమాని అభిజీత్ ఆమెను దారుణంగా హతనయచేసినట్లు పోలీసులు గుర్తించారు. సిసిటివి ఫుటేజిని పోలీసులు స్వాధీనంచేసుకుని అభిజీత్ సింగ్‌సహా మొత్తం ఐదుగురు వ్యక్తులు ఈఘాతుకానికి పాల్పడినట్లు పోలీసులు నిర్ధారించారు. దివ్య మృతదేహాన్ని మాయంచేసేందుకు ప్రయత్నిస్తుండగా వీరిలోముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అభిజీత్ మంగళవారం రాత్రే దివనయను హోటల్‌రూమ్‌కు తీసుకెళ్లి కాల్చిచంపినట్లు పోలీసులు తెలిపారు. తనకు చెందిన కొన్ని అశ్లీలఫోటోలు దివ్యఫోన్‌లో ఉన్నాయని, వాటిని డిలీట్‌చేయాలని చెప్పినా ఆమె వినిపించుకోలేదని నిందితుడు పోలీసులకు చెప్పినట్లుసమాచారం.

ఆఫోటోలతో అనేకసార్లు బ్లాక్‌మెయిల్‌కు పాల్పడి డబ్బులు డిమాండ్ చేయడంవల్లే ఆమెను హతమార్చినట్లు అభిజీత్ అంగీకరించినటున లపోలీసులు పేర్కొన్నారు. దివ్య సోదరినైనా పహూజా వాదన మరోలా ఉంది. సందీప్ గడోలి సోదరి సుధేష్ కటారియా, సోదరుడు బ్రహ్మ ప్రకాశ్‌లేకలిసి అభిజీత్‌తో హత్యచేయించారని ఆరోపించింది. గడోలి పరంగాచూస్తే 2016 ఫిబ్రవరి ఆరున ముంబైలో పోలీసులు జరిపిన ఎన్‌కౌంటర్‌లోమరణించాడు. ఆతని గర్ల్‌ఫ్రెండ్ అయిన దివ్య పహూజా సందీప్ వివరాలను పోలీసులకు చేరవేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈకేసులో ఏడేళ్లపాటు జైలులో ఉన్న దివ్య ఇటీవలే బెయిల్‌పై బయటకు వచినచంది. అంతలోనే ఆమె హత్యకు గురికావడం కలకలంరేపింది.



## 73కు పెరిగిన భూకంప బాధితులు

**టోక్యో,జనవరి 4:**నూతన సంవత్సరం రోజునే భూకంపం బారిన పడిన జపాన్ సహాయక చర్యలు యుద్ధ ప్రాతిపదికన కొనసాగుతున్నాయి. ఇషికావా ప్రిఫెక్చర్‌లో రిక్టర్ స్కేల్‌పై 7.6 తీవ్రతతో వచ్చిన భూకంపంలో ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 73కి పెరిగింది.భారీ వర్షాలు, చంపేసే చలి కారణంగా సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడుతోందని, అయినా సరే సహాయక చర్యల్ని ముమ్మరం చేసినట్లు ప్రధాని ముపియోకిషిదా చెప్పారు. సగం కూలిక భవనాల కింద ఇంకా చాలామంది చిక్కుకుని ఉన్నారని సహాయక సిబ్బంది అంచనా వేశారు. రాత్రంతా కేవలం నాలుగు డిగ్రీ సెల్సియస్ ఉష్ణోగ్రత ఉండడంతో చలిలో శిథిలాల వద్ద అన్వేషణ, గాలింపులకు ఆటకం ఏర్పడింది.

## ఇరాన్‌లో పేలుళ్లపై భారత్ దిగ్భ్రాంతి

**న్యూఢిల్లీ, జనవరి 4:** ఇరాన్‌లో జరిగిన జంట పేలుళ్లపై భారత్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేసింది. అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోవడం బాధించిందని విచారం వ్యక్తం చేసింది. ఈ మేరకు భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. 'ఇరాన్‌లోని కెర్మన్ నగరంలో చోటు చేసుకున్న బాంబు పేలుళ్ల తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేశాయి. ఈకఠినసమయంలో ఇరాన్ ప్రభుత్వం, పౌరులకు మాసానుభూతి తెలియచేస్తున్నాం. క్షతగాత్రులు త్వరలో కోలుకోవాలని ప్రార్థిస్తున్నాం' అని జైశ్వాల్ పేర్కొన్నారు. కెర్మన్ నగరంలో బుధవారం జరిగిన జంటపేలుళ్లలో దాదాపు100 మంది మృతి చెందగా, 200మందికిపైగా గాయపడ్డారు.

## అయోధ్య రామాలయంలో భక్తులకిచ్చే ప్రసాదం ఇదే



### తింటే వ్యాధులు దూరం!

**లక్నో, జనవరి 4:** దేవాలయాల్లో ప్రసాదానికి ప్రత్యేకత ఉంటుంది. కొంత మంది కేవలం ప్రసాదాల కోసమే గుళ్లకు వెళ్తారు. తిరుపతిలో లడ్డూ.. అన్నవరంలో గోధుమనూకతో చేసిన ప్రసాదం, విజయవాడ కనకదుర్గమ్మ ఆలయంలో పులిహోర.. శబరిమల అయ్యప్ప ఆలయంలో అవరణ పాయసం.. షిర్డీలో దూద్‌పేడా.. శ్రీకృష్ణ దేవాలయంలో మఖన్‌మిశ్రీ, ఇలా వేటకవే ప్రత్యేకత. మరి త్వరలోనే ప్రారంభం కానున్న అయోధ్య రామమందిరంలో ప్రసాదంగా ఏమి ఆందిస్తారనే ఆసక్తి నెలకొంది. రామమందిర ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. ఈ నెల 22న ప్రాణప్రతిష్ఠ తర్వాత దర్శనంకోసం భక్తులకు అనుమతించనున్నారు. అయితే, రామాలయ సందర్శనకు వచ్చే భక్తులకు అందజేసే ప్రసాదం విషయంలో శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రసాదంగా ఏలకులను (ఇలాచీ దానా) అందించాలని ట్రస్టు నిర్ణయించింది. ఇది తీసుకుంటే ఆరోగ్యానికి చాలా మేలు జరుగుతుందని అంటున్నారు. పంచదార, ఏలకులతో తయారుచేసి ఇలాచీదానును ఇప్పటికే దేశంలోని కొన్ని ఆలయాలల్లో భక్తులకు అందిస్తున్నారు.

దీంతో ఈ ప్రసాదం తయారీ బాధ్యతను రామ్‌విలాస్ అండ్ సన్స్ దుకాణానికి రామజన్మభూమి ట్రస్ట్ అప్పగించింది. ప్రసాదం తయారీ సంస్థ యజమాని బోల్ చంద్రగుప్తా మాట్లాడుతూ.. 'ఇలాచీదానా ఉదర సంబంధిత సమస్యలను పరిష్కరిస్తుంది.. పూర్వాంచల్ ప్రాంతం నుంచి కూడా వచ్చి దీన్ని ప్రసాదంగా మా వద్ద కొనుగోలు చేస్తారు' అని చెప్పారు. ప్రాణప్రతిష్ఠ జరగనున్న జనవరి 22లోపు 5 లక్షల ఇలాచీ దానా ప్రసాదం ప్యాకెట్లను ఆలయ ట్రస్టుకు అందించేందుకు తాము కృషి చేస్తున్నామని వివరించారు.

యాలకుల గింజల వల్ల ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయని గుప్తా అన్నారు. దీనిలో పొటాషియం, మెగ్నీషియం సహా పలు ఔషధ గుణాలు ఉన్నాయని వివరించారు. ఇది ఉదర సంబంధిత సమస్యలకు చాలా చక్కగా ఉపయోగపడుతుందని తెలిపారు.

## షాకింగ్ ఘటన.. కోర్టులోనే జడ్జిపై దాడి చేసిన నిందితుడు!




**వాషింగ్‌టన్,జనవరి 4:** అమెరికాలోని కోర్టులో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. బెయిల్ నిరాకరించారన్న కోపంతో నిందితుడు తీర్పు చెబుతున్న జడ్జిమీదకు దూసుకెళ్లి దాడి చేశారు. ఈ అనూహ్య పరిణామం లాస్‌వెగాస్‌లోని కోర్టు హాలులో జరిగింది. ఈ దాడికి సంబంధించిన దృశ్యాలు కోర్టులోని సీసీటీవీ కెమెరాలో రికార్డయ్యాయి. వివరాల ప్రకారం లాస్ వెగాస్‌లోని క్లార్క్ కౌంటీ డిస్ట్రిక్ కోర్టులో క్రిమినల్ కేసుపై విచారణ జరుగుతోంది. ఈ కేసులో నిందితుడు 30 ఏళ్ల డియోబ్రా రెడెన్‌కు బెయిల్ ఇచ్చేందుకు మహిళా జడ్జి మేరికే హోల్డ్స్ నిరాకరించారు.

దీంతో రెచ్చిపోయిన నిందితుడు ఒక్కసారిగా జడ్జి బెంచ్ వద్దకు దూసుకొచ్చాడు. న్యాయమూర్తి వద్దకు దూకి దాడి చేశారు. పిడికిలితో పదేపదే కొట్టడంతో సాయం కోసం ఆమె కేకలు వేసింది. ఆమె పక్కనే ఉన్న క్లర్క్,సెక్యూరిటీ సిబ్బంది వెంటనే స్పందించి అతడిని అడ్డుకోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. అయితే నిందితుడి దాడిలో జడ్జితో సహ ఆమె సహాయకుడికి స్వల్పంగా గాయాలయ్యాయి.

ఇదంతా నిమిషాల వ్యవధిలో జరిగిపోయంది. నిందితుడి చర్యతో అక్కడ భయానక పరిస్థితి ఏర్పడింది. అనంతరం నిందితుడిని అరెస్ట్‌చేసి అతడిపై కొత్త నేరారోపణలు మోపి జైలుకు తరలించారు.

# సెక్స్ కుంభకోణంలో..
# బిల్‌క్లింటన్ సహా ప్రముఖుల పేర్లు!



**వాషింగ్‌టన్, జనవరి 4:** జెఫ్రీ ఎప్‌స్టీన్ సంబంధించిన సెక్స్ కుంభకోణం కేసుపత్రాలను అమెరికాలోని ఒక కోర్టు తాజాగా బహిర్గతం చేసింది. ఇందులో మాజీ అధ్యక్షుడు బిల్ క్లింటన్ సహా పలువురు ప్రముఖుల పేర్లు ఉన్నాయి. అమెరికాను కుదిపేసిన హైప్రోఫైల్ సెక్స్‌కుంభకోణం మరోసారి తెరపైకి వచ్చింది. ప్రముఖ ఫైనాన్షియర్ జెఫ్రీ ఎఫ్‌స్టీన్ దుర్మార్గాల చిట్టాలు న్యూయార్క్ కోర్టు తాజాగా బయటపెట్టింది. ఈకేసుకు సంబంధించిన రహస్య పత్రాలను బహిర్గతం చేసే ప్రక్రియను ప్రారంభించారు.

తొలి విడతగా 40పత్రాలను విడుదల చేశారు. ఈ కుంభకోణంలో అమెరికా మాజీ అధ్యక్షులు బిల్ క్లింటన్, డొనాల్డ్‌ట్రంప్‌సహా పలువురు ప్రముఖులు, సంపన్నుల పేర్లు బయటకు వచ్చాయి. తాజాగా విడుదల చేసిన పత్రాల్లో చాలా వరకు ఎప్‌స్టీన్ కేసుకు సంబంధించిన న్యూస్‌పేపర్ కథనాలు.. టీవీ డాక్యుమెంటరీలు, ఇంటర్వ్యూలు, బాధితుల వాంగ్మూలాలు ఉన్నాయి.అమెరికా మాజీ అధ్యక్షుడు బిల్ క్లింటన్‌తో ఎప్‌స్టీన్ సాన్నిహిత్యం, బ్రిటన్ రాజకుటుంబానికి చెందిన ప్రిన్స్ ఆండ్రూపై వచ్చిన ఆరోపణల వంటి వివరాలు వీటిలో ఉన్నాయి.ఈ డాక్యుమెంట్లలో పాప్ ఐకాన్ మైఖెల్ జాక్సన్, మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సహా దాదాపు 200 మంది ప్రముఖుల పేర్లు ఉండటం గమనార్హం.ఎప్‌స్టీన్‌పై ఆరోపణలు చేసిన జొహన్నా సోబెర్గ్ ఇచ్చిన వాంగ్మూలంలో మైఖెల్ జాక్సన్ ప్రస్తావన ఉంది.ఎప్‌స్టీన్‌కు చెందిన ఫ్లోరిడాలని పామ్ బీచ్ నివాసంలో తాను ఓసారి ఆయన్ను కలిసినట్లు పేర్కొన్నారు. అయితే అప్పుడు ఆ పాప్ స్టార్ తనను ఎలాంటి ఇబ్బందులకు గురి చేయలేదని తెలిపారు.

సోబెర్గ్ ఇచ్చిన మరో వాంగ్మూలంలో ఆమె ప్రిన్స్‌అంద్రూపై సంచలన ఆరోపణలు చేశారు. 2001లో తాను న్యూయార్క్ వెళ్లినప్పుడు ఎప్‌స్టీన్ వివాసంలో ఓ గ్రూప్ ఫొటో దిగామని ఆమె తెలిపారు. అప్పుడు ప్రిన్స్ తనని అసభ్యంగా తాకినట్లు పేర్కొన్నారు. ఇదే వాంగ్మూలంలో బిల్ క్లింటన్. ట్రంప్ పేర్లను కూడా ఆమెప్రస్తావించారు. 'న్యూయార్క్‌కు వెళ్తున్నప్పుడు వాతావరణ పరిస్థితులు అనుకూలించకపోవడంతో ఎప్‌స్టీన్ తన ప్రైవేట్ జెట్‌ను న్యూజెర్సీలోని అట్లాంటిక్ సిటీకి మళ్లించాడు. అక్కడ మేం కొన్నిగంటలపాటు ట్రంప్ క్యాసినోలో ఉన్నాం అయితే, నేను ఆయనని కలవలేదు. ఇక బిల్ క్లింటన్‌ను కూడా నెనెప్పుడూ ప్రత్యక్షంగా కలవలేదు. ఆయన బాలికలు, యువతులంటే ఇష్టమని ఎప్‌స్టీన్ ఓసారి నాతో అన్నాడు' అని సోబెర్గ్ వాంగ్మూలం ఇచ్చినట్లు ఆ పత్రాల్లో ఉంది. ఈ కేసులో బిల్ క్లింటన్ పేరు దాదాపు 50 సార్లు వచ్చినట్లు తెలుస్తోంది. గొలుసుకట్టు పథకాన్ని పోలినట్లు ఎప్‌స్టీన్ పాల్పడిన సెక్స్‌కుంభకోణం అగ్రరాజ్యాన్ని కుదిపేసిన విషయం తెలిసిందే. పేద, మధ్యతరగతి బాలికలు, యువతులకు భారీ మొత్తం డబ్బుఇచ్చి.. మరోయువతిని బంగ్లాకు తెస్తే ..పిలిపించి అఘాయిత్యాలకు పాల్పడేవాడు. బాధితురాలికి కొంత డబ్బు ఇచ్చి.. మరో యువతిని ఆ బంగ్లాకు తెస్తే ఇంకొంత మొత్తం కమిషన్ ఇస్తానని ఆశచూపేవాడు. దాదాపు రెండు దశాబ్దాలపాటు సాగిన ఈ చీకటి వ్యవహారం 2005లో బట్టబయలైంది. అప్పుడు అతడ్ని అతన్ని అరెస్టు చేసి కొన్ని నెలలు పాటు జైల్లో ఉంచారు. 2019లో మీటూ ఉద్యమం సమయంలో మరోసారి ఎప్‌స్టీన్‌పై ఆరోపణలు రాగా అతడిని అరెస్టు చేశారు. అదే ఏడాది అగస్టులో అతడు జైల్లో అనుమానస్పద స్థితిలో మరణించాడు. అతడు ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తేల్చారు.



# లక్షదీవుల్లో మోడీ స్నార్కెలింగ్!

**సముద్రగర్భంలో జీవరాశులను ప్రత్యక్షంగా వీక్షించిన ప్రధాని**

**న్యూఢిల్లీ, జనవరి 4:** లక్షద్వీప్‌లో ప్రధాని నరేంద్ర మోడీ పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడి ప్రకృతి అందాలను ఆయన ఆస్వాదించారు. సముద్రం ఒడ్డునకూర్చుని కొంతసేపు సేద తీరారు. అంతేకాదు సముద్రంలో స్నార్కెలింగ్ కూడాచేశారు. సముద్ర గర్భంలోని పగడపు దిబ్బలు, జీవరాశులను ప్రత్యక్షంగా వీక్షించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను ఆయన తన ఎక్స్ ఖాతాలో పంచుకున్నారు.

లక్షదీవుల సౌందర్యం, అక్కడి ప్రజల మమకారం చూసి నేనింకా సంభ్రమాశ్చర్యంలోనే ఉన్నా. ప్రకృతి అందాలు, ప్రశాంత మైన వాతావరణంతో ఈ దీవులు మనల్ని మంత్ర ముగ్ధులను చేస్తున్నాయి. 140 కోట్ల మంది భారతీయుల సంక్షేమం కోసం నేను మరింత కష్టపడి ఎలా పనిచేయాలో ఈవాతావరణం నాకు నేర్పింది. సాహసాలు చేయాలనుకునేవారు మీ లిస్ట్‌లో లక్షద్వీప్‌నుకూడా చేర్చుకోండి అని మోడీ రాసుకొచ్చారు. లక్షద్వీప్‌లో తాను స్నార్కెలింగ్ కూడా ప్రయత్నించినట్లు మోడీ తెలుపుతూ, ఆ చిత్రాలను కూడా షేర్ చేశారు.

పగడపు దీవులు, చేపల ఫొటోలు పంచుకున్నారు. ఇది ఎంతో అద్భుతమైన అనుభవం అని పేర్కొన్నారు. స్నార్కెలింగ్ అనేది సముద్రం లోపల ఈత కొడతారు. ఈ స్నార్కెలింగ్‌తో సముద్ర గర్భంలో పర్యావరణాన్ని, జీవరాశులను అన్వేషించవచ్చు.

## మకరజ్యోతికి పరిమితి మేరకే అనుమతి!



**తిరువనంతపురం, జనవరి 4:** కేరళలో ఇసుకేస్తే రాలనంత మంది అయ్యప్ప భక్తులు కేరళ అయ్యప్ప స్వామిని దర్శించుకునేందుకు రావడంతో భక్తుల సందడి కొనసాగుతోంది. శబరిమల అయ్యప్ప స్వామిని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులు భారీ సంఖ్యలో రావడంతో అయ్యప్పస్వామి దర్శనానికి ఆలస్యం అవుతుంది. ప్రస్తుతం శబరిమల అయ్యప్ప స్వామి దర్శనానికి 10 గంటల నుంచి 12 గంటల సమయం పడుతోంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల నుంచి భక్తుల రాక శబరిమలకు విపరీతంగా ఉంది. తెలుగు రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో మాలధారులు శబరిమలకు చేరుకుంటున్నారు. కేరళ అయ్యప్ప దర్శనానికి భక్తులు భారీగా వస్తున్న క్రమంలో ఈ మేరకు భక్తులు గంటల తరబడి లైన్‌లో వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. ట్రావెన్ కోర్ దేవస్థానం ఎన్ని ఏర్పాట్లు చేసినా అక్కడ వసతులు అరా కొరగానే ఉన్నాయి. అయితే శబరిమలకు పోటెత్తుతున్న భక్త జన సాగరం నేపథ్యంలో, భక్తుల రద్దీ దృష్ట్యా దేవస్థానం ట్రస్ట్ కీలక నిర్ణయం తీసుకుంది. మకరజ్యోతి దర్శనం కోసం పరిమితి మేరకే భక్తులను అనుమతి ఇస్తామని ట్రావెన్ కోర్ దేవస్థానం ట్రస్ట్ పేర్కొంది.

ఈ నెల 14న 40వేల మంది భక్తులకు, 15వ తేదీన 50వేల మంది భక్తులకు దర్శనం చేసుకోవడానికి అనుమతి ఇచ్చింది. అంతేకాకుండా 14, 15 తేదీలలో మహిళలు, పిల్లలు రావొద్దని భక్తులను కూడా అప్రమత్తం చేసింది. అంతేకాకుండా ఈ నెల 10వ తేదీ నుంచి స్పాట్ బుకింగ్‌లను రద్దు చేసినట్లు సంచలన ప్రకటన చేశారు. శబరిమలలో అయ్యప్ప స్వామిని ప్రతీరోజూ లక్షకు తక్కువ కాకుండా అయ్యప్ప భక్తులు దర్శించుకుంటున్నారు. నవంబరు 17 నుంచి డిసెంబరు 27 వరకు మండల దీక్షకు వచ్చిన భక్తులే 32 లక్షల మంది ఉన్నట్లు ట్రావెన్ కోర్ దేవస్థానం పేర్కొంది. దీంతో ఏకంగా 241 కోట్ల రూపాయల ఆదాయం వచ్చినట్లు వెల్లడించింది.

## నా అరెస్టుకు బిజెపి కుట్ర: కేజ్రీవాల్

**న్యూఢిల్లీ, జనవరి 4:** మద్యం కుంభకోణం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ మరోసారి ఇడి విచారణకు గైర్హాజరైన విషయం విదితమే. దీనిపై తాజాగా ఆయన స్పందించారు. ఈ కేసులో రెండేళ్లుగా దర్యాప్తు జరుగుతున్నా, ఎన్నికలకు ముందే తనకు సమన్లు ఎందుకు ఇచ్చారని ప్రశ్నించారు. మద్యం విధానంలో ఎలాంటి అవినీతి జరగలేదని, కేవలం తనను అరెస్టు చేసేందుకు బిజెపి చేస్తున్న కుట్ర ఇది అని దుయ్యబట్టారు. 'గత రెండేళ్లుగా ఈ మద్యం కుంభకోణంవార్త అనేక సార్లు వింటున్నాం. ఈ సమయంలో బిజెపి తమ ఏజెన్సీలను ఉపయోగించి అనేక ప్రాంతాల్లో సోదాలు జరిపించింది. పలువుర్ని అరెస్టు చేయించింది. కానీ ఈ తనిఖీల్లో అవినీతి సొమ్ము అంటూ ఒక్క పైసా కూడా బయటపడలేదు. ఒకవేళ నిజంగానే అవినీతి జరిగితే ఆ రూ.కోట్లన్నీ ఎక్కడికి వెళ్లాయి?' అని కేజ్రీవాల్ ప్రశ్నించారు. వాస్తవానికి మద్యం విధానంలో ఎలాంటి అవినీతి జరగలేదని, ఈ కేసులో తనను విచారించడం బిజెపి ప్రధాన లక్ష్యం కాదని ఢిల్లీ సిఎం అన్నారు. 'ఇడి సమన్లు చట్ట వ్యతిరేకంగా ఉన్నాయని మా లాయర్లు చెప్పారు.



అదే విషయాన్ని నేను ఇడి దృష్టికి తీసుకెళ్లా. కానీ వారి నుంచి ఎలాంటి వివరణా రాలేదు. నన్ను అరెస్టు చేయడానికే ఈ విచారణకు పిలుపునిస్తున్నారు. వచ్చే లోక్‌సభ ప్రచారం చేయకుండా నన్ను అడ్డుకోవడమే బిజెపి లక్ష్యం' అని కేజ్రీవాల్ అన్నారు. నిజాయితీ తన అతిపెద్ద ఆస్తి అని, ఇలాంటి తప్పుడు ఆరోపణలతో తన పేరును చెడగొట్టడానికి బిజెపి చేస్తోందని మండిపడ్డారు. ఈ కేసులో ఇప్పటికే కేజ్రీవాల్‌కు ఇడి మూడుసార్లు సమన్లు జారీచేయగా ఆయన విచారణకు హాజరు కాలేదు. ఆయన ఇంట్లో సోదాలు జరిపే అవకాశముందని పేర్కొన్నారు. ఈ ఆరోపణలను పోలీసు వర్గాలు తోసిపుచ్చాయి.

## సైనిక చర్యకు దిగుతామని హౌతీలకు అమెరికా వార్నింగ్

**వాషింగ్టన్, జనవరి 4:** హౌతీ తిరుగుబాటుదారులు ఎర్ర సముద్రంలో ఓడలపై దాడులను నిలిపివేయాలని అమెరికా సహా 12 మిత్రదేశాలు పిలుపునిచ్చాయి. లేనిపక్షంలో సైనిక చర్యను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరికలు జారీ చేశాయి. ఇదే చివరిసారి మరోసారి హెచ్చరికలు ఊహించకూడదని పేర్కొంటూ ఓ సంయుక్త ప్రకటనను విడుదల చేశాయి. గాజాలో ఇజ్రాయెల్ యుద్ధానికి వ్యతిరేకంగా హౌతీ ఉగ్రవాదులు ఎర్ర సముద్రంలో డిసెంబర్ 19 నుంచి ఇప్పటివరకు 23 దాడులకు పాల్పడ్డారు. చట్టవిరుద్ధమైన దాడులను తక్షణమే ముగించాలి. నిర్బంధించిన ఓడలు, సిబ్బందిని తక్షణమే విడుదల చేయాలని పిలుపునిస్తున్నాం. హౌతీలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసే చర్యలకు పాల్పడుతున్నారు. జలమార్గాలలో వాణిజ్య ప్రయాణాలపై బెదిరింపులకు పాల్పడితే తర్వాత జరిగే పరిణామాలకు వారే బాధ్యత వహించాల్సి ఉంటుంది అని అమెరికా మిత్రదేశాలు హెచ్చరించాయి. ఎర్ర సముద్రంలోఓడలపై హౌతీ తిరుగుబాటుదారుల దాడులతో అంతర్జాతీయ సహనం దెబ్బతింటుందని అమెరికా మిత్రదేశాలు సంయుక్త ప్రకటనలో పేర్కొన్నాయి. ఈ ప్రకటనపై అమెరికా, ఆస్ట్రేలియా, బహ్రెయిన్, బెల్జియం, కెనడా, డెన్మార్క్, జర్మనీ, ఇటలీ, జపాన్, నెదర్లాండ్స్, న్యూజిలాండ్, సింగపూర్, యునైటెడ్ కింగ్‌డమ్ సంతకాలు చేశాయి. ఇజ్రాయెల్‌పై అక్టోబర్ 7న హమాస్ ఉగ్రవాదుల దాడితో యుద్ధం ప్రారంభం అయింది. హమాస్ ఉగ్రవాదులను అంతం చేసే దిశగా ఇజ్రాయెల్ ముందుకు వెళుతోంది. గాజాపై భీకర యుద్ధం చేస్తోంది. ఇప్పటివరకు జరిగిన యుద్ధంలో హమాస్ వైపు 22వేలకు పైగా మంది మరణించారు. గాజాపై ఇజ్రాయెల్ యుద్ధాన్ని నిరసిస్తూ యెమెన్ ఆధారిత హౌతీ తిరుగుబాటుదారులు ఎర్ర సముద్రంలో ఓడలపై దాడులు చేస్తున్నారు.

## అమెరికాలో రాష్ట్రాల క్యాపిటల్ భవనాలకు బాంబు బెదరింపులు!

**న్యూయార్క్, జనవరి 4:** అమెరికాలో బాంబు బెదిరింపులు కలకలం రేపుతున్నాయి. పలు రాష్ట్రాల క్యాపిటల్ భవనాల్లో పేలుళ్లు జరుపుతామని బెదిరింపులు వచ్చాయి. దీంతో అప్రమత్తమైన పోలీసులు ఆయా భవనాలను ఖాళీ చేయించారు. కనెక్టికట్, జార్జియా, కెంటుకీ, మిచిగాన్, మిన్నెసోటా, మిస్సిస్సిప్పి, మిచిగాన్, మోంటానా స్టేట్ హౌస్ కార్యాలయాలకు బెదిరింపు వచ్చాయి. దుండగులు ఈ మెయిల్ ఐడి ద్వారా ఆయా కార్యాలయాలకు బెదిరింపు సందేశాలు పంపించారు. దీంతో ఆయా క్యాపిటల్ భవనాలను ఖాళీ చేయించి బాంబు స్క్వాడ్ బృందాలు గాలింపు చేపట్టాయి. అయితే ప్రస్తుతానికి ఎలాంటి పేలుళ్ల ఆనవాళ్లు లభించలేదని అధికారులు తెలిపారు. దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు. మరోవైపు అమెరికా దాడిలో మరణించిన ఇరాన్ జనరల్ ఖాసీం సులేమానీ సంస్మరణ ర్యాలీలో భారీ పేలుడు జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటన వెనుక అమెరికా, ఇజ్రాయల్ హస్తం ఉందని ఇరాన్ ఆరోపిస్తోంది.

# దక్షిణామూర్తికి విశేష అభిషేకాలు.. శనగలదండతో అలంకరణలు

**శ్రీకాళహస్తి,జనవరి 4 ప్రభాతవార్త:** దివ్యక్షేత్రం శ్రీకాళహస్తిలో వెలసిన దేవుళ్ళకు భక్తులు మొక్కులు తీర్చుకుంటూ భక్తి పారవశ్యంతో పులకిస్తున్నారు. ఈ నేపథ్యంలో గురుదక్షిణామూర్తికి షోడషాభిషేకాలు,పట్టణంలోని రెండు చోట్ల వెలసిన షిరిడి సాయి బాబా ఆలయాల్లో బాబాకు విశేష పూజలు,పారాయణం చేస్తూ భక్తి తో మొక్కుకున్నారు. ఈ నేపధ్యంలో కర్నాలవీధిలోనూ, మద్రాసు రోడ్డులో వెలసిన షిరిడి బాబా ఆలయాల్లో భక్తులు కిక్కిరిసిపోయారు. ఇక్కడ అన్నదానం వితరణలు చేసారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన పరివారదేవతలకు ఒక్కొక్క రోజు ఒక్కొక్క దేవునికి పూజలు, విశేష అభిషేకాలు నిర్వహిస్తున్నారు. పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. భోళాశంకరుని సన్నిధికి భక్తులు తండోపతండాలుగా తరలి వస్తున్నారు. నిత్యపూజలతో విరాజిల్లుతున్న ఆలయంలో అడుగుపెట్టి పునీతులౌతున్నారు. కాశీలో మునక శ్రీకాళహస్తిలో అడుగుపెట్టడం ముక్తికి మార్గంగా భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి ప్రధాన ఆలయం కంచుగడప వద్దకు అడుగుపెట్టగానే గురువు దర్శనభాగ్యం లభిస్తుంది. శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చిన భక్తులు స్వామి అమ్మవార్ల ప్రధాన ఆలయం కంచుగడప నుంచి ప్రవేశిస్తే మొదట దర్శనమిచ్చేది గురుదక్షిణామూర్తి. ఇక్కడి క్షేత్రపాలకుడు గురుదక్షిణామూర్తియే అంటారు. ఈ నేపథ్యంలో ఇక్కడ గురుసంక్రమణ సందర్భంగా ప్రత్యేక పూజలు,అభిషేకాలు



నిర్వహించటం ఆనవాయితి. అలాగే ప్రతి గురువారం స్వామి వారికి షోడషాభిషేకాలు నిర్వహించటం నిత్య పూజలుగా ఏర్పాటు చేసారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిత్యం ధార్మిక కార్యక్రమాలతో పునీతమౌతుంది. ఏ రోజు కా రోజు నిత్యసేవలతో స్వామి అమ్మవార్లు భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. ఇక్కడ నిర్వహిస్తున్న కాలసర్పదోష నివారణ పూజలకు వేలాది మంది భక్తులు తరలి వస్తుండగా పలు సేవలు భక్తులను ఆధ్యాత్మిక చింతనలో విలీనం చేస్తున్నాయి. ఇక్కడ వెలసిన దక్షిణామూర్తి క్షేత్రపాలకుడుగా విరాజిల్లుతున్నారు. ఈ ఆలయం వద్ద ప్రతి గురువారం విశేష పూజలు అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి. ఇక్కడ గురుసంక్రమణ సందర్భంగా నిర్వహించే పూజలకు ఎంతో ఆదరణ ఉంది. తమిళనాడునుంచి భక్తులు విశేష సంఖ్యలో వస్తారు. ఉభయదారులుగా కూడా ఉన్నారు. ఇక్కడి ఆలయాన్ని భక్తులు భాగస్వామ్యంతో బంగారుతాపడం జరిపించారు. అంతేకాక గురువారం షోడషాభిషేకాలు నిర్వహించారు. ఉదయం నుంచి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద భక్తులు వరుస కట్టారు. ఉదయం ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో దీక్షా గురుకుల్ నిరంజన్ గురుకుల్ గురుదక్షిణామూర్తి ఆలయం ఎదుట కలశస్థాపన గావించారు.

తరువాత స్వామికి హోమాలు నిర్వహించారు. అనంతరం పాలు, పెరుగు,పంచామృతం, చందనం, పసుపు,తేనె, నారికేళ్ల జలంతో అభిషేకాలు జరిపారు. తరువాత సుగంధ పరిమళ పుష్పాలతో, స్వర్ణాభరణాలతో శోభాయమానంగా అలంకరించారు.

వేదపండితుల వేద మంత్రాల మధ్య స్వామి వారికి 108 దీపాల పర్వత హారతి, చక్రహారతి,కుంభ హారతి మహామంగళ హారతులిచ్చారు.

ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు ఎఇఒ ధనపాల్, టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శన్,సూపరింటెండెంట్ నాగభూషణం స్థానిక భక్తులు విశేష సంఖ్యలో హాజరైనారు. పూజలు, అభిషేకాలు ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ సారధ్యంలో అభిషేకాలు, పూజలు నిర్వహించారు.

# వైఎస్ షర్మిల కాంగ్రెస్‌లో చేరికతో పార్టీ అభిమానుల్లో ఉత్సాహం

## - ఉమ్మడి అనంతపురం జిల్లాలోని మూడు శాసనసభ స్థానాల్లో అలజడి - రఘువీరా.. శైలజానాథ్ దారెటు?



**అనంతపురం, జనవరి 4 ప్రభాతవార్త బ్యూరో** వైఎస్ షర్మిల కాంగ్రెస్‌లో చేరికతో పూర్తిగా దెబ్బతిన్న కాంగ్రెస్ పార్టీ మళ్లీ బలపడుతుందా కొంత మేరైనా పోటీ ఇస్తుందా అన్నది చర్చనీయాంశంగా మారింది. కాంగ్రెస్ అభ్యర్థులు శాసనసభ స్థానాల్లో గెలుస్తారో లేదో కానీ ఒక మేర ఓట్లు సాధించినా అది వైఎస్ఆర్ కాంగ్రెస్‌కు నష్టం చేకూరుతుందని టిడిపి మద్దతు దారులు వ్యాఖ్యానిస్తున్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు తెలుగుదేశం అభ్యర్థులకు పడకుండా కాంగ్రెస్ అభ్యర్థులకు పడితే అది టీడీపీకి మైనస్ అని మా నాయకుడు వైఎస్ జగన్ కాదని వైసీపీ వారు అటు వెళ్లరని వైసీపీ మద్దతు దారులు వాదిస్తున్నారు. దివంగత నేత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి కుమార్తె, సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సోదరి అయిన వైఎస్.షర్మిల గురువారం ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీలో కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ సమక్షంలో చేరడం చర్చనీయాంశమైంది. ఆంధ్రప్రదేశ్ రాజకీయాలపై ఏ మేరకు ఉంటుంది. వైఎస్.షర్మిల, ఏ పోస్టు తీసుకుంటుంది, వైఎస్ షర్మిల ప్రసంగాలు ఎలా ఉంటాయన్నది చర్చనీయాంశంగా మారింది. రాష్ట్ర విభజన తర్వాత 2014, 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు ఇటు శాసనసభకు కానీ, అటు లోక్ సభకు కానీ ఎవరూ గెలవలేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేవ్ విడిపోవడానికి కాంగ్రెస్ పార్టీ కారణం అన్న కారణంతో ఏపి ప్రజలు ఎన్నికల్లో కాంగ్రెస్ వైపు మొగ్గు చూపడం లేదని చెప్పవచ్చు. అనంతపురం జిల్లాకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత ఎన్.రఘువీరారెడ్డి పిసిసి అధ్యక్షునిగా 2014, 2019 ఎన్నికల్లో అభ్యర్థులను బరిలో దింపారు. అయితే రాష్ట్రంలో తెలుగుదేశం, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మధ్య పోరు జరిగింది కానీ కాంగ్రెస్ ఎక్కడా నిలబడలేక పోయింది. రాష్ట్ర విభజన తర్వాత కాంగ్రెస్ మద్దతు దారులు ఎక్కువ శాతం మంది వైఎస్ జగన్ వెంట నడిచి వైసీపీలో చేరిపోవడంతో కాంగ్రెస్ భారీగా దెబ్బతినింది. ఇప్పుడు షర్మిల కాంగ్రెస్ రాకతో ఏపి కాంగ్రెస్‌మళ్లీ బలపడుతుందా, జిల్లా కాంగ్రెస్ కార్యాలయాలు మళ్లీ కలకలలాడుతాయా అన్నది చర్చనీయాంశంగా మారింది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో మడకశిర మండలం నీలకంఠాపురంకు చెందిన ఎన్.రఘువీరారెడ్డి ప్రస్తుతం సిడబ్ల్యూసి మెంబర్‌గా ఉన్నారు. కర్ణాటక ఎన్నికల నుంచి పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొటున్నారు. రాబోయే ఎన్నికల్లో కళ్యాణదుర్గం అసెంబ్లీ నుంచి పోటీ చేయాలని రఘువీరారెడ్డిని కోరుతూ గత కొద్ది రోజులుగా కళ్యాణదుర్గం ప్రాంత అభిమానులు ఊరూరా తిరిగి రఘువీరారెడ్డిని గెలిపించండి అని కరపత్రాలను పంచుతున్నారు. కళ్యాణదుర్గం ప్రాంత కాంగ్రెస్ అభిమానులు ఇటీవల కళ్యాణదుర్గం నుంచి నీలకంఠాపురం వరకు పాదయాత్ర చేసి రఘువీరారెడ్డిని బరిలో దిగాలని కోరడం కూడా జరిగింది. ఈ పరిస్థితుల్లో రాబోయే ఎన్నికల్లో కళ్యాణదుర్గం నుంచి ఎన్.రఘువీరారెడ్డి లేదా ఆయన కూతురు కాంగ్రెస్ తరుపున పోటీ చేసే అవకాశం కూడా లేకపోలేదు. ఇదే సమయంలో కర్ణాటక ఎన్నికల సమయంలో రఘువీరారెడ్డి సిడబ్ల్యూసి సభ్యుని హోదాలో మడకశిరకు సమీపంలోని కర్ణాటకలోని పలు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆ సమయంలో కర్ణాటకలోని తుమకూరు లోక్ సభ నుంచి పోటీ చేయాలని రఘువీరారెడ్డిని ఆ ప్రాంత కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. ఈ పరిస్థితుల్లో కర్ణాటక నుంచి లోక్ సభకు వెళ్లడమా, కళ్యాణదుర్గం నుంచి అసెంబ్లీకి పోటీ చేయడమా అన్నది తర్జన భర్జనకు గురవుతూ వచ్చారు. ఇటీవల జరిగిన కాంగ్రెస్ కర్ణాటక ఎన్నికల్లో తుమకూరు లోక్ సభలో మెజార్టీ అసెంబ్లీ స్థానాలు కాంగ్రెస్ కైవసం చేసుకుంది. ఎంపిగా నిలబడేందుకు అక్కడ పరిస్థితులు బాగున్నాయి. అయితే తాజా పరిణామాల వల్ల వైఎస్ షర్మిలను కాంగ్రెస్ పార్టీ ఏపి రాజకీయాల వైపు మళ్లించే అవకాశం ఉండటంతో సిడబ్ల్యూసి సభ్యులు ఎన్.రఘువీరారెడ్డి ఆంధ్రప్రాంతాన్ని వదిలి కర్ణాటకకు వెళ్లి పోటీచేసే అవకాశాలు తక్కువగా ఉన్నాయని చెప్పవచ్చు.

**మాజీ మంత్రి శైలజానాథ్ దారెటు :** శింగనమల మాజీ శాసనసభ్యులు, మాజీ మంత్రి డా.శైలజానాథ్ ఎన్.రఘువీరారెడ్డి తర్వాత పిసిసి అధ్యక్షునిగా పని చేశారు. అనంతపురం జిల్లాలోని శింగనమల నుంచి గెలుపొంది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ హయాంలో మంత్రిగా కూడా పని చేశారు. దివంగత నేత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు డాక్టర్ శైలజానాథ్‌కు ప్రత్యేక గుర్తింపు ఉండేది. అయితే కాంగ్రెస్ పరిస్థితి దెబ్బతింటూ రావడంతో ఈ ఎన్నికల్లో డాక్టర్ శైలజానాథ్ తెలుగుదేశం లేదా వైసీపీ వైపు వెళ్లే అవకాశం ఉందని గత కొద్ది నెలలుగా సోషియల్ మీడియాలో చర్చ జరిగింది. ఇటీవల కాలంలో పార్టీ కార్యక్రమాల్లో కూడా అంతంత మాత్రంగానే పాల్గొంటున్నారు. వైఎస్.షర్మిల కాంగ్రెస్‌లో చేరికతో మాజీ మంత్రి డాక్టర్ శైలజానాథ్ మళ్లీ యాక్టివ్ అవుతాడా.. శింగనమల నుంచి పోటీ చేస్తాడా లేదా అన్నది చర్చనీయాంశంగా మారింది. వైఎస్.షర్మిల చురుగ్గా పాలొ ్గంటే ఉమ్మడి అనంతపురం జిల్లాలో కళ్యాణదుర్గం, శింగనమల, మడకడశిర నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ కొంత బలపడే అవకాశం ఉంది. సిడబ్ల్యూసి సభ్యులు ఎన్.రఘువీరారెడ్డి క్రియాశీలకంగా వ్యవహరిస్తే పార్టీ మరింత బలపడే అవకాశం ఉందని పరిశీలకులు భావిస్తున్నారు.

# మాజీ కౌన్సిలర్ టిడిపి నేత బొందిలి బాలాజీసింగ్ హఠాన్మరణం

**జగ్గయ్యపేట, జనవరి 4, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్, తెలుగుదేశం పార్టీ నాయకులు బొందిలి బాలాజీసింగ్ (55) గురువారం హఠాన్మరణం చెందారు. రెండు దఫలుగా మున్సిపల్ కౌన్సిలర్‌గా గెలిచి పట్టణాభివృద్ధిలో కౌన్సిలర్‌గా, బిసి నేతగా తన వంతు పాత్ర నిర్వహించారు. హృద్రోగంతో మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రభుత్వవిప్, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను బాలాజీ పార్థివ శరీరంపై పుష్పమాల అలంకరించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు. అలాగే జగ్గయ్యపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటి సభ్యులు శ్రీరాం ధనుంజయ (చినబాబు) బాలాజీ కుటుంబ సభ్యులను ఓదార్చారు. బాలాజీ లేని లోటు పార్టీకి పూడ్చలేనిదన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) బాలాజీ కుటుంబానికి ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలియపర్చారు.

# దేశంలో ఎక్కడా లేనివిధంగా రూ.25 లక్షల వరకు ఆరోగ్యశ్రీ

## - ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను




**జగ్గయ్యపేట, జనవరి 4, ప్రభాతవార్త :** దేశంలో ఏరాష్ట్రంలో కూడా లేనివిధంగా ఆంధ్రప్రదేశ్‌లో మాత్రమే ప్రభుత్వం ఆరోగ్యశ్రీ ద్వారా రూ.25 లక్ష వరకు ఉచితంగా వైద్యం అందిస్తుందని ప్రభుత్వవిప్, టిటిడి పాలకవర్గ సభ్యులు, జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని ప్రభుత్వవైద్యశాలలో రూ.3 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టగా నిర్మాణ పనులను గురువారం మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కెడిసిసి మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావులతో కలిసి ఉదయభాను పరిశీలించారు. పట్టణంలోని 6, 9 సచివాలయాల పరిధిలోని లబ్ధిదారులకు కొత్త ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీచేశారు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఆరోగ్యశ్రీ ద్వారా రూ.5 లక్షలకు మించి వైద్యం చేసేవారు కాదన్నారు. నేడు రూ.25 లక్షల వరకు అవకాశం కల్పిస్తూ సిఎం జగన్మోహనరెడ్డి నిర్ణయం తీసుకున్నారని అభినందించారు. ప్రభుత్వవైద్యశాలలో కోహెన్స్ కంపెనీ వారి సిఎస్ఆర్ నిధులు రూ.23 లక్షలతో చేపట్టిన జనరల్ వార్డు, మార్చురీ, డైనింగ్ హాలు తదితర అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. రూ.30 లక్షల నిధులతో అంతర్గత సిసి రోడ్లు, ఇన్ అవుట్ గేట్లు ఏర్పాటుతోపాటు ప్రధాన ద్వారం వద్ద మినీ వాటర్ ఫౌంటెన్‌ను పనులను పరిశీలించి పలు సూచనలిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కెడిసిసి మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, విజయవాడ కనకదుర్గమ్మ దేవస్థాన ధర్మకర్త నంబూరి రవి, ఆసుపత్రి అభివృద్ధికమిటి సభ్యులు కఠారి హరిబాబు (ఆర్య) పలువురు వైఎస్ఆర్‌సిపి నాయకులు పాల్గొన్నారు. కాగా ప్రభుత్వవిప్ ఉదయభాను ఆధ్వర్యంలో కొనసాగుతున్న రాజన్న ఉచిత భోజనశాలలో 156వ రోజు గురువారం 1500ల మంది వరకు నిరుపేదలు, వృద్ధులు, నిరాశ్రయులు ఆకలి తీర్చుకున్నారు.

# రాష్ట్రంలో బిసి నాయకత్వాన్ని తయారు చేసింది టిడిపియే

≫ వెనుకబడిన వర్గాలతోనే. అని అన్నారు.. నన్ను నమ్మి కష్టాల్లో అండగా నిలిచి స్ఫూర్తినిచ్చిన బిసిలను జీవితంలో మర్చిపోలేని అన్నారు.. జగన్ పాలనలో రెడ్లు కూడ బాగుపడలేదని, నలుగురు రెడ్లే బాగుపడ్డారన్నారు.. పెద్దిరెడ్డి, విజయసాయిరెడ్డి, సజ్జల రెడ్డి, వైవీ సుబ్బారెడ్డి మాత్రమే బాగుపడ్డారన్నారు.. వీరు బాగుపడితే రాష్ట్రంలోని రెడ్లంతా బాగుపడినట్టేనా? అని అన్నారు. రైతులుగా ఉన్న రెడ్లు తీవ్రంగా నష్టపోయారని చంద్రబాబు తెలిపారు.. రెడ్డి సామాజికవర్గంలోనూ వ్యాపారులు, కాంట్రాక్టులు నష్టపోయారని తెలిపారు.

**వైఎస్సార్సీ ప్రభుత్వంలో లబ్దిపొందింది జగన్ కంపెనీలే:**

అబద్ధాలు చెప్పటంలో జగన్ దిట్ట అని, తాను చెప్పింది ఎదుటివాళ్లు నమ్మాలనే ఉద్దేశ్యంతోనే జగన్ కళ్లు ఆర్పుతూ అబద్ధాలు చెబుతుంటారన్నారు. వైకాపా ప్రభుత్వం లబ్ధిపొందింది జగన్ కంపెనీలు మాత్రమే అన్నారు. ఆయన పత్రిక, టివి ఛానల్ మాత్రమే బాగుపడ్డాయి తప్ప ఎవరూ బాగుపడలేదన్నారు. ఈ ప్రభుత్వంలో బిసిలుబాగుపడిన దాఖలాలు లేవన్నారు.. పేదలను ఆర్థికంగా చిదిమేశారని, ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు.. బుద్ధి, జ్ఞానం లేకుండా విద్యుత్ చార్జీలు పెంచారని, చెత్తపైన చెత్తపన్ను వేసిన చెత్త సిఎం జగన్ మాత్రమే అన్నారు. జగన్ పనైపోయిందని, మళ్లీ గెలిచే అవకాశం లేదన్నారు. రాష్ట్ర పునర్నిర్మాణం జరగాలని, తెలుగుజాతికి పూర్వవైభవం రావాలన్నారు. నేను అవకాశం ఇస్తాను. .నాయకులుగా తయారు కావాల్సిన బాధ్యత మీదే అని అన్నారు. జనాభాలో 50శాతం బిసిలే ఉన్నారన్నారు.. బిసిలకు రాజకీయ ప్రాధాన్య, ఆర్థిక వెసులుబాటు లేదని గుర్తించి న్యాయం చేసిన వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు.

**'జయహో బిసి' చారిత్రాత్మకం:**

జయహో బిసి.. ద్వారా ఒక చారిత్రాత్మక కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. చరిత్ర తిరగరాయటానికి మనమంతా ఇక్కడ సమావేశమయ్యామని అన్నారు. 40 రోజుల్లో ప్రజల్లో ఉండి ఏయే కార్యక్రమాలు చేయాలో నిర్ణయించి చైతన్యం తీసుకురావాలన్నారు.. బిసిలకు లేని నైపుణ్యం ఏంటి.. లేని నాయకత్వం ఏంటి. అని అన్నారు.

**రిజర్వేషన్ల కోతతో బిసిలకు అన్యాయం :**

స్థానిక సంస్థల్లో బిసిలకు 20శాతం రిజర్వేషన్లను ఎన్టీఆర్ ప్రవేశపెడితే.,, దాన్ని 34శాతానికి తాను పెంచానని చంద్రబాబు తెలిపారు.. లక్షల మందిని నాయకులుగా తయారు చేశామని అన్నారు. నాయకుడిగా ఒక అవకాశం కల్పిస్తేనే తన ప్రతిభను నిరూపించుకునే అవకాశం వస్తుందన్నారు.. వైఎస్సార్సీ ప్రభుత్వం వచ్చాక 34శాతం ఉన్న రిజర్వేషన్లును 24శాతానికి తగ్గించిందన్నారు. దీంతో 16,500 మంది పదవులు కోల్పోయారని తెలిపారు..

**ఆదరణ పథకంతో బిసిలకు చేయూత**

బిసిలకు చేయూతనిచ్చేందుకు సమైక్యాంధ్రలోనే ఆదరణ పథం ప్రవేశపెట్టామన్నారు. ఆధునిక పనిముట్లు అందించామని తెలిపారు. వెయ్యి కోట్లు ఖర్చుపెట్టి లక్షల మందికి 90శాతం సబ్సిడీతో పరికాలు అందించామన్నారు. 5 లక్షలమందికి బిసి కార్పొరేషనర్ ద్వారా రుణాలు అందించామన్నారు.. కానీ ఈ నాలుగున్నరేళ్లలో బిసిలకు ఒక్క రూపాయి అయినా ఈ ప్రభుత్వం మీకు ఇచ్చిందా? అని ప్రశ్నించారు.

**ఏ మొఖంతో సాధికార యాత్ర చేస్తారు?**

బిసి స్లబ్‌ప్లాన్ ద్వారా పదేళ్లలోరూ.37వేల కోట్లు ఖర్చుచేశామని, అధికారంలో వస్తే ఏడాదికి రూ.15వేల కోట్లు ఖర్చుచేస్తామని చెప్పారని, ఒక్క రూపాయి అయినా బిసిలకు ఖర్చుచేశారా? అంటూ ప్రభుత్వాన్ని నిలదీశారు.ఏడాదికి రూ.15వేల కోట్లు ఇస్తానని చెప్పి ఇవ్వకుండా సాధికార యాత్ర చేసే హక్కు ఎవరిచ్చారని అన్నారు. అడుగడుగునా బిసిలకు నమ్మక ద్రోహమే చేశారన్నారు.

**వైఫల్యాలపై మాట్లాడితే తప్పుడు కేసులా?**

ప్రభుత్వ వైఫల్యాలపై మాట్లాడతే కేసులు పెడుతున్నారని, అచ్చెనాయుడుతో బోణీ చేసి, హోదాను బట్టి కేసులు పెట్టారన్నారు. వైఎస్సార్సీ ప్రభుత్వం వచ్చా రాష్ట్రంలో 300 మంది బిసిలను పొట్టనబెట్టుకున్నారన్నారు. టిడిపికి చెందిన 74 మంది కార్యకర్తలను దారుణంగా చంపేశారన్నారు.

**పేదరికం లేని సమాజమే నా ఆలోచన:**

అంచలంచెలుగా బిసిలకు పెద్దపీట వేసింది టిడిపి అన్నారు.క్షేత్రస్థాయిలో వెళ్లినపుడు బిసిల్లో పలుకుబడి ఉన్న వాళ్లను పిలిచి వారి ఆలోచన తీసుకోండని, పేదరికం లేని సమాజమే నాఆలోచన అన్నారు. బిసిలను ఆర్థికంగా, రాజకీయంగా పైకి తీసుకొచ్చే బాధ్యత టిడిపి తీసుకుంటుందన్నారు. జయహో బిసి ప్రచార రథాలను పార్టీ కార్యాలయం వద్ద జెండా ఊపి చంద్రబాబు ప్రారంభించారు.. 25 పార్లమెంట్లకు గానూ ఒక్కో పార్లమెంట్‌కు 2 రథాల చొప్పున ప్రారంభించారు.. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో బిసి నేతలు పర్యటించి బిసిలక టిడిపి గతంలో ఏంచేసింది.. మళ్లీ అధికారంలోకి రాగానే ఏం చేయబోతోందన్నారు.



కబడ్డీపోటీలకు ఎంపికైన క్రీడాకారులను ఆశీర్వదిస్తున్న మంత్రి రోజా

# క్రీడాభివృద్ధికి పెద్దపీట : మంత్రి రోజా

**నగరి, జనవరి 4 ప్రభాతవార్త:** ప్రభుత్వం ఎన్నడూ లేని విధంగా క్రీడలకు పెద్దపీట వేస్తోందని మంత్రి రోజా అన్నారు. గురువారం తన నివాసం వద్ద జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు వెళ్లే అండర్-17 బాలురను ప్రోత్సహించి జాతీయ స్థాయిలో రాష్ట్ర ప్రతిభను చాటి చెప్పాలని ఆశీర్వదిస్తూ సాగనంపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తగిన ప్రోత్సాహం ఉంటే క్రీడల్లో తాము రాణిస్తామంటూ రాష్ట్ర క్రీడాకారులు నిరూపిస్తున్నారన్నారు. ఎన్నడూ లేని ప్రోత్సాహం క్రీడలకు ప్రస్తుత ప్రభుత్వం అందిస్తుండడంతో జాతీయ స్థాయి పోటీలకు వెళ్లేవారి సంఖ్య జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరచి పతకాలు సాధించేవారి సంఖ్య పెరిగిందన్నారు. 48 క్రీడాంశాల్లో జాతీయ స్థాయిలో హాజరయ్యే క్రీడాకారులకు ఇప్పటి వరకు క్రీడా చరిత్రలో లేని విధంగా ట్రాక్‌షూట్, షూస్, మండల స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు రిజర్వేషన్‌తో కూడిన రవాణా సౌకర్యం, ఎన్ని రోజులు క్రీడలు నిర్వహించినా అన్ని రోజులకు భోజన వసతి ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. ఇది క్రీడా రంగంలో 'నా భూతో-నా భవిష్యత్' అన్నారు. చౌడేపల్లిలో జరిగిన అంతర్ జిల్లాల పోటీల్లో ప్రతిభ కనబరచి జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు గత వారం రోజులుగా నగరి పట్టణంలో కోచింగ్ క్యాంపు జరుగుతోందన్నారు. క్యాంపులో శిక్షణ పొందిన వారు నేడు జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొనేందుకు తెలంగాణ కామారెడ్డిలో జరిగే పోటీలకు వెళుతున్నారన్నారు. ఆ పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరచి రాష్ట్ర ప్రతిభను చాటాలంటూ ఆశీస్సులు అందించారు. ఈ సందర్భంగా క్రీడాకారులు మాట్లాడుతూ తమకు ఎన్నడూ లేని ప్రోత్సాహం ప్రభుత్వం అందిస్తుంది కనుకే తాము ఉత్సాహంగా పాల్గొంటున్నామని జాతీయ స్థాయి వరకు వెళ్ళగలుగుతున్నామని అన్నారు. క్రీడాకారుల తరపున ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి సురేష్‌బాబు, కోచ్‌లు ఎన్.మణి, ఎస్.రాజా, సుమన్, చంద్ర ప్రభుత్వానికి, క్రీడాశాఖ మంత్రికి ధన్యవాదాలు తెలిపారు.



# బాధితులకి అండగా ఉంటాం

## బాధిత కుటుంబానికి నారా భువనేశ్వరి పరామర్శ


**బూర్జ ,ఆముదాలవలస (శ్రీకాకుళం జిల్లా), డిసెంబర్ 4 ప్రభాతవార్త** శ్రీకాకుళం జిల్లా బూర్జ మండలం తోటవాడ గ్రామంలో స్వర్గీయ గేదెల సాంబమూర్తి కుటుంబాన్ని నారా భువనేశ్వరి గురువారం సాయంత్రం పరామర్శించారు. నవంబర్ 9వ తేదీన తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అక్రమ అరెస్ట్‌ను తట్టుకోలేక గుండెపోటుతో సాంబమూర్తి మరణించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బాధిత కుటుంబంతో మమేకమయ్యారు. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. మృతుని భార్యకు ఆర్థిక సహాయంగా ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు రూ.3లక్షలు విలువ చేసే చెక్కును అందజేశారు. కుటుంబానికి పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని ఆమె భరోసా ఇచ్చారు. ఆమెతో పాటు శ్రీకాకుళం పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు కూన రవికుమార్, ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు, మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాదరావు, మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి తదితరులు ఉన్నారు. మండలంలో ధర్మానపేట గ్రామంలో గొర్లె తిరుపతిరావు (73) తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు అరెస్టతో గుండెపోటుకు గురై మృతి చెందారు. అలాగే ఇదే మండలం పాటూరు గ్రామానికి చెందిన గొండు ఎర్రయ్య (56) కూడా గుండెపోటుతో మృతి చెందారు. ఇరువురు కుటుంబ సభ్యలకు 3లక్షల రూపాయల చొప్పున చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు కూన రవికుమార్, ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు, ఎంపీటీసీ గొర్లె సూర్యం తదితరులు పాల్గొన్నారు.

# మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీ అమలు చేశాం

## - రాష్ట్రంలో పెన్షన్ల కోసం ఐదేళ్లుగా రూ.83,556 కోట్లు ఖర్చు

## - రాష్ట్ర భూగర్భ గనులు, అటవీ, విద్యుత్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

**చిత్తూరు, జనవరి 4 ప్రభాతవార్త:** సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేస్తున్నారని రాష్ట్ర భూగర్భగనులు, అటవీ, విద్యుత్‌శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనానరు. చిత్తూరు నాగయ్య కళాక్షేత్రంలో గురువారం జిల్లా స్థాయి పెన్షన్ల పంపిణీ కానుక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరు కాగా జడ్పీ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, ఎంపీ రెడ్డప్ప, కలెక్టర్ సగిలి షన్మోహన్, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ ఎసి విజయానందరెడ్డి, డిఆర్ఓ రాజశేఖర్, మేయర్ అముదలు హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా అవ్వాతాతలకు 3 వేల రూపాయల పెన్షన్‌ను అందిస్తున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జనవరి 8వ తేదీ వరకు పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. కరోనా విపత్కర పరిస్థితుల్లో సైతం సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 99.5 శాతం నెరవేర్చారన్నారు. సిఎం వైఎస్ జగన్ పేదరికం అర్హతగా నిర్ణయించి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గత 5 సంవత్సరాల్లో 83.556 కోట్ల రూపాయలను పెన్షన్ల కోసం ఖర్చు చేయడం జరిగిందన్నారు. వాలంటీర్లు ప్రతి నెల 1వ తేదీ ఇంటి తలుపు తట్టి లబ్ధిదారులకు పెన్షన్లు అందజేస్తున్నారన్నారు. పాడి రైతును ఆదుకొనే విధంగా పాల మద్దతు ధరను పెంచడం జరిగిందన్నారు. జడ్పీ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు మాట్లాడుతూ పేదల కష్టం విన్నాను! నేను వున్నాను! అంటూ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను పక్కాగా అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 66 లక్షల సామాజిక పెన్షన్లను మంజూరు చేసి నెలకు 1,200 కోట్ల రూపాయలను ప్రభుత్వం ఖర్చు చేస్తోందన్నారు. గతంలో పెన్షన్ అర్హత 65 సంవత్సరాలు వుంటే దానిని సిఎం వైఎస్ జగన్ 60 సంవత్సరాలకు తగ్గించారన్నారు. కలెక్టర్ సగిలి షన్మోహన్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో పెన్షన్ కానుకకు గొప్ప స్థానం వుందన్నారు. ఈ ఆర్థిక సహాయం వృద్ధులు, విభిన్న ప్రతిభావంతులు, వితంతువులు, కళాకారులు మొదలైన వారికి వైద్య, రోగు వారి ఖర్చులకు ఉపయోగపడుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ మంజూరు చేస్తామన్నారు. ఎంపీ రెడ్డప్ప మాట్లాడుతూ దేశంలో పేదల గురించి ఆలోచిస్తున్న ఏకైన సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఒక్కరే అన్నారు. నవరత్నాల ద్వారా అన్ని వర్గాల్లోని పేద కుటుంబాలను సిఎం ఆదుకొంటున్నారన్నారు. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ సిఎం వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రూ.2 వేల నుండి రూ.3 వేలకు పెన్షన్ మొత్తంను పెంచి పంపిణీ చేశారన్నారు. గ్రామ స్వరాజ్య స్థాపన కోసం గ్రామ సచివాలయాలను ఏర్పాటు చేసి గాంధీజీ కలలను సిఎం వైఎస్ జగన్ సకారం చేశారన్నారు. చిత్తూరు నియోజకవర్గంను పంచాయతీరాజ్, ఎన్ఆర్ఇజిఎస్ నిధులతో అన్ని విధాల అభివృద్ధి చేశామన్నారు.



సామాజిక పెన్షన్ మెగా చెక్కును లబ్దిదారులకు అందిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ రెడ్డప్ప, కలెక్టర్ సగిలి షన్మోహన్, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తదితరులు.

చిత్తూరు నియోజకవర్గ పరిదిలో 30 వేల మందికి సామాజిక పెన్షన్లు అందిస్తున్న ఘనత సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి మాత్రమే దక్కుతుందని ఆయన పేర్కొన్నారు. ఆర్టీసీ వైస్ ఛైర్మన్ ఎంసి విజయానందరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం అవ్వాతాతలకు సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రూ.2 వేల నుండి పెన్షన్ మొత్తంను రూ.3 వేలకు పెంచి వాలంటీర్ వ్యవస్థ ద్వారా ఇంటింటికి చేరవేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ అముద, రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ ఛైర్మన్ బుల్లెట్ సురేష్, స్త్రీ శిశుసంక్షేమశాఖ జోనల్ ఛైర్‌పర్సన్ శైలజారెడ్డి, జడ్పీ సిఇఓ ప్రభాకర్‌రెడ్డి, డిఆర్‌డిఎ పిడి డిఎంకె తులసీ, మెప్మా పిడి రాధామ్మ, మున్సిపల్ కమీషనర్ డాక్టర్ జె.అరుణ, డిప్యూటీ మేయర్లు ఆర్.చంద్రశేఖర్, రాజేష్‌కుమార్‌రెడ్డిలు, మాజీ టిటిడి బోర్డు సభ్యులు పోకల అశోక్‌కుమార్, అసిస్టెంట్ కమీషనర్ గోవర్ధన్, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# 6న జెఎన్‌టియుఎ స్నాతకోత్సవం

## - హాజరు కానున్న రాష్ట్ర గవర్నర్:విసి రంగజనార్ధన్



**అనంతపురం సిటీ, జనవరి 4 ప్రభాతవార్త** జెఎన్‌టియుఏ 13వ స్నాతకోత్సవ వేడుకలను శనివారం (6న) నిర్వహించనున్నట్లు జెఎన్‌టియుఏ విసి రంగజనార్ధన్ పేర్కొన్నారు. జెఎన్‌టియుఏలో గురువారం విసి రంగ జనార్ధన్ విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జెఎన్‌టియుఏ 2008లో కాలేజీ నుంచి యూనివర్సిటీగా మారిందన్నారు. 2010లో మొదటి స్నాతకోత్సవం నిర్వహించారన్నారు. 13వ స్నాతకోత్సవం శనివారం జరగనుందని ఈ కార్యక్రమానికి ఛాన్సలర్ హోదాలో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ హాజరు కానున్నారన్నారు. అదే విధంగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణతోపాటు పలువురు ఉన్నతాధికారులకు హాజరు కానున్నారన్నారు. 2021-22, 2022-23కు విద్యా సంవత్సరానికి సంబంధించి 71 మందికి బంగారు పథకాలు ఈ సందర్భంగా అంద జేయడం జరుగు తుం దన్నారు. అదే విధంగా 265 మందికి పిహెచ్‌డి డిగ్రీ పట్టాలు అందించడం జరుగు తుందన్నారు. అదే విధంగా మూడు కేటగిరిలకు సంబంధించి 86,142 మందికి డిగ్రీలను ప్రధానం చేయడం జరుగుతుందన్నారు. గతంలో పోల్చితే గోల్డ్ మెడల్స్ ఈ ఏడాది పెరిగాయన్నారు.

జెఎన్‌టియుఏ ఆడిటోరియంలో నిర్వహించనున్న కార్యక్రమానికి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సహకరించాలని సూచించారు. ఈ సమావేశంలో రెక్టార్ విజయ్‌కుమార్, రిజిస్ట్రార్ శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాగలో రైల్వే అభివృద్ధి పనులు

## ఉత్తర, దక్షిణాది రాష్ట్రాల మధ్య తిరిగే పలు రైళ్ల రద్దు - మరికొన్ని దారి మళ్లింపు

**గుంతకల్లు రైల్వే, జనవరి 4 ప్రభాతవార్త** అలహాబాద్‌లోని ఉత్తర మధ్య రైల్వే జోన్, ఆగ్రా డివిజన్, పాల్వాల్-మధుర సెక్షన్‌లో యార్డు పునర్నిర్మాణం పనులు దాదాపుగా పూర్తికావడంతో రైల్వే నెట్‌వర్క్‌తో అనుసంధానం చేస్తే ప్రీ-ఎన్ఐ/నాన్ ఇంటర్లాకింగ్ పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టినందున ఉత్తర-దక్షిణాది రాష్ట్రాల మధ్య తిరిగే రైలు సర్వీసులకు అంతరాయం ఏర్పడింది. దీంతో పలురైళ్లను రద్దు చేయడంతోపాటు మరికొన్ని రైళ్లను దారి మళ్లించి నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలపాయి.

**రద్దు చేసిన రైళ్లు :** యశ్వంతపూర్ నుంచి ఢిల్లీ సరాయి రోహిల్లా వెళ్లే నెంబర్ 12213 ఏసి దురంతో ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 20, 27 ఫిబ్రవరి 03 తేదీల్లోను, ఢిల్లీ సరాయి రోహిల్లా నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 12214 ఏసి దురంతో ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈ నెల 22, 29 ఫిబ్రవరి 05 వరకు రద్దు చేశారు. యశ్వంతపూర్ నుంచి హజరత్ నిజాముద్దీన్‌వెళ్లే నెంబర్ 12629 కర్ణాటక సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 23, 25, 30 ఫిబ్రవరి 1 వరకు, హజరత్ నిజాముద్దీన్ నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 12630 కర్ణాటక సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్ రైలును ఈ నెల 26, 31 ఫిబ్రవరి 02, 07 తేదీల్లోను, యశ్వంతపూర్ నుంచి హజరత్ నిజాముద్దీన్ వెళ్లే నెంబర్ 12649 కర్ణాటక సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్ రైలును ఈ నెల 22, 24, 26, 27, 28, 29, 31, ఫిబ్రవరి 02, 03, 04 తేదీల్లోను, హజరత్ నిజాముద్దీన్ నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 12650 కర్ణాటక సంవర్క్ క్రాతి ఎక్స్‌ప్రెస్ రైలును ఈ నెల 25, 27, 28, 29, 30, ఫిబ్రవరి 01, 03, 04, 05, 06 తేదీల్లో రద్దు చేశారు. మైసూర్ నుంచి హజరత్ నిజాముద్దీన్ వెళ్లే నెంబర్ 12781 స్వర్ణ జయంతి ఎక్స్ ప్రెస్‌ను ఈ నెల 12, 19, ఫిబ్రవరి 02 తేదీల్లోను, హజరత్ నిజాముద్దీన్ నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 12782 స్వర్ణ జయంతి ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 15, 22, ఫిబ్రవరి 05 తేదీల్లోను, హుబ్లీ నుంచి హజరత్ నిజాముద్దీన్ వెళ్లే నెంబర్ 20657 సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 12, 19, 26, ఫిబ్రవరి 02 తేదీల్లోను, హజరత్ నిజామద్దీన్ నుంచి హుబ్లీ వెళ్లే నెంబర్ 20658 సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను ఈనెల 14, 21, 28, ఫిబ్రవరి 04 తేదీల్లో, యశ్వంతపూర్ నుంచి చండీఘర్ వెళ్లే నెంబర్ 22685 సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 20, 24, 27, 31, ఫిబ్రవరి 03 తేదీల్లోను, ఛండీఘర్ నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 22686 సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 23, 27, 30, ఫిబ్రవరి 03, 06 తేదీల్లో రద్దు చేశారు. కోయంబత్తూరు నుంచి హజరత్ నిజాముద్దీన్ వెళ్లే నెంబర్ 12647 కొంగు ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 21, 28 తేదీల్లో, హజరత్ నిజాముద్దీన్ నుంచి కోయంబత్తూరు వెళ్లే నెంబర్ 12648 కొంగు ఎక్స్‌ప్రెస్‌ను ఈనెల 24, 31 తేదీల్లో రద్దు చేశారు.

**దారి మళ్లించిన రైళ్లు :** దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో జరుగుతున్న రైల్వే భద్రతా పనుల కారణంగా రాష్ట్రం మీదుగా వివిధ ప్రాంతాలకు వెళ్లే పలు రైలు సర్వీసులను విజయవాడ, గుడివాడ, భీమవరం టౌన్, నిడదవోలు మార్గం మీదుగా దారి మళ్లించి నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. బెంగుళూరు నుంచి గౌహతి వెళ్లే నెంబర్ 12509 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 05, 10, 12, 17, 19, 24, 26 తేదీల్లో టాటా నగర్ నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 18111 ఎక్స్ ప్రెస్‌ను ఈ నెల 11, 18, 25 తేదీల్లో హరియ నుంచి బెంగుళూరు వెళ్లే నెంబర్ 18637 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 06, 13, 20, 27 తేదీల్లో హరియ నుంచి బెంగుళూరు వెళ్లే నెంబర్ 12835 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 07, 09, 14, 16, 21, 23, 28 తేదీల్లో, టాటానగర్ నుంచి బెంగుళూరు వెళ్లే నెంబర్ 12889 ఎక్స్ ప్రెస్‌ను ఈ నెల 05, 12, 19, 26 తేదీల్లో పైన పేర్కొన్న మార్గం మీదుగా మళ్లించారు. జోద్‌పూర్ నుంచి బెంగుళూరు వెళ్లే నెంబర్ 16533 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 10న కొడియార్ మీదుగా, ఈ నెల 06న జోద్‌పూర్ నుంచి బెంగళూరుకు బయల్దేరే నెంబర్ 16507 ఎక్స్‌ప్రెస్‌ను చండ్లోడియా మీదుగా ఈ నెల 05, 07 తేదీల్లో అజ్మీన్ నుంచి మైసూర్‌కు బయల్దేరే నెంబర్ 16209 ఎక్స్‌ప్రెస్‌ను సబర్మతి మీదుగా ఈ నెల 08న అజ్మీర్ నుంచి బెంగుళూరకు బయల్దేరే నెంబర్ 16531 ఎక్స్‌ప్రెస్‌ను అహ్మదాబాద్‌లో మీదుగా మళ్లించామన్నారు.

# జిఎస్‌డిపిలో 11.97 శాతంతో అగ్రస్థానంలో తెలంగాణ

**హైదరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త:** స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి (జీఎస్‌డీపీ)లో తెలంగాణ తన సత్తా చాటింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో 11.97 శాతం వృద్ధి రేటును నమోదు చేసింది. తద్వారా 3,08,732 కోట్ల రూపాయల జీఎస్‌డీపీతో అన్ని రాష్ట్రాల కంటే తెలంగాణ అగ్ర స్థానంలో నిలిచింది. ఈ మేరకు వీటి వివరాలను తాజాగా విడుదల చేసింది. ఈ టాప్ 10 జాబితాలో తెలంగాణ అగ్ర స్థానంలో ఉండగా, తర్వాత కర్నాటక, హర్యానా, తమిళనాడు రాష్ట్రాలు ఉన్నాయి. ఇక ఆంధ్రప్రదేశ్ టాప్ 10లో 7వ స్థానంలో ఉంది. జీఎస్‌డీపీ టాప్ 10 జాబితాలో కర్నాటక రాష్ట్రం 3,01,673 కోట్ల రూపాయలతో రెండో స్థానంలోను, 2,96,685 కోట్ల రూపాయలతో మూడో స్థానంలో హర్యానా, 2,73,288 కోట్ల రూపాయలతో నాల్గవ స్థానంలో తమిళనాడు, 2,42,247 కోట్ల రూపాయలతో 5వ స్థానంలో మహారాష్ట్ర, 2,33,565 కోట్ల రూపాయలతో 6వ స్థానంలో ఉత్తరాఖండ్, 2,19,518 కోట్ల రూపాయలతో 7వ స్థానంలో ఆంధ్రప్రదేశ్, 1,73,873 కోట్ల రూపాయలతో 8వ స్థానంలో పంజాబ్, 1,56,149 కోట్ల రూపాయలతో రాజస్థాన్ 9వ స్థానంలో, 1,40,583 కోట్ల రూపాయల జీఎస్‌డీపీతో మధ్యప్రదేశ్ రాష్ట్రం 10వ స్థానంలో నిలిచింది.



# ఎన్నికల పటిష్ట నిర్వహణపై ఇప్పటి నుండే కార్యాచరణ

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి

**విజయవాడ,డిసెంబరు 4,ప్రభాతవార్తప్రతినిధి :** రానున్న సాధారణ ఎన్నికలను పటిష్టంగా సక్రమంగా నిర్వహించేందుకు వీలుగా సంబంధిత శాఖలు ఇప్పటి నుండే తగిన కార్యాచరణను సిద్ధం చేసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా కెఎస్ జవహర్ రెడ్డి ఆదేశించారు. రానున్న ఎన్నికల సన్నద్ధతపై గురువారం వెలగపూడి రాష్ట్ర సచివాలయంలో ఆయన అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో ముఖ్యంగా రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు సహా ఎన్నికల విధులతో నేరుగా సంబంధం ఉన్న వివిధ అధికారుల ఖాళీల భర్తీతో పాటు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం జిల్లా ఎన్నికల అధికారుల కార్యాలయాల్లో అవసరమైన సిబ్బంది కేటాయింపు అంశాలపై సిఈఓ ముఖేష్ కుమార్ మీనాతో సిఎస్ జవహర్ రెడ్డి చర్చించారు. వెంటనే ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలను పంపాలని స్పష్టం చేశారు. అదే విధంగా కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎన్నికల విధుల నిర్వహణతో సంబంధం ఉండి ఒకే ప్రాంతంలో మూడు నాలుగేళ్ళ సర్వీసు పూర్తి చేసుకున్న అధికారుల తప్పనిసరి బదిలీ, కొత్తవారికి పోస్టింగులు వంటి వాటిపై కూడా వెంటనే తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సిఎస్ డా జవహర్ రెడ్డి పేర్కొన్నారు. అదే విధంగా పోలింగ్ కేంద్రాల వారీగా ఉండాల్సిన కనీస సౌకర్యాలకు సంబంధించిన అంశాలపై ఆయన సిఇఓ ఇతర అధికారులతో సమీక్షించారు. రానున్న ఎన్నికల్లో డబ్బు, మద్యం వంటివి అక్రమ రవాణా నియంత్రణకు సంబంధిత శాఖల అధికారులు, సిబ్బందితో కూడిన అంతర్ రాష్ట్ర సరిహద్దుల్లో పటిష్టమైన ఇంటిగ్రేటెడ్ చెక్కు పోస్టులను ఏర్పాటు చేయాల్సి ఉందని అందుకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా కెఎస్ జవహర్ రెడినడ సమీక్షించారు. సరిహద్దు నిఘా అంశాలకు సంబంధించి ముఖ్యంగా ఎపి, ఒడిస్సా రాష్ట్ర అధికారులుతో త్వరలో ఒక సమన్వయ సమావేశం నిర్వహించాలని దీనిపై ఒడిస్సా సిఎస్ తో తాను మాట్లాడతానని చెప్పారు. రానున్న సాధారణ ఎన్నికల నిర్వహణపై ముఖ్యంగా పోలీస్, రెవెన్యూ, ఎక్సైజ్, వాణిజ్య పన్నులు, రవాణా, ఆర్ అండ్బి, పంచాయితీరాజ్, విద్యా, మున్సిపల్ తదితర శాఖలు ఇప్పటి నుండే తగిన కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని సిఎస్ జవహర్ రెడ్డి ఆదేశించారు. ఎన్నికలను అత్యంత పారదర్శకంగా సజావుగా సకాలంలో నిర్వహించాల్సిన ప్రక్రియని కావున ప్రతి ఒక్కరూ అత్యంత బాధ్యతా యుతంగా పనిచేయాల్సి ఉంటుందని ఆదిశగా సంబంధిత శాఖలన్నీ తగిన సన్నాహక కసరత్తును మొదలు పెట్టాలని సిఎస్ జవహర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేశ్ కుమార్ మీనా మాట్లాడుతూ ఎన్నికల సన్నాహక ఏర్పాట్లపై సమీక్షకు కేంద్ర ఎన్నికల సంఘం రెండు రోజుల పర్యటన నిమిత్తం ఈ నెల 9వ తేదీన రాష్ట్రానికి రానుందని తెలిపారు. 10వ తేదీన విజయవాడలో సిఎస్, డిజిపి, సిఇఓ సహా ఎక్సైజ్, వాణిత్య పన్నులు, ఆర్ అండ్బి, అటవీ, విద్యా తదితర శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష నున్నారని వివరించారు. రాష్ట్రంలో 46వేల 165 పోలింగ్ కేంద్రాలున్నాయని వాటిలో ఉండాల్సిన కనీస సౌకర్యాలు గురించి తీసుకోవాల్సిన అంశాలపై సిఎస్ దృష్టికి తీసుకువచ్చి వీటిపై జిల్లా ఎన్నికల అధికారులైన జిల్లా కలక్టర్లకు తగిన ఆదేశాలు జారీ చేయాల్సి ఉందని సిఎస్ కు చెప్పారు. అదే విధంగా వివిధ పోలింగ్ కేంద్రాల్లో విభిన్న ప్రతిభావంతులకు ఏర్పాటు చేయాల్సిన సౌకర్యాలపై కూడా జిల్లా ఎన్నిక అధికారులకు ఆదేశాలు ఇవ్వాల్సి ఉందని అన్నారు. రాష్ట్ర ఎన్నికల కార్యాలయం, జిల్లా ఎన్నికల అధికారుల కార్యాలయమాల్లో ఎన్నికల విధుల నిర్వహానకు అవసరమైన సిబ్బందిని డిప్యూటేషన్‌పై నియమించాల్సి ఉందని సిఇఓ జవహర్ రెడ్డి సూచించారు. ఇంకా ఎన్నికల నిర్వహణకు సంబంధించి వివిధ లాజిస్టిక్ ఏర్పాట్లు, మెన్ అండ్ మెటీరియల్, కోవిడ్ ప్రోటోకాల్ నిబంధనలు అమలు తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు.

రాష్ట్ర ఎన్ఫోర్సుమెంట్ డైరెక్టర్ యం రవి ప్రకాశ్ మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో అంతర్ రాష్ట్ర సరిహద్దుల్లో 29 ఇంటిగ్రేటెడ్ చెక్కు పోస్టులున్నాయని వాటిని పటిష్టంగా నిర్వహించడం ద్వారా డబ్బు, మద్యం, గంజాయి ఇతర మత్తు పదార్ధాల అక్రమ రవాణా నివారణకు చర్యలు తీసుకోవడం జరుగుతోందని తెలిపారు.

వీటితో పాటు రాష్ట్రంలో 76 పోలీస్, చెక్కు పోస్టులు, 14 అటవీ చెక్కు పోస్టులున్నాయని వీటన్నిటి ద్వారా నిఘాను మరింత ముమ్మరం చేయడం జరుగుతుందని చెప్పారు. ఇంకా ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్.ఎస్.రావత్, చీఫ్ కమీషనర్ ఆఫ్ స్టేట్ టాక్స్ గిరిజా శంకర్, అదనపు పిసిసిఎఫ్ విజిలెన్స్ గోపీనాథ్,

స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో డైరెక్టర్ యం రవి ప్రకాశ్, రావాణా శాఖ కమీషనర్ మణీశ్ కుమార్ ఎస్ఎల్బిసి కన్వీనర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

ఆదే విధంగా ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు బి రాజశేఖర్, రజత్, భార్గవ ముఖ్య కార్యదర్శి శ్యామలరావు, కమీషన్ స్కూల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కె భాస్కర్, సిడిఎంఎ కోటేశ్వరరావు తదితరులు వర్చువల్‌గా పాల్గొన్నారు.

# విజయవాడలో 19న అంబేద్కర్ 125 అడుగుల విగ్రహావిష్కరణ

## అదే రోజు స్మృతివనం ప్రారంభం

### పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని అధికారులకు మంత్రి నాగార్జున ఆదేశం



**అమరావతి, జనవరి 4,ప్రభాతవార్తప్రతినిధి:**జదేశంలోనే మరెక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన అంబేద్కర్ స్మృతివనం, 125 అడుగుల అంబేద్కర్ విగ్రహావిష్కరణకు అన్ని ప్రాంతాల నుంచి అంబేద్కర్ అభిమానులు భారీ ఎత్తున తరలివచ్చే అవకాశం అందని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున తెలిపారు. ఈ నెల 19న జరిగే ఈ కార్యక్రమంలో ప్రజలకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు తెలెత్తకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

విజయవాడలోని స్వరాజ్ మైదాన్ లో ప్రభుత్వం నిర్మించిన అంబేద్కర్ స్మృతివనం 125 అడుగుల విగ్రహాలను ఈనెల 19న ప్రారంభించనున్న నేపథ్యంలో గురువారం రాష్ట్ర సచివాలయంలో ఈ కార్యక్రమ ఏర్పాట్లను సంబంధిత అధికారులతో నాగార్జన సమీక్షించారు.ఈ కార్యక్రమం కోసమే జనభాగీధారి పేరిట అన్ని ప్రాంతాల నుంచి జనసమీకరణ కోసం జరుగుతున్న ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. దేశంలో మరెక్కడా లేనంత ఎత్తులో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడంతో పాటుగా స్మృతివనంలో అంబేద్కర్ జీవిత విశేషాలను తెలిపే విగ్రహాలు, చిత్రాలు, ప్రదర్శనలు కూడా ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. స్వరాజ్ మైదానంలో రెండు దశలుగా చేపట్టిన అంబేద్కర్ స్మృతివనం పనులను తొలి దశలో రూ.268.46 కోట్లతోనూ, మలి దశలో రూ.106.64 కోట్లతోనూ చేపట్టారన్నారు. సుమారుగా రూ.400 కోట్లతో స్మృతివనాన్ని తీర్చిదిద్దడం జరిగిందని వివరించారు. విగ్రహ నిర్మాణం ఇది వరకే పూర్తి కాగా దీనికి సంబంధించిన లైటింగ్, పెయింటింగ్ పనులు కోనసాగుతున్నాయని, మినీ థియేటర్, మ్యూజియం, స్కైలైటింగ్, షౌంటెన్లు, విగ్రహం ముందు, వెనుక భాగాల్లో ఉద్యానవనాలతో సుందరీకరణ, భవనాలు, ప్రహారీ గోడల నిర్మాణం, లిఫ్టులు, వెహికల్ పార్కింగ్, ఫుడ్ కోర్ట్ తదితర ప్రధానమైన పనులన్నీ దాదాపుగా పూరనతయిపోయామని తెలిపారు. సందర్శకులకు అంబేద్కర్ చరిత్ర పూర్తిగా అవగతం కావడంతో పాటుగా ఒక అనిర్వచనీయంవైన అనుభూతిని కలిగించేలా అంబేద్కర్ స్మృతివనాన్ని తీర్చిదిద్దడం జరుగుతోందని తెలిపారు. ఈ నెల 19న జరిగే అంబేద్కర్ స్మృతివనం ప్రారంభోత్సవ కార్యక్రమానికి దళితులు, దళిత సంఘాల నేతలతో పాటుగా అంబేద్కర్ భావ జాలాన్ని అభిమానించే వారందరూ హాజరు కావాలని నాగార్జున పిలుపునిచ్చారు. ప్రస్తుతం అంబేద్కర్ స్మృతివనం ప్రారంభోత్సవానికి అంచనాలకు మించి ఎక్కువ సంఖ్యలో ప్రజలు తరలివచ్చే అవకాశం ఉందని నాగార్జున అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చే అవకాశం ఉన్నందున ఎక్కడ కూడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్టమైన రీతిలో ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయాలని అధికారులను ఈ సందర్భంగా ఆదేశించారు. పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వై శ్రీలక్ష్మి ప్రస్తుతం చేస్తున్న ఏర్పాట్లను గురించి మంత్రికి వివరించారు. ప్రస్తుత నిర్ణీత కర్యాక్రమాల్లో కొన్ని మార్పులను మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, సాంఘీక సంక్షేమశాక ప్రిన్సిపల్ సెక్రటరీ జి జయలక్ష్మి, ఎన్టీఆర్ జిల్లా జేసీ సంపత్, విజయవాడ మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్, సాంఘీక సంక్షేమ శాఖ అడిషన్ డైరెక్టర్ రఘురామ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎపి పొగాకు రైతులకు కేంద్రం వడ్డీ లేని రుణాలు

**హైదరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త** ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవడంతో పాటు, వారి ఆర్థిక పరిస్థితులను మెరుగు పరచే ఉద్దేశ్యంతో కేంద్రం కొత్త పథకాలను ప్రవేశపెడుతోంది. ఇందులో భాగంగా తుపాను ప్రాభావంతో ఆంధ్రప్రదేశ్‌లో నష్టపోయిన వర్జీనియా పొగాకు రైతులను ఆదుకునేందుకు నిర్ణయం తీసుకుంది. ఇందుకు ఎపిలోని పొగాకు రైతులకు వడ్డీ లేని రుణాలను అందించేందుకు కేంద్రం ఆమోదం తెలిపింది. మాండోస్ తుపానుతో నష్టపోయిన పొగాకు రైతులను ఆదుకునేందకు చర్యలు చేపట్టింది. అర్హులైన ప్రతీ పొగాకు రైతుకు 10 వేల రూపాయల మేర వడ్డీ లేని రుణాలను అందించనుంది. ఇందుకు 28.11 కోట్ల రూపాయలను మంజూరు చేసింది. దీనికి అర్హులైన రైతులకు వడ్డీ రహిత రుణాన్ని పొగాకు బోర్డుచే నిర్వహించబడుతుందని కేంద్రం తెలిపింది. కాగా ఆంధ్రప్రదేశ్‌లోని 10 జిల్లాల్లో ప్రధానంగా వాణిజ్య పంటగా రైతులు వర్జీనియా పొగాకును పండిస్తున్నారు. ఇది దాదాపు 1.66 లక్షల ఎకరాల్లో రైతులు ఈ పంటను సాగు చేస్తున్నారు. తద్వారా ఏటా 121 మిలియన్ కిలోల పొగాకు ఉత్పత్తి జరుగుతుంది.

# దివ్యాంగులకు సమాన అవకాశాల కల్పనలో కేంద్ర ప్రభుత్వం సకలచర్యలు

### బిజెపి రాష్ట్ర కార్యాలయంలో డా.లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకల్లో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి





గురువారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన బ్రెయిలీ 217వ జయంతి వేడుకల్లో పాల్గొన్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త:** దేశంలో దివ్యాంగులకు సమాన అవకాశాల కల్పనలో కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందని, దివ్యాంగులకు కేంద్రం ప్రభుత్వం అన్నివిధాలా అండగా నిలిచిందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. గురువారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో అంధుల అక్షర ప్రధాత డా.లూయిస్ బ్రెయిలీ 217వ జయంతి వేడులను నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రెయిలీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలో మూడు శాతం మంది దివ్యాంగులు ఉన్నారని, వారి సంక్షేమం కోసం ప్రధాని మోడి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారన్నారు. మోడి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తరువాత వికలాంగుల హక్కుల చట్టం 2016ను తీసుకుని వికలాంగుల రిజర్వేషన్ మూడు నుంచి నాలుగు శాతం పెంచామని తెలిపారు. దివ్యాంగుల వైఫల్యాలను ఏడు నుంచి 21 రకాలకు పెంచిన ఘనత ప్రధానిది అన్నారు. దేశంలో దివ్యాంగులకు కావాల్సిన సహాయపరికరాలను అందించామన్నారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల వేదిక జాతీయ అధ్యఓఉలు కొల్లి నాగేశ్వరరావు, నాయకులు శ్రీనివాస్, రామచందర్, పులిపాటి శ్రీనివాస్ పాండు, చంద్రప్పలు పాల్గొన్నారు.

# 'రైతుబంధు' సొమ్ములు జమ ప్రారంభం

**హైదరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త:** గత ప్రభుత్వ హయంలో నిలిచిపోయిన రైతు బంధు పథకం నిధులను రేవంత్‌రెడ్డి సర్కార్ తిరిగి రైతుల ఖాతాలకు జమ చేయడం ప్రారంభించింది. గురువారం నుండి ఒక ఎకరం నుండి రెండు ఎకరాల భూమి ఉన్న రైతుల ఖాతాల్లోకి పెట్టబడి సాయం డబ్లులు జమ చేసినట్లు వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. మిగిలిన రైతులందరికీ ఒకటి లేదా రెండు రోజుల్లోగా వారి బ్యాంకు ఖాతాల్లో రైతు బంధు నిధులు జమ చేయనున్నారు. కాగా తెలంగాణలో ప్రభుత్వం మారిన నేపథ్యంలో రైతు బంధు నిధుల విడుదలకు బ్రేక్ పడింది. మూడు వారాల క్రితమే రైతు బంధు సొమ్ములు విడుదలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పెండింగ్‌లో ఉన్న రైతు బంధు పెట్టుబడి సాయాన్ని రైతులకు చెల్లించాలని స్పష్టం చేశారు. అయితే ప్రభుత్వం తొలుత 10 గుంటల భూమి ఉన్న రైతుల ఖాతాల్లో రైతు బంధు నిధులు జమ చేసింది. తదుపరి ఎకరం ఉన్న వాళ్లకు అలా నిధులు జమ చేమ చేస్తూ వచ్చినా ఎన్నికల నేపథ్యంలో అని నిలిచిపోయింది. దీంతో నిలిచిపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం తాజాగా నిధులు విడుదల చేయడం ప్రారంభించింది. మరోపక్క కొత్తగా పట్టాదార్ పాసన పుస్తకాలు వచ్చిన రైతుల నుండి పంట పెట్టుబడి సాయం కోసం మొన్నటి వరకూ దరఖాస్తులను స్వీకరించారు.

అయితే రెండు రోజుల క్రితం సంబంధిత వెబ్ సైట్‌ను అధికారులు ఫ్రీజ్ చేసి దరఖాస్తుల స్వీకరణను నిలిపివేశారు.

అయితే ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా రైతు భరోసాకు సంబంధించి దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. దీంతో వెబ్ సైట్‌ను తాత్కాలికంగా నిలిపి వేసినట్లు అధికారులు పేర్కొన్నారు.

# తెలంగాణ భవన్‌కు రెవెన్యూ శాఖ నోటీసులు

### వారంలోగా వివరణ ఇవ్వాలని ఆదేశం

**హైదరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త:** తెలంగాణ భవన్‌కు రెవెన్యూ శాఖ నోటీసులు జారీ చేసింది. నిబంధనలకు విరుద్ధంగా పార్టీ కార్యాలయంలో వాణిజ్య కార్యకలాపాలు (టీవీ చానల్) జరుగుతున్నాయనీ, ఎప్పటి లోగా ఖాళీ చేస్తారో వారం లోపు వివరణ ఇవ్వాలని తెలంగాణ భవన్ ఇన్‌చార్జి శ్రీనివాసరెడ్డికి నోటీసులు అందజేసింది. పార్టీ వ్యవహారాలకు సంబంధించిన తెలంగాణ భవన్ కార్యాలయంలో 2011 నుంచి టీవీ చానల్ వ్యవహారాలను నిర్వహిస్తున్నారు ఇటీవలి అసెంబ్లీ ఎన్నికలలో బీఆర్ఎస్ ఓటమి అనతంరం మరో భవనానికి షిఫ్ట్ చేసే ప్రయత్నాలు మొదలుపెట్టారు. తాజాగా, రెవెన్యూ శాఖ నోటీసులు జారీ చేయడంతో ఆ ప్రక్రియను వేగవంతం చేసినట్లు సమాచారం.

# ఎస్‌సిఇఆర్‌టి ఉపాధ్యాయుల గౌరవాన్ని పెంచేలా ఉండాలి

### టీచర్లు-విద్యార్థులను అనుసంధానం చేసేలా కార్యక్రమాలు అవసరం

### సమీక్షలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం

**హైదరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ(ఎస్‌సీఈఆర్‌టీ) ఉపాధ్యాయుల గౌరవాన్ని పెంచేలా ఉండాలని విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం అన్నారు. ఎస్‌టీఈఆర్‌టీపై ముఖ్యకార్యదర్శి గురువారం సమీక్షను నిర్వహించారు. సమీక్షలో టీఎస్ఈడబ్ల్యూఐడీసీ, ఓపెన్ స్కూల్స్, పాఠశాల విద్య ఆర్‌జేడీ, గ్రంథాలయ శాఖ, ఎస్‌సీఈఆర్‌టీ అధికారులు పాల్గొన్నారు. ఎస్‌సీఈఆర్‌టీలో సంస్కరణలు తీసుకురావాలని బుర్రా వెంకటేశం అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు ఎస్‌సీఈఆర్‌టీలో విద్యా శిక్షణ,

పరిశోధన సంస్థ ప్రమాణాలు ఉన్నత స్థాయిలో ఉండాలన్నారు. ఉపాధ్యాయుల గౌరవాన్ని పెంచే లా మంచి శిక్షణ, పరిశోధన కేంద్రంగా అభివృద్ధి చేయాలని ఆదేశించారు. ఉపాధ్యాయులకు విద్యార్థులను అనుసంధానం చేసేలా కార్యక్రమాలు ఉండా లన్నారు.

### సెలూన్లు, లాండ్రీలు, దోబీఘాట్లకు

# ఉచిత విద్యుత్ కొనసాగింపు

### బిసి సంక్షేమ మంత్రి పొన్నం

**హైదరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గత ప్రభుత్వం అమలు చేసిన సెలూన్లు, దోబీఘాట్లు, లాండ్రీలకు సంబం ధించి 250 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాన్ని తమ ప్రభుత్వం కొనసాగిస్తుందని బిసి సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. వీటికి విద్యుత్ సరఫరాను నిలిపివేయవద్దని ఆదేశించినట్లు వెల్లడించారు. ఈ మేరకు మంత్రి కార్యాలయం గురువారం ఒక ప్రకటనలో రాష్ట్రంలో ఉచిత విద్యుత్ సరఫరా విషయంలో రజకులైన లబ్దిదారులు 76,060 మందికి సంబంధించి 78.55 కోట్ల రూపాయలు, 36,526 మంది నాయి బ్రాహణులకు గానఉ 12.34 కోట్ల రూపాయలు, ఈ నెల 3వ తేదీ నాటికి విద్యుత్ పంపిణీ సంస్థలకు బకాయిలు ఉన్నాయని తెలిపారు. బడ్జెట్ కేటాయింపుల నఉండి ఈ బకాయిల సొమ్మును విడుదల చేయాల్సి ంది.

# రూ.1.62 కోట్ల విలువైన 650 కిలోల గంజాయి పట్టివేత

**లక్ష్మీదేవిపల్లి, జనవరి 4, ప్రభాతవార్త:** అక్రమంగా తరలిస్తున్న నిషేదిత 650 కేజీల గంజాయిని తరలిస్తున్న లారీని లక్ష్మీదేవిపల్లి పోలీసులు పట్టుకున్నారు. గురువారం ఉదయం 9 గంటల సమయంలో లక్ష్మీదేవిపల్లి ఎస్సై తన సిబ్బందితో రేగళ్ల క్రాస్‌రోడ్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఒక టాటా లారీ బేరింగ్ నంబర్ ఆర్‌జే 21 జీబీ 5297 నంబర్ గల లారీ గంజాయి తీసుకొని పోతుండగా పట్టుకున్నారు. ఈ సందర్భంగా పోలీ స్‌స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ వివరాలు వెల్లడించారు. రాజస్తాన్ రాష్ట్రం బికనీర్ జిల్లా నోఖా ప్రాంతానికి చెందిన ఏ1 ముద్దాయి ఓంప్రకాష్, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఏ4, ఏ5 నిందితులు పరారీలో ఉండగా, ఏ2 ముద్దాయిగా రాజస్తాన్ రాష్ట్రం నాగూర్ జిల్లా ఆలాయి గ్రామానికి చెందిన సుందర్‌రామ్ లారీ డ్రైవర్, ఓనర్, అదే ప్రాంతానికి చెందిన సురేష్ క్లీనర్‌లు పట్టుబడ్డారు. అయితే లారీ డ్రైవర్ సుందర్‌రాం, క్లీనర్ సురేష్‌లు ఇద్దరు కలిసి గత నెల 22వ తేదీన మూంగ్‌దాల్ లారీలో లోడ్ చేసుకొని నాగూర్ నుంచి రాజమండ్రికి బయలుదేరి 28వ తేదీన సాయంత్రం సుమారు 6 గంటల సమయంలో రాజమండ్రిలో మూంగ్‌దాల్ అన్‌లోడ్ చేసి తర్వాత ఓం ప్రకాష్ చెప్పిన విధంగా గంజాయి తీసుకొని వెళ్లామనుకొని డిసెంబర్ 31వ తేదీన రాజమండ్రి నుంచి చింతూరుకు బయల్దేరి రాత్రి 8 గంటల సమయంలో చింతూరుకు దగ్గరగా అటవీ ప్రాంతానికి వచ్చి ఓం ప్రకాష్‌కు ఫోన్ చేయగా గంజాయి రావడం కోసం రెండు రోజులు పడుతుంది, అక్కడే ఉండమని చెప్పారు. తాము రెండు రోజులుగా అక్కడే ఊరి చివరన మా లారీ పెట్టుకొని ఉన్నామని, అటవీ ప్రాంతం లోపలికి తీసుకొని వెళ్లి అక్కడ తమ లారీలోకిసుమారు 650 కేజీలు గంజాయిని రూ.8 లక్షలకు కొనుక్కొని లోడ్ చేసుకొని రాజస్తాన్‌కి 3వ తేదీ రాత్రి 11 గంటలకు బయల్దేరారు.

# యాసంగిలో వరి వద్దు

### ఆరుతడి పంటలపై దృష్టి పెట్టండి

### పలుచోట్ల రైతులకు వ్యవసాయ శాఖ సూచనలు

**హైదరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వివిధ ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు సరిపడా లేనందున ప్రస్తుత యాసంగి సీజనులో వాటి ఆయకట్టు కింద భూముల్లో వరి పంటను సాగు చేయవద్దని వ్యవసాయ శాఖ అధికారులు సూచిస్తున్నారు. వరికి బదులుగా ప్రత్యమ్నాయంగా ఆరుతడి పంటలపై దృష్టి సారించాలని చెబుతున్నారు. ప్రధానంగా రాష్ట్రంలోని శ్రీరాంసాగర్, కాళేశ్వరం ప్రాజెక్టుల నుండి పుష్కలంగా నీరందడంతో ఉమ్మడి కరీంనగర్, వరంగల్ జిల్లాల్లోని దాదాపు 9 లక్షల ఎకరాలకు నీటి సరఫరా గతంలో జరిగింది. అయితే ప్రస్తుతం మారిన పరిస్థితుల్లో నీరు వచ్చే పరిస్థితి లేకపోవడంతో వ్యవసాయ, నీటిపారుదల శాఖ అధికారులు రైతుల్లో వరి సాగుపై అవగాహనకు శ్రీకారం చుట్టారు.



# 92 యేళ్ల రికార్డ్ బద్దలు..

## ఆసీస్‌తో రెండో టెస్టు విజయం సిరీస్ సమంచేసిన భారత్

**కేప్‌టౌన్:** దక్షిణాఫ్రికాతో జరిగిన రెండోటెస్ట్‌లో టీమిండియా ఘనవిజయం సాధించింది. 79 పరుగుల స్వల్పలక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియా 12 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి 80 పరుగులు చేసి సునాయాస విజయాన్ని అందుకుంది. ఒకటిన్నరరోజులోనే ముగిసిన ఈ మ్యాచ్ సరికొత్తరికార్డును నమోదుచేసింది. టెస్ట్‌క్రికెట్ చరిత్రలోనే అతి తక్కువ ఓవర్లలో ఫలితం తేలిన మ్యాచ్‌గా భారత్ వర్సెస్ సౌతాఫ్రికా రెండోటెస్ట్‌లోనిలిచింది. 107 ఓవర్లలోనే ఈమ్యాచ్ ఫలితం తేలింది. అతి తక్కువ బంతులు బౌలింగ్‌చేసిన టెస్ట్‌మ్యాచ్‌గా చరిత్రకెకికంది. ఈక్రమంలో 92 ఏళ్లరికార్డును ఈమ్యాచ్‌బ్రేక్‌చేసింది. 1932 మెల్‌బోర్న్ వేదికగా ఆసీస్ వర్సెస్ దక్షిణాఫ్రికా మ్యాచ్ 656 బంతుల్లోనేముగిసింది.

ఇప్పటివరకూ అదే రికార్డుగా ఉంటే తాజాగా భారత్ వర్సెస్ ప్రొటీస్ మ్యాచ్ ఆరికార్డుబ్రేక్‌చేసింది. మ్యాచ్ ఫలితం 642 బంతుల్లోనే తేలింది. 1935లోఒ వెస్టిండీస్ వర్సెస్ ఇంగ్లండ్‌బ్రిడ్జ్‌టౌన్‌లో 672 పరుగులతో మ్యాచ్ నడిచింది. 1888లో మాంచెస్టర్‌లోజరిగిన ఇంగ్లండ్‌వర్సెస్ ఆసీస్ మానయచ్ 788 బంతుల్లో ఫలితం తేలింది. 1888లోనే లార్డ్స్‌మైదానంలో ఇంగ్లండ్‌వర్సెస్ ఆస్ట్రేలియా మ్యాచ్ 792 బంతుల్లో ఫలితం తేలింది.

ఒకటిన్నరరోజులోనే ముగిసిన ఈ మానయచ్‌లో టాస్ గెలిచి ముందు బ్యాటింగ్‌చేసిన దక్షిణాఫ్రికా 23.2 ఓవర్లలో 55పరుగులకే కుప్పలకూలింది. మహనమద్‌సిరాజ్ ఆరువికెట్లు తీసాడు. జస్‌ప్రీత్‌బుమ్రా రెండు, ముకేష్‌కుమార్ రెండు చొప్పున వికెట్లు తీసారు. ఆతర్వాత టీమిండియా తొలి ఇన్నింగ్స్‌లో 153 పరుగులకు కుప్పకూలింది. ఒదశలో 153/4తో పటిష్టంగా కనిపించిన టీమిండియా ఆ తర్వాత 11 బంతుల వనయవధిలో ఒక్కపరుగు కూడా జోడించకుండా చివరి ఆరువికెట్లు నష్టపోయింది. భారత బ్యాటర్లలో విరాట్‌కోహ్లీ 59 బంతుల్లో ఆరుఫోర్లు సిక్స్‌తో 46, శుభ్‌మన్‌గిల్ 55 బంతుల్లో ఐదుఫోర్లతో 36, రోహిత్‌శర్మ 50 బంతుల్లో ఏడుఫోర్లతో 39 పరుగులుచేసి రాణించారు. సఫారీ బౌలర్లలో రబాడా 38 పరుగులిచ్చి మూడు, లుంగి ఎంగిడి 30 పరుగులిచ్చి మూడు, సంద్రే బర్గర్ 42 పరుగులిచ్చి మూడు వికెట్లు తీసి భారత్ పతనాన్ని శాసించారు. దక్షిణాఫ్రికా రెండో ఇన్నింగ్స్‌లతో 36.5 ఓవర్లలో 176 పరుగులకు కుప్పకూలింది. జస్‌ప్రీత్ బుమ్రా 61 పరుగులిచ్చి ఆరువికెట్లుతో సఫారీ పతనం శాసించాడు. ఎయిడెన్ మార్‌క్రమ్ 103 బంతుల్లో 17 ఫోర్లు, రెండు సిక్స్‌లతో 106 పరుగులుచేసాడు. మిగిలిన వారంతా దారుణంగా విఫలం అయ్యారు. భారత బౌలర్లలో బుమ్రాకు తోడుగా ముకేష్‌కుమార్ రెండు వికెట్లు తీస్తే సిరాజ్, ప్రసిద్‌కృష్ణ తలోవికెట్‌తీసారు. 98 పరుగుల లోటుతో రెండో ఇన్నింగ్స్‌ప్రారంభించిన దక్షిణాఫ్రికా మార్క్‌రమ్ సెంచరీతో 78 పరుగులుమాత్రమే అదనంగాచేసింది. దాంతో టీమిండియా ముందు 79 పరుగుల స్వల్ప లక్ష్యం నమోదయింది. పూర్తిగా పేస్‌కు అనుకూలించేపిచ్‌ను రెడీచేసి దక్షిణాఫ్రికా మూల్యం చెల్లించుకుంది.



## టి20 ప్రపంచకప్‌లో మరోసారి ఉత్కంఠగా దాయాదుల పోరు

**న్యూఢిల్లీ:** టి20 ప్రపంచకప్ మరో ఆరునెలల్లో ప్రారంభం అవుతోంది. అమెరికా, వెస్టిండీస్ సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న ఈ పొట్టికప్‌లో దాదాపు 20 జట్లు తలపడేందుకు సిద్ధం అవుతున్నాయి. అయితే అందరి దృష్టిమరోసారి దాయాదులపోరుపై ఉండటం సహజమే. ఇంకా అధికారికంగా షెడ్యూలు ఖరారుకాలేదు. కానీ క్రికెట్‌వర్గాల ప్రకారం భారత్ పాకిస్థాన్ జట్లమధ్య జూన్ తొమ్మిది మ్యాచ్‌జరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. గ్రూప్‌స్టేజ్‌లో టీమిండియా మ్యాచ్‌లు జూన్‌ఐదున ప్రారంభం అవుతాయి. మిగతా నాలుగు జట్లతో యుఎస్ వేదికగానే భారత్ మ్యాచ్‌లు ఆడుతుంది. ఒకవేళ టీమిండియా సూపర్8 దశకు చేరుకున్నాక. జూన్ 20నుంచి మ్యాచ్‌లు ఆడాల్సి ఉంటుంది. ఈ స్టేజ్‌లోమాత్రం టీమిండియా మ్యాచ్‌లు వెస్టిండీస్‌లోనే జరుగుతాయని సమాచారం. జూన్ 29న ఫైనల్‌మ్యాచ్ బార్బడోస్ వేదికగాజరగనుందని క్రికెట్ వర్గాలు తెలిపాయి. పొట్టికప్‌లో రోహిత్‌శర్మ విరాట్‌కోహ్లీకూడా ఆడతారనే ఊహాగానాలు వస్తున్నాయి. కానీ సుమారు సంవత్సరంనుంచి వీరిదనదరూ టి20ల్లో పాల్గొనలేదు. ఐపిఎల్‌లోప్రదర్శన ఆధారంగా టీమిండియా ఎంపిక ఉంటుందని బిసిసిఐ వర్గాలు చెప్పాయి. ఐర్లాండ్‌తోన్యూయార్క్‌వేదికగా జూన్ ఐదున పాకిస్థాన్‌తో న్యూయార్క్‌లోనే జూఐన్‌తొమినమదిన, యుఎస్‌ఎతో న్యూయార్క్‌వేదికగా జూన్12న, కెనడాతో ఫ్లోరిడా వేదికగా జూన్15న మ్యాచ్‌లు జరుగుతాయని అంచనాలు జోరుగా ఉన్నాయి.

## మరోసారి రూల్స్‌మార్చిన ఐసిసి

**దుబాయి:** క్రికెట్‌ను ఎప్పటికప్పుడు మరింత ఆసక్తిగా మార్చేందుకు ఐసిసి నిబంధనలను తరచూ సమీక్షిస్తోంది. బ్యాటింగ్, బౌలింగ్ జట్లకు సమాన అవకాశాలు ఉండేలా అవసరమైతే రూల్స్ మారుస్తోంది. ఇపుడు మరోసారి అలాంటిరూల్ తెచినచంది. ఇప్పటికే అమలులోకి వచ్చినట్లు చెపుతున్న ఆరూల్‌ప్రకారం ఫీల్డింగ్ జట్టు సట్టంపింగ్‌కోసం అప్పీలుచేసినపుడు స్టంప్‌ఔట్‌కోసం మాత్రమే చెక్‌చేసానతరు. గతంలో స్టంపౌట్‌కోసం ఫీల్‌నడ అంపైర్ థర్‌నడ అంపైర్‌కు రిఫర్‌చేసినపుడు స్టంపింగ్‌తోపాటు క్యాచ్‌నూ చెక్‌చేసి ఫలితంఇస్తారు. ఇలాచేయడం వల్ల డిఆర్‌ఎస్‌ను తీసుకోకుండా ఫీల్డింగ్‌జట్టు లబ్దిపొందుతుందనే విమర్శలు వచానచయి. అందుకే ఐసిసి ఇపుడు కొత్తనిబంధనను తెచ్చింది. ఒకవేళ క్యాచ్‌మీతద ఏదైనా అనుమానం ఉంటే డిఆర్‌ఎస్ తీసుకోవాల్సి ఉంటుంది. కంకషన్ నిబందనలో కూడా మార్పులు తెచ్చింది. ఏ ఆటగాడి ప్లేస్‌లో అయినా కంకషన్ ప్లేయర్‌వసేనత నేరుగా బౌలింగ్ లేదా బ్యాటింగ్‌చేసే ఛాన్స్ ఉంది. ఇకపై కంకషన్‌కు గురయిన ఆటగాడు మ్యాచ్‌లో బౌలింగ్‌నుంచి నిషేధానికి గురైతే సబ్‌స్టిటూనయట్‌గా వచ్చే వ్యక్తికి బౌలింగ్‌చేసే ఛాన్స్ ఉండదు. ఇక ఫుట్‌బాల్‌నోబాల్‌ను థర్డ్ అంపైర్ ఇస్తున్నాడు. ఇకనుంచి దానితోపాటు అన్నిరకాల ఫుట్‌కు సంబంధించిన నోబాల్స్‌ను థర్డ్ అంపైర్‌చెక్‌చేసి ఇవ్వాలి. రిటర్న్‌క్రీజ్‌ను టచ్‌చేసి బౌలింగ్‌చేసినా దానిని నోబాల్‌గాప్రకటించాలి. మైదానంలో గాయపడిన ఆటగాడికి వెంటనే వైద్యసాయం అందిస్తారు. అయితే ఇకనుంచి టైమ్ లిమిట్ ఉంటుంది. వైద్యసాయమంకోసం నాలుగునిమిషాలవరకూ సమయం కేటాయిస్తూ ఐసిసి నిర్ణయం తీసుకుంది.



## ఈ విజయంలో పేసర్లదే క్రెడిట్: రోహిత్

**కేప్‌టౌన్:** రెండుటెస్ట్‌సిరీస్‌లను సమం చేయడంలో పేసర్లదేఆ క్రెడిట్ అని కెప్టెన్ రోహిత్‌శర్మ అన్నాడు. రెండో టెస్ట్‌మ్యాచ్‌లో తొమ్మిది వికెట్ల తేడాతో విజయం సాధించి సిరీస్‌ను సమంచేసిన తర్వాత రోహిత్ మాట్లాడుతూ జస్‌ప్రీత్‌బుమ్రా, మహ్మద్‌సిరాజ్‌ల అసాధారణ తీరుతో విజయం సాధించామని ఈ విజయం గొప్ప అనుభూతినిచ్చిందని, సెంచూరియన్ టెస్ట్ ఓటమి అనంతరం తప్పిదాలనుంచి మేం పాఠాలు నేర్చుకున్నామని, ఈమ్యాచ్‌లో సమిష్టి ప్రదర్శనచేసామన్నాడు. పిచ్ బ్యాటింగ్‌కుప్రతికూలంగా ఉన్నా సరేన ప్రదేశంలో బంతులు వేయడం చాలాముఖ్యమని, మాప్రణాళికలకు తగ్గట్లు మాబౌలర్లు మంచి ఫలితం అందించారని, బ్యాటింగ్‌లోకూడా మంచి ప్రదర్శనచేసామన్నారు. 100 పరుగుల ఆధిక్యం సాధించాలన్న లక్ష్యంతోనే బ్యాటింగ్‌చేసామని, ఒక్కపరుగు కూడా జోడించకుండా చివరి ఆరు వికెట్లు కోల్పోవడం మాత్రం ఆమోదయోగ్యం కాదని అయితే ఈమ్యాచ్ త్వరగా ముగుస్తున్నదనికూడా మాకు ముందే తెలుసునన్నాడు. సిరాజ్ అసాధారణ తీరుచూపించాడని, అరుదుగా మాత్రమే ఇలాంటిప్రదర్శనలు ఉంటాయమని ఈగెలుపు క్రెడిట్ బుమ్రా, సిరాజ్, ముకేష్; ప్రసిద్‌కృష్ణలదేనని అన్నాడు.

## తొలి ఇన్నింగ్స్ చావుదెబ్బతీసింది

### సౌతాఫ్రికా కెప్టెన్ డీన్ ఎల్గార్



**కేప్‌టౌన్:** తన కెరీర్‌లో చివరి టెస్ట్‌మ్యాచ్ ఆడిన కెప్టెన్ డీన్ ఎల్గార్ మ్యాచ్ తర్వాత మాట్లాడుతూ తొలి ఇన్నింగ్స్‌లో చావుదెబ్బ తినడం మా విజయావకాశాలను దెబ్బతీసిందని మార్‌క్రమ్ చిరస్మరణీయ శతకంతో తిరిగి మమ్మల్ని మ్యాచ్‌లోకి తెచ్చాడన్నాడు. భారత పేసర్లు పరిస్థితులు సద్వినియోగంచేసుకుని అద్భుతంగా బౌలింగ్‌చేసారు. ఈ ఓటమిని జీర్ణించుకోవడం కాస్త కఠినమే. 2-0 తేడాతో సిరీస్‌ను గెలిచుంటే బాగుండేది. అయినా పర్లేదని గెలుపుకోసం మా వంతుపోరాటం చేసామన్నాడు.

మా కుర్రాళ్లప్రదర్శనపట్ల గర్వంగా ఉందని సిరీస్ ఆద్యంతం పేసర్లు బౌలింగ్‌చేసిన తీరు ఈమ్యాచ్ సెకండ్ ఇన్నింగ్స్‌లో మార్‌క్రమ్ బ్యాటింగ్ చేసిన తీరు అతత్యద్భుతమని అన్నాడు. ఈ పిచ్‌పై ఫలితం అందరి ఊహలకు విరుద్ధంగా వచినచందని, దురదృష్టవశాత్తూమేమే బాధితులమయ్యామని ఈ ఫలితం ఓగుణపాఠం లాంటిది. టాస్ గెలిచి బ్యాటింగ్ తీసుకోవడంపై స్పందిస్తూ రోహిత్‌శర్మ సైతం అదేపనిచేసేవాడన్నాడు. అంతిమంగా చూస్తే తొలిరోజు తొలిసెషనే మాకొంపముంచిందని ఎల్గర్ అన్నాడు.

## తొమ్మిది వికెట్ల తేడాతో అఫ్ఘాన్ ఓటమి

### జోహాన్స్‌బర్గ్‌లో చెలరేగిని అండర్19 టీమిండియా

**జోహాన్స్‌బర్గ్:** దక్షిణాఫ్రికాలోజరుగుతున్న అండర్19 ముక్కోణపు సిరీస్‌లో యువభారత జట్టు చెలరేగిపోయింది. ఈసిరీస్‌లో ఇప్పటికే ఆఫ్ఘనిస్తాన్, దక్షిణాఫ్రికా జట్లను మట్టికరిపించిన భారత్ తాజాగా ఆఫ్ఘనిస్తాన్‌ను మరోసారి చిత్తుచేసింది. ఈరోజుజరిగిన మ్యాచ్‌లో భారత అండర్19 జట్టు ఆఫ్ఘనిస్తాన్‌ను తొమ్మిది వికెట్ల తేడాతో ఓడించింది. ఈమ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌చేసిన ఆఫ్ఘన్ నమన్ తివారీ 7-1-11-4 ప్రియాన్షుమోలియా 5-0-15-2, ఆరాధ్యశుక్లా 6-120-2, ధనుశ్‌గౌడ 8-2-23-2 ధాటికి 33 ఓవర్లలో 88 పరుగులకే చాపచుట్టేసింది. ఆఫ్ఘన్ ఇన్నింగ్స్‌లో ముగ్గురుడకౌట్లు కాగా నసీర్‌హస్సన్31, సోహిల్‌ఖాన్ 21, రహీముల్లాజుర్మతై 11మాత్రమే రెండంకెల స్కోర్లుచేసారు. అనంతరం స్వల్ప లక్ష్యఛేదనకు దిగినభారత్ ఆదర్శ్‌సింగ్ 52 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. అర్ధసెంచరీతోరాణించాడు. 12.1 ఓవర్లలోనే వికెట్ కోల్పోయి టీమిండియా విజయాన్ని సాధించింది. మహాజన్ 12 పరుగులకు ఔట్‌కాగా ముషీర్‌ఖాన్ 14 పరుగులతో అజేయంగా నిలిచాడు. అల్లాఘున్సర్‌కు మహాజన్ వికెట్‌లభించింది. ఈ సిరీస్‌లో జనవరి ఆరోతేదీ జరిగే తదుపరిమ్యాచ్‌లో భారత్ దక్షిణాఫ్రికాతో తలపడుతుంది. 8వ తేదీ దక్షిణాఫ్రికా, ఆఫ్ఘనిస్తాన్, జనవరి 10న ఫైనల్ మ్యాచ్‌లు ఆడతాయి.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జనవరి 4:** దలాల్ స్ట్రీట్ మళ్లీ లాభాలతో కళకళలాడింది. గత రెండు సెషన్లలో వరుస నష్టాల నుంచి తేరుకున్న దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం పుంజుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లలో ప్రతికూల సంకేతాలు ఉన్నప్పటికీ, దేశీయంగా ఇన్వెస్టర్ల నుంచి కొనుగోళ్ల మద్దతు లభించింది. కంపెనీల అక్టోబరు-డిసెంబరు త్రైమాసిక ఫలితాలపై సానుకూల అంచనాలు వెలువడుతున్న నేపథ్యంలో ఇన్వెస్టర్లు కొనుగోళ్లకు మొగ్గు చూపారు. చివరికి సెన్సెక్స్ 490.07 పాయింట్లు లాభంతో 71,847.57 పాయింట్ల వద్ద నిలిచింది. అటు నిఫ్టీ కూడా 141.26 పాయింట్లు పెరిగి 21,658.60 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.22 వద్ద నిలిచింది. రంగాల వారీగా రియాల్టీ సూచి అత్యధికంగా



6.6శాతం మేర పెరిగింది. విద్యుత్ రంగ సూచి 2 శాతం పెరిగింది. బ్యాంకు, కేపిటల్ గూడ్స్, హెల్త్‌కేర్, చమురు, గ్యాస్ రంగ సూచీలు 0.5-1 శాతం మేర పెరిగాయి. బజాజ్ ఫైనాన్స్, ఎన్‌టిపిసి, ఒఎన్‌జిసి, టాటా కన్స్యూమర్, ఇండస్ ఇండ్ బ్యాంకు వంటి షేర్లు పుంజుకున్నాయి. భారత్ పెట్రోలియం, ఎల్‌టిఐ మైండ్‌ట్రీ, డాక్టర్ రెడ్డీస్, హెచ్‌సిఎల్‌టెక్నాలజీస్, హీరోమోటార్స్ వంటి షేర్లు ఒత్తిడికి గురయ్యాయి.

## ఇపిఎఫ్ఒ గడువు పొడిగింపు

**ముంబై, జనవరి 4:** అధిక వేతనాలపై పెన్షన్ కోసం ఆప్షన్ల ధ్రువీకరణకోసం ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఇపిఎఫ్ఒ) గడువును మరోసారి పొడిగించింది. పెన్షన్ కోసం ఉద్యోగులు సమర్పించిన లక్షలాది దరఖాస్తులు యాజమాన్యాల దగ్గర పెండింగ్ ఉండడంతో గడువు పొడిగించే ప్రతిపాదనను ఇపిఎఫ్ఒ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ ఆమోదించింది. అధిక వేతనాలపై పెన్షన్ కోసం ఆప్షన్ లేదా జాయింట్ ఆప్షన్ల ధ్రువీకరణ కోసం దరఖాస్తులను సమర్పించడానికి ఇపిఎఫ్ఒ గతంలో ఆన్‌లైన్ సదుపాయాన్ని



అందుబాటులోకి తెచ్చింది. 2022 నవంబర్ 4 నాటి సుప్రీం కోర్టు ఆర్డర్‌కు అనుగుణంగా అర్హులైన పెన్షనర్లు/ సభ్యుల కోసం 2023 ఫిబ్రవరి 26న ఈ సదుపాయాన్ని ప్రారంభించింది. 2023 మే 3 వరకు మాత్రమే ఇది అందుబాటులోఉండగా ఉద్యోగుల అభ్యర్థన మేరకు గడువును మరో నాలుగు నెలలు అంటే 2023 జూన్ 26 వరకు పొడిగించింది. ఆ తర్వాత 2023 జులై 11 వరకు 15 రోజుల అవకాశం ఇచ్చింది. 2023 జులై 11 నాటికి ఆప్షన్/జాయింట్ ఆప్షన్ల ధ్రువీకరణ కోసం పెన్షనర్ల నుంచి 17.49 లక్షల దరఖాస్తులు వచ్చాయి. దరఖాస్తుదారు పెన్షనర్ల వేతన వివరాలను అప్‌లోడ్ చేయడానికి వ్యవధిని పొడిగించాలని ఎంప్లాయర్స్ అండ్ ఎంప్లాయర్స్ అసోసియేషన్ల నుంచి అభ్యర్థనలు రావడంతో యజమానులకు వేతన వివరాలను ఆన్‌లైన్‌లో ఆ తర్వాత కూడా ఆప్షన్ ధ్రువీకరణ కోసం 3.6 లక్షల కంటే ఎక్కువ దరఖాస్తులు ప్రాసెసింగ్ కోసం యజమాన్యాల వద్ద ఇంకా పెండింగ్‌లో ఉన్నాయి. దీంతో ఈ మిగిలిన దరఖాస్తులను ప్రాసెస్ చేయడం కోసం ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ మరోసారి సమయాన్ని పొడిగించే ప్రతిపాదనను ఆమోదించింది. 2024 మే 31లోపు యాజమాన్యాలు తమ ఉద్యోగుల వేతన వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది.

## ఇంధన ఛార్జీలను తొలగించిన ఇండిగో

**ముంబై, జనవరి 4:** విమానయాన సంస్థ ఇండిగో కీలక నిర్ణయం తీసుకుంది. దేశీయ, అంతర్జాతీయ విమాన సర్వీసుల నుంచి టిక్కెట్లపై వసూలు చేసే ఇంధన ఛార్జీలను తొలగించినట్లు గురువారం ఒక ప్రకటనలో పేర్కొంది. ఇది తక్షణం జనవరి 4 నుంచి అమల్లోకి వచ్చింది. గతంలో ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ (ఎటిఎఫ్) ధరలు పెరిగిన నేపథ్యంలో అక్టోబర్ 2023లో ఇంధన ఛార్జీలను విధించింది.



అయితే ఇటీవల ప్రభుత్వం ఎటిఎఫ్ ధరలను తగ్గించడంతో 'ఇంధన ఛార్జీ'ని తొలగించినట్లు తెలిపింది. ప్రస్తుత మార్కెట్ ధరలకు అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నామని ఇండిగో అధికారిక ప్రకటనలో పేర్కొంది. ఇప్పటికే ఒత్తిడిలో ఉన్నటువంటి విమానయాన సంస్థ నిర్వహణ వ్యయంలో 40శాతం వరకు ఉండే ఎటిఎఫ్ ధరలు పెరగడంతో నిర్వహణ మరింత భారం అవడంతో ఇంధన ఛార్జీలను తీసుకొచ్చింది. అయితే ఇంధన ధరలను ప్రభుత్వం తగ్గించడం వల్ల ఎయిర్‌లైన్స్‌కు ఉపశమనం లభించినట్లయింది.

## పెట్రోడీజిల్‌పై ఆయిల్ కంపెనీలకు లాభాలు : ఖర్గే

**న్యూఢిల్లీ, జనవరి 4:** దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు ఇప్పట్లో తగ్గించేది లేదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసిన విషయం విదితమే. దీనిపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శలు గుప్పించారు. అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు తగ్గుతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వ దోపిడీపై మాత్రం నియంత్రణ లేదని దుయ్యబట్టారు. కొంతకాలంగా ముడిచమురు ధరలు తగ్గినట్లు వచ్చిన వార్తా కథనాన్ని ప్రస్తావిస్తూ సామాజిక మాధ్యం 'ఎక్స్'లో ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. 'క్రూడాయిల్ ధరలు తగ్గుతున్నాయి. కానీ, కేంద్ర ప్రభుత్వ దోపిడీ మాత్రం ఆగడంలేదు. ధరలుతగ్గించే విషయంపై ఆయిల్ కంపెనీలతో చర్చలు జరపలేదని కేంద్రమంత్రులే చెబుతున్నారు. ఆయిల్ కంపెనీలు పెట్రోల్‌పై రూ.8 నుంచి రూ.10, డీజిల్‌పై రూ.3 నుంచి రూ.4లాభం పొందుతున్నాయి' అని మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. 19 నెలల్లో క్రూడాయిల్ ధర 39 శాతం తగ్గిందని కూడా కొన్ని కథనాలు వెలువడ్డాయి.



ఇదిలా ఉండగా, అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు తీవ్ర హెచ్చుతగ్గులకు లోనవుతున్నాయని, చమురు ధరల్లో స్థిరత్వం వచ్చే వరకూ ధరల తగ్గింపు అవకాశం లేదని కేంద్రపెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురి తేల్చిచెప్పిన విషయంవిదితమే. ఈ విషయంపై దేశీయఆయిల్ మార్కెటింగ్ సంస్థలతో ఎటువంటి చర్చలు జరగలేదని చెప్పిన నేపథ్యంలో కాంగ్రెస్ అధ్యక్షుడు ఈవిధంగా స్పందించారు.

## 'జిరాక్స్' నుంచి 3వేల మంది ఔట్!

**ముంబై, జనవరి 4:** సంవత్సరం మారినా టెక్ ఉద్యోగుల ఆందోళనలు మాత్రం తగ్గడం లేదు. రోజులు గడిచే కొద్దీ మరిన్న కంపెనీలు తమ ఉద్యోగులను తగ్గించే పనిని ముమ్మరం చేస్తున్నాయి. దీంతో 2024లో టెక్ లేఆఫ్స్ మళ్లీ మొదలయ్యాయి. ప్రపంచ దిగ్గజమైన డిజిటల్ ప్రింటింగ్ అండ్ డాక్యుమెంట్ మేనేజ్‌మెంట్ టెక్నాలజీస్ సంస్థ జిరాక్స్ తాజాగా ఉద్యోగుల లేఆఫ్స్ గురించి కీలక ప్రకటన చేసింది. ఈ యేడాది దాదాపు 15శాతం అంటే 3వేల మంది ఉద్యోగులను తగ్గించాలని నిర్ణయించినట్లు ప్రకటించింది. కొత్త సంస్థాగత నిర్మాణం, ఆపరేటింగ్ మోడల్‌ను పరిచయం చేసే ప్రణాళికలో భాగంగా తాజా తొలగింపులు వస్తున్నట్లు కంపెనీ స్పష్టం చేసింది. పునర్వ్యవస్థీకరణలో భాగంగా కొత్త ఎగ్జిక్యూటివ్ నాయకత్వ జాబితాను కూడా కంపెనీ ప్రకటించింది. వాస్తవానికి గత యేడాది చివరి నాటికి కంపెనీ ప్రపంచవ్యాప్తంగా 20,500 మంది ఉద్యోగులను కలిగి ఉంది. ప్రకటించిన ఉద్యోగుల తొలగింపులు ఈ త్రైమాసికంలో పూర్తిచేయాలని కంపెనీ యోచిస్తోంది. కంపెనీ చేసిన తాజా ప్రకటనతో షర్ ధర 12 శాతానికిపైగా పడిపోయాయి. ప్రపంచ వ్యాపార సేవలలో సామర్థ్యాన్ని మెరుగుపరచడం, ఐటి, ఇతర డిజిటల్ సేవలపై కంపెనీ దృష్టిని పెంచడం వంటివి ఉన్నాయి. జిరాక్స్ రీఇన్వెన్షన్ పరిణామం కంపెనీలోని మానవ వనరులను మూడు కీలక రంగాల్లో సమలేఖనం చేస్తుందని సిఇఒ స్టీవెన్ బాన్డ్రోక్జాక్ పేర్కొన్నారు. కంపెనీ ప్రాధాన్యత తమ ప్రింటింగ్ వ్యాపారాన్ని మెరుగుపరిచి స్థిరీకరించడంతో పాటు, కొత్త గ్లోబల్ బిజినెస్ సర్వీసెస్ ఆర్గనైజేషన్ ఏర్పాటు ద్వారా ఉత్పాదకత, సామర్థ్యాన్ని పెంచడం అని పేర్కొన్నారు.

## మస్క్ కొనుగోలు తర్వాత 'ఎక్స్' విలువ 71% పతనం!

**వాషింగ్టన్, జనవరి 4:** సామాజిక మాధ్యమ దిగ్గజం 'ఎక్స్' విలువ గణనీయంగా పడిపోయినట్లు ప్రముఖ పెట్టుబడుల సంస్థ నివేదిక వెల్లడించింది. యూజర్ల సంఖ్య తగ్గడం, వాణిజ్య ప్రకటనల ఆదాయంలో కుంగుబాటు, కంటెంట్‌పై ఆందోళనలు వ్యక్తమవడం వంటివి దీనికి కారణమని పేర్కొంది. 'ఎక్స్'ను బిలియనీర్ ఎలాన్ మస్క్ 2022 అక్టోబర్‌లో 44 బిలియన్ డాలర్లకు సొంతం చేసుకున్న విషయం విదితమే. ఈ మొత్తంతో పోలిస్తే కంపెనీ విలువ 2023 డిసెంబరు 30 నాటికి 12.5 బిలియన్ డాలర్లకు పతనమైనట్లు కూడా వెల్లడించింది. అంటే 71.5 శాతం కంపెనీ విలువ ఆవిరైంది. మస్క్ దాన్ని సొంతం చేసుకున్న కొన్ని నెలల్లోనే యూజర్ల సంఖ్య 15శాతం తగ్గినట్లు తెలిపింది. ట్విట్టర్ పేరును 'ఎక్స్'గా మార్చడం సహా మస్క్ హయాంలో ఈ సామాజిక మాధ్యమంలో అనేక మార్పులు చోటు చేసుకున్నాయి. దాదాపు 50శాతం మంది ఉద్యోగులను తొలగించారు. కంటెంట్ నియంత్రణ విషయంలో ఉదార విధానాలను అమలు చేస్తున్నారు. ఈ క్రమంలో తప్పుడు సమాచారం 'ఎక్స్'లో ఎక్కువవుతోందనే ఆందోళనలు వ్యక్తమయ్యాయి. ఇతర దిగ్గజ సామాజిక మాధ్యమాలతో పోలిస్తే ఎక్స్‌లోనే తప్పుడు సమాచారం అధికమని గత సెప్టెంబర్‌లో ఐరోపా సమాఖ్య హెచ్చరించింది. ఎక్స్‌లో వచ్చిన మార్పులు, సమాచార నియంత్రణా విధానాలను నిరసిస్తూ పలు సంస్థలు వాణిజ్య ప్రకటనలను నిలిపివేశాయి. యూదు వ్యతిరేక పోస్టులకు మస్క్ మద్దతు తెలపడాన్ని ఆక్షేపిస్తూ డిస్నీ, ఆపిల్, కోకాకోలా వంటి సంస్థలు దూరమయ్యాయి.

# వాణిజ్యం

## సౌదీలో భారీగా బంగారం నిల్వలు..

**రియాద్, జనవరి 4:** ఇప్పటి వరకు క్రూడాయిల్ నిక్షేపాలతో ప్రపంచాన్ని శాసిస్తూ ధనిక దేశంగా మారింది సౌదీ అరేబియా. అయితే ఇప్పుడు ఆ దేశానికి భారీ ఆదాయాన్ని అందించే గోల్డ్ నిక్షేపాలు ఇటీవల బయటపడ్డాయి. వివరాల్లోకి వెళితే, సౌదీఅరేబియా ఇటీవల భారీగా బంగారు వనరులను కనుగొన్నట్లు ప్రకటించింది. దీంతో సౌదీ అరేబియా ముడి చమురు నిల్వలకు అదనపు బలంచేకూరింది. సౌదీలోని మక్కా ప్రాంతంలోని అల్ ఖుర్మా గవర్నరేట్‌లో ప్రస్తుతం ఉన్న మన్సూరా మస్సరా బంగారు గనికి దక్షిణంగా



100 కి.మీ విస్తీర్ణంలో నిక్షేపాలు ఉన్నట్లు గుర్తించింది. ఇదే విషయాన్ని సౌదీ అరేబియా మైనింగ్ కంపెనీ ధృవీకరించింది. 2022లో స్థాపించబడిన కంపెనీ మంచి ఫలితాలను సూచిస్తోంది. డ్రిల్ ఫలితాలు మన్సూరా నిక్షేపానికి భౌగోళిక సారూప్యతలను ప్రదర్శించాయి. వివిధ సైట్‌ల నుంచి నమూనాను పరిశీలించగా, ఒక చోట టన్నుకు 10.4 గ్రాముల బంగారం, మరొక చోట 20.6 గ్రాముల హై గ్రేడ్ గోల్డ్ నిక్షేపాలను డ్రిల్లింగ్ ప్రక్రియలో గుర్తించబడ్డాయి. తాజా అన్వేషణలు ఫలవంతం కావడంతో మాడెన్‌సంస్థ 2024లో మన్సూరా చుట్టూ డ్రిల్లింగ్ కార్యకలాపాలను తీవ్రతరం చేయాలని చూస్తోంది. 2023 చివరి నాటికి మన్సూరా బంగారు గని సుమారు 7 మిలియన్ ఔన్సుల బంగారు ఖనిజాన్ని కలిగి ఉన్నట్లు నివేదించింది. ఇది సంవత్సరానికి 2,50,000 ఔన్సుల బంగారాన్ని ఉత్పత్తి చేయగల సామర్థ్యాన్ని కలిగి ఉన్నట్లు నివేదించింది. కంపెనీ 2022లో 11,982.84 ఔన్సుల బంగారం ఉత్పత్తి చేసింది. ప్రస్తుతం కనుగొన్న కొత్త గోల్డ్ నిక్షేపాలు ప్రపంచంలోని తదుపరి గోల్డ్ రష్‌కు కేంద్ర బిందువుగా మారుతుందని మాడెన్ సిఇఒ రాబర్ట్ విల్ పేర్కొన్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14